

ఆంధ్రసచిత్రవారపత్రిక

28-5-76
60 పైసలు





Hx-4127 Tel. A

గర్భిణిగా వున్న స్త్రీకి చాలా ప్రత్యేక తరహా ఆహారం అవసరం. మంచి సమతూకమైనది; తేలిగ్గా జీర్ణమయ్యేది; మంచి పుష్టికరమైనది.

దీని కారణంగానే, యించుమించు ఒక శతాబ్దకాలంగా గర్భిణీ స్త్రీలు హార్లిక్స్‌పై ఆధారపడుతున్నారు. అందువల్లే సుచిత్ర తాను గర్భిణిగా వున్న మూడుసార్లు కూడా హార్లిక్స్‌నే నమ్ముకొంది.

సుచిత్రకి; ఆమె డాక్టర్ చెప్పినట్లు, హార్లిక్స్, తల్లికీ పిల్లకీ కూడా శరీర నిర్మాణానికి కావలసిన మాంసకృత్తులు, కార్బోహైడ్రేట్లు సరైన పాళ్ళల్లో సమకూరుస్తుంది. దీనిని సేవించడంవల్ల ప్రొద్దున్న లేవగానే నిస్పత్తువుగా వుండటం తగ్గుతుంది. తల్లిపాలు ఎక్కువగాను, పుష్టికరంగాను వుంటాయి. అన్నింటికి మించి, హార్లిక్స్ తేలికైనది, సులువుగా జీర్ణమౌతుంది.

హార్లిక్స్ పుణ్యమా అని, తాను గర్భవతిగా వున్న మూడుసార్లు ఎంతో సంతోషంగా వున్నాననీ, ముగ్గురు పిల్లలు ఎంతో ఆరోగ్యంగా పుట్టారని సుచిత్ర అంటుంది

దీనిలో ఆరోగ్యముంది. హార్లిక్స్ మంచి పుష్టికరమైనది

హార్లిక్స్ రిజిష్టర్డ్ ట్రేడ్ మార్క్


ఒక్క ఓడోమాస్ మాత్రమే ఖచ్చితంగా దోమలబారినుండి 2 విధాలుగా కాపాడుతుంది...

మీరు రాత్రంతా హాయిగా నిద్రపోయేందుకు తోడ్పడుతుంది

ఓడోమాస్ మరే యితర దోమల నివారిణి సమకూర్చని రీతిలో రక్షణ సమకూరుస్తుంది.

1 

దీని వాసన దోమలను దూరంగా ఉంచుతుంది.

2 

దీనిలోగల ప్రత్యేకమైన మూలపదార్థం దోమల బారి నుండి మీ చర్మాన్ని కవచంగా కాపాడుతుంది రాత్రంతా.

ఇక, ఓడోమాస్ భారతదేశంలో అత్యధికంగా అమ్మబడుతున్న దోమల నివారిణి అంటే ఆశ్చర్యమేముంటుంది మరి!

దోమల బాధకు గురికాకండి—

ఓడోమాస్

అందుబాటులో ఉంచుకోండి!



ఇది పసిపాపల మృదువైన చర్మానికి కూడా నిరపాయకరమైనది

మచ్ఛర్ కా దుశ్మన్

బల్సారా
—సౌఖ్యమైన జీవనానికి అధునాతన సాధనాలు
BALSARA

CHAITRA BLS 86 TEL

దీనదృక్కులు

7 5 76 ముఖచిత్రం చూస్తే అనిపించింది
ఆ కళ్ళలో ఒక ప్రశ్నవుంది
ఆ చూపుల్లో కర్తవ్యం
గుర్తు చేసే శక్తివుంది
ఆ పాపలో మనదేశం
భవిష్యత్తుకి పో సవాల్ వుంది

అబద్ధపు సుందరసందనాలకంటే కటినమైన సత్యాన్ని కెమెరాలో పట్టుకున్న బి ఎ రెడ్డిగారికి అది అట్టమీదచూపిన మీకూ అభినందనలు నెలలో మూడు వారాలు సినిమా తారలు ఎంగేసినా ఒక్కవారమైనా ఇలాంటి థాట్ ప్రోకింగ్ ముఖచిత్రాలు వేయగలరని కోరుతూ

బి నరసింహారావు (మద్రాసు 24)

*　　*　　*

ఈ వారం 7 5 76 ముఖచిత్రం దీనదృక్కులు చూస్తుంటే జాలివేసింది కథల్లో మృత్యుబంధువు నాకు బాగా నచ్చింది అన్నపూర్ణగారి కాలమిచ్చిన తీర్పు ఇంట్రస్ట్‌గా సాగుతోంది కనువిప్పు ప్రారంభంలోనే నన్ను ముగ్ధుణ్ణి చేసింది డాక్టర్ సలహాలు శీర్షిక ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది రామలక్ష్మిగారి జవాబులు పత్రికకే హైలైట్

యస్ సత్యానంద (బెల్లంపల్లి)

సీరియల్

14 5 76 ఆంధ్రపత్రికలో 'కొలువు' అన్న కథనికకు గోపీగారు వేసిన బొమ్మ బాగా వుంది కానీ కథలో వ్రాసినట్టు, సింహాద్రికి (జారిపోతున్న) లాగు కానీ, అతగాడి అయ్య (తండ్రి) తలమీద తలపాగా కానీ, అరచేతుల జుబ్బాగానీ బొమ్మలో చూపించలేదు పైగా సింహాద్రికి మస్సుగా దువ్విన జుట్టుమీద

ఉత్తరాలు

అదనంగా ఓ తలపాగాకూడా సృష్టించబడింది ఆర్టిస్టులు కథలో దృశ్యాన్ని క్షుణ్ణంగా వూహించుకుని మరీ గీస్తే బాగుంటుంది కదా ఈ చిన్ని విమర్శను మీరూ ఆర్టిస్టుగారూ సహృదయతో స్వీకరించగలరని ఆశిస్తున్నాము

ఎ శ్రీనివాస్, ట్రెజరర్, బాపు ముళ్ళపూడి అభిమానసంఘం (కాకినాడ)

కథలు

30 4 76 నాగేశ్వరరావు ముఖచిత్రం మీ పత్రికకే, హైలైట్ సామాన్యుని సణుగుడు గేయం మాకు నచ్చింది ఆ సీతకథ, ప్రేమ మందిరము కథలు బావున్నాయి 'కాలమిచ్చిన తీర్పు సీరియల్ బాగా వచ్చినది వెలుగునీడలు అపుడే అయిపోయిందా అని మాకు నిరాశకల్గినది,

లక్కరాజు ప్రఫుల్లచంద్ర, లక్కరాజు నాగమణిదేవి (ధర్మవరం)

*　　*　　*

ఈ వారం 23 4 76 కథలు రెండూ చాలా బాగున్నాయి ముఖ్యంగా 'సంపాదన' కథ చిన్నదైనా (కథావస్తువు పాతదైనా) రచయిత మంచి శైలిలో కథను బాగా రక్తికట్టించారు ఈ వారం ముఖచిత్రం ఆకర్షణీయముగాలేదు

బి మహాలక్ష్మి, నాగరాజ, టి (కడప)

పాలాక్సుని డైరీ !

పాలాక్సుడుగారు విమానానికి ప్రవేశం నిషిద్ధం అని చెబుతూ 'ఏం? అని ప్రశ్నించుకొని, 'డోంటనో' అన్నారు కాంకర్డ్ విమానం అతిపెద్దది శబ్దవేగాన్ని మించి వెళ్ళగలదు కాని అది తక్కువ ఎత్తులో ఎగిరినా విమానాశ్రయంలో దిగుతున్నా బయలుదేరుతున్నా విపరీతం అయినరొద కలగుతుంది ఈ రొద తీవ్రతకి చుట్టుపట్ల ఉన్న భవనాల కిటికీలు యితర చిన్నవస్తువులు కంపిస్తాయి మనుష్యుల శాంతిభద్రతకి ముప్పు వాటిల్లుతుంది వాతావరణం శబ్ద కాలుష్యం అవుతుంది అందువల్ల కాలుష్య నివారణ సంఘాలు కొన్ని కోర్టులకు ఎక్కారు అందువల్ల కొన్ని విమానాశ్రయాల్లో వీటి ప్రవేశం నిషేధించబడింది వీటి నిర్మాణాన్ని కొంతకాలం ఆపుచేయవలసిందిగా ప్రభుత్వం ఆ కంపెనీని ఆదేశించింది కూడా

ఉదయ్ (కాకినాడ)

*　　*　　*

7 5 76 ఆంధ్రసచిత్రవారపత్రికలో పాలాక్సుని డైరీ చదివాను అందులో అమెరికాలో ఒకావిడ 1962వసంవత్సరం ఫిబ్రవరి 29న పుట్టిందని వ్రాసి 1962ను లీపు సంవత్సరంగా వ్రాశారు కాని 1962 లీపు సంవత్సరం ఎలా అవుతుంది ?

ఎం సీతారాం (మహబూబ్‌నగర్)

మునగాకుకూర

జి రామలక్ష్మిగారు వ్రాసిన మునగాకు కూర వంట గురించి పత్రిక 19 3 76లో చదివాను ఆమె ఆకును ఎక్కువ నీళ్ళలో ఉడకబెట్టి నీరు తీసివేయాలన్నారు ఇది మంచి పద్ధతి కాదు మునగాకులో విటమిన్ 'ఎ' మరియు కాల్షియమ్ ఇంకా ఉపయుక్తమైన ఖనిజ లవణాలు విటమిన్‌లు ఉంటాయి ఉడకబెట్టి నీరు తీసివేస్తే ఇవన్నీ పోతాయి అందుచేత తక్కువ నీటిలో మునగాకు ఉడకబెట్టి ఆమె చెప్పినట్లుగానే వండితే ఈ కూర రుచికీ, ఆరోగ్యానికీ మంచిది


శ్రీమతి జరీనా, (రాజమండ్రి)

శీర్షికలు

16 4 76 ఆంధ్ర సచిత్ర వారపత్రిక ఆకర్షణీయంగా ఉన్నది పత్రికలోని శీర్షికలు నన్ను విశేషంగా ఆకర్షించాయి దీపావళి కథల్లో వ్యాస రచన పోటీలో గెలుపొందిన వ్యాసాలు అత్యుత్తమంగా ఉన్నాయి 'ప్రశ్నావళి' 'డాక్టర్ సలహాలు 'సినిమాలు' శీర్షికలు పత్రికను ఉన్నతాగ్రానికి చేరవేసున్నాయి

ఆంధ్రసచిత్ర వారపత్రికలో శీర్షిక లన్నిటిలోకి లోకం పోకడ నన్ను విశేషంగా ఆకర్షించిది నేటి పరిస్థితులను ఎప్పటికప్పుడు కార్టూన్లద్వారా అర్థమయ్యేలా తెలియ జేస్తున్నందుకు ధన్యవాదములు సామాన్యుని సణుగుడు లోని వారోవర్ షప్ యాక్ట్రెక్టివ్‌గా ఉంది ఈ వారమే ప్రారంభమయిన చిన్న సీరియల్ కనువిప్పు మొదట్లోనే ఆకర్షించింది


మదలపురోశయ్య, (బండ్లవారిపాలె)





కృష్ణంరాజు
సమర్పించు
గోపీకృష్ణమూవీస్
భక్తకన్నప్ప
ఈస్ట్‌మన్ కలర్
మాటలు: ముళ్ళపూడి వెంకటరమణ
ఫొటోగ్రఫీ: వి.యస్.ఆర్.స్వామి
నిర్మాత:
యు.వి.సూర్యనారాయణరాజు
దర్శకుడు బాపు
సోల్ డిస్ట్రిబ్యూటర్లు
లక్ష్మి కంబైన్స్
విడుదల: లక్ష్మి ఫిలింస్
సంగీతరావ్

లోకంపోకడ ఊమెన్



ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు
దేశోద్ధారక కాశీనాధుని
నాగేశ్వరరావు పంతులుగారు
స్థాపితం · 1908
శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
[1938–1972]
శుక్రవారం 28–5–'76
నలనామ సం వైశాఖ బ అమావాస్య
సంపుటము 69 సంచిక 38
సంపాదకుడు :
శివలెంక రాధాకృష్ణ
*
సంవత్సరచందా – రు 33–80
ఆరుమాసాల చందా – రు 16–90
విడి ప్రతి వెల 60 పైసలు
ఆంధ్రపత్రిక కార్యాలయము
గాంధీనగరం, విజయవాడ–520003


విషయసూచిక

ఈ వేసవిలో ఎక్కడ చెమట పేలుడు సంభవిస్తుంది?

ఎక్కడ పేలినప్పటికీ, జాన్సన్స్ ప్రిక్లీహీట్ పౌడరుతో అరికట్టండి. ఒక్క జాన్సన్స్ ప్రిక్లీహీట్ పౌడరు మాత్రమే 3 రకాలుగా పనిచేయు (ఋజువైన ఔషధీయుక్త ఫార్ముల్లా కలిగియున్నది.

- చెమటను పీల్చుకొని, చర్మముల రంధ్రములను మూసివేయుటను అరికడుతుంది.
- క్రిముల పెరుగుదలను నిరోధిస్తుంది.
- చల్లదనం, హాయిని చేకూర్చి తక్షణ ఉపశమనము చేకూరుస్తుంది.

స్నానము తదుపరి మరియు నిద్రపోవుటకు ముందు జాన్సన్స్ ప్రిక్లీహీట్ పౌడరు విరళంగా చల్లండి. అది ఒక్కటే ఔషధీయుక్తమైన పౌడరు; చెమట పేలుడు నుంచి ఉపశమనమును కల్గించేది—తక్షణమే.





చందనపు సువాసనలో గూడా దొరుకుతుంది.

ఒక్క జాన్సన్స్* ప్రిక్లీహీట్ పౌడరు మాత్రమే మంటను ఆపుతుంది, దురదనుంచి ఉపశమనం ఇస్తుంది. తక్షణమే.

* Trademark © J&J 75

Johnson & Johnson

OBM-4317/R Tel

ప్రశ్నావళి

కె. రామలక్ష్మి

జి. ని. కె. బళ్లారి

అంతర్జాతీయ మహిళా సంవత్సరానికి దాసరి 'స్వర్గం నరకం' ఒక చిన్న కానుక లాంటిది

కానుక కాలానికిపనికి వచ్చేదిగా వుండాలి. పద్యపు డబ్బాయిలా రోగం వచ్చినప్పుడు వాడుకుందికే పనికొస్తే ఎలా ?రోగానికిపనికివచ్చే మందుఎవరూ ఇంట్లో దాచి పెట్టుకోరు స్త్రీ భర్తపట్ల ఎలా వుండాలి. దేనికోసం పోరాడాలి అని స్త్రీలందరికీ గుణపాఠం చెప్పాడు దాసరి' అంటున్నారు కనుక సన్మానించండి. హోదరమా వీరచక్ర యిప్పించండి నాకేం పేచీలేదు మగవాడు కనుక స్త్రీ మగవాడి దృష్టిలో ఎలా వుండాలో ఎంత ప్రబోధిస్తే మాటుకు ప్రయోజనం ఏమిటి ? ఈ సంఘంలో (ఒక్క మగవాడి దృష్టిలోకాదు) ఆడదానికిఇస్తున్న యిస్తున్న విలువలు ఏమిటో నిర్ణయించే 'సమస్వర్గం సమనరకం' చిత్రీకరించి చూపెట్ట మనండి అదీ సంఘానికి చెప్పవలసిన గుణపాఠం. ఒక్క స్త్రీ జాతికే చెప్పక్కర్లేదు ఆయన చిత్రం చివర చెప్పింటున్న డైలాగులు ఆడదాని చేత చెప్పిస్తే మగవాడికే వర్తిస్తాయి!

జి. వి. పి. విశాఖపట్నం

కాలం అమూల్యమయినది కదా చరిత్ర పుటలని వెనక్కి తిప్పి చర్చించడం విమర్శించడం ఎప్పుడో జరిగి పోయిన దాన్ని గూర్చి బుర్రలు బద్దలు కొట్టుకోవడం అవివేకంకాదా !

కొంత వరకూ కాదు. చేసిన తప్పులే చేసి, అవి దిద్దుకుందుకు అమూల్యమైన కాలాన్నివృధాచేసే కంటే స్వల్పకాలం వెనక్కి తిరిగి భూతకాలపు పాఠాలు జ్ఞాపకం చేసుకోవడం వృధా కాలయాపన కాదు.

ఎ. ఆర్. ఎస్. పర్కాల

దేవుని గురించి మీ అభిప్రాయం ఏమిటి ?

భగవంతుడు చాలా మంచివాడు. కావాలని ఏమీ కోరడు. ఇచ్చిన ప్రసాదాలు మనకేమిగులు స్తాడు. ఆయన పేర మంచి చేసినా చెడుచేసినా మాట్లాడలేనంత మంచివాడు.

వి. ఎమ్., వి. ఆర్., వి. జె ...

మొదలైనవారు చిత్తూరు

అందరూ పొట్టకోసం కష్టపడతారు. మరి మీరు ?

నేనూ అంతే గౌరవప్రదంగా తిండి జరగా లంటే కాస్తైనా సంపాదన వుండాలి !

డి ఎస్ విజయవాడ

రచయిత్రులకు వుండవలసిన అర్హతలేమిటి ?

ఏమీ అక్కరలేదు ముఖ్యంగా ఒక్క ఆడ పేరుంటే అదేచాలు నని నా ఉద్దేశ్యం

ఎస్. కె. వీరఘట్టం

అంతర్జాతీయ మహిళా సంవత్సరం అని గర్వించారు మీ స్త్రీ జాతి. చివరకుఏం మిగిలిందిమీకు ? స్త్రీలగతి ఇంతే !

ఎవరేం చేసినా చివరికేం మిగులుతుంది ? ! అయినా వీరఘట్టంలో కూర్చుని అంచనా కట్టి ముక్కునుదాటి సాగని మీ దూరదృష్టికి ఏం అనుతుంది ! ?

పి. ఆర్. పి. మనిపాల్

మీరు భవిష్యత్తులో ఏమైనా గొప్పకార్యాల చేయవలెనుకుంటున్నారా ?

లేదు. వర్తమానం సంగతే ప్రస్తుతంచూసు కుంటున్నాను ! అయినా రేపేం జరుగుతుందో వూహించలేని అల్పజీవులు ఆశమీద బ్రతికేయడం తప్ప యింకేం చేస్తారు ?

ఆర్. ఎల్. ఆర్. హైదరాబాదు

సృష్టిలో భగవంతుడు స్త్రీని ఎందుకు సృష్టించాడు.

ఈ ప్రపంచపు ప్రశాంతత కాస్త కల్లోలం చేద్దామని.



వడ్లమన్నాటి లక్ష్మీప్రసన్న

/గత సంచిక తరువాయి/

సరిగ్గా బారసాల రెండురోజులుందనగా...

ఓ రోజు కోడలును అనవసరంగా ఉద్రేకంతో తిడుతుండగా . ఢడేలున పడిపోయింది నరసమ్మ. "అయ్యో! అయ్యో! ఏమయింది అత్తగారూ! అత్తగారూ!" అంటూ ఆందోళనతో పురిటిమంచం మీదనుంచి లేచి పరుగెత్తుకుంటూ వచ్చింది విశాల.

"నా కుడిచేయి సరిగా రావటంలేదే ఎందుకనో?!" అంది నరసమ్మ భయం భయంగా. మాటగూడా స్పష్టంగా లేదు పరిశీలనగా చూసిన తరువాత తెలుసుకుంది విశాల...అత్తగారికి పక్షవాత మొచ్చి చెయ్యి పడిపోయిందని... మూతి వంకర తిరిగిందని..

ఇరుగు పొరుగు సాయం పిలిచి అత్తగార్ని మంచంమీదకు చేర్పించింది విశాల. కాని గమ్మత్తేమిటంటే . ఒక విశాలతప్ప నరసమ్మ కందులో సానుభూతి చూపినవారెవరూ లేరు. కేవలం విశాల అర్థించింది గనుకనే సహాయం చెయ్యటాని కొచ్చారన్నట్లుగా ఉంది వారి ప్రవర్తన.

సాయంత్ర మొచ్చిన సాంబమూర్తి... మాతృభక్తుడైన సాంబమూర్తి... భగవంతుడమ్మకుచేసిన అన్యాయం గురించి తలచుకుని వలవలా విలపించాడు! డాక్టరొచ్చిచూసి ఏవో మందులిచ్చి ... నరసమ్మను మంచంలో ఉంచటం మినహా చెయ్యగలిగిందేమీ లేదని... ఆమెకు రక్తపుపోటు గూడా బాగా వచ్చిందని జాగ్రత్తని చెప్పారు. సాంబమూర్తికి దుఃఖం ఆగలేదు!

వెంకటామయ్య సరస్వతమ్మలు వచ్చి పరామర్శించారు నరసమ్మను. పైకి "తగ్గిపోతుంది విచారం వద్దని" చెప్పినా... నా కూతుర్ని పెట్టిన హింసలకు అనుభవిస్తున్నా పులే అనుకున్నారు మనసులో.

కానీ కుక్కతోకలాంటి నరసమ్మ బుద్ధి మారలేదు. నోరు పూర్తిగా పడిపోకపోవడం వల్ల...మాట్లాడె నాలుగు మాటలను కోడలును సాదించటానికే వినియోగించింది నరసమ్మ!

"ఆ మందు తీసుకు రమ్మంటే ఇంత సేపు ఎక్కడ చచ్చావ్!" అనో "చేతికి కర్పూరతైలం మర్దన చెయ్యమంటే అలా దెయ్యం లాగా చూసి చస్తావే?" అనో... "మంచంమీద దుప్పటి సరిగా వెయ్యలేదనో, సమయానికి మంచినీళ్ళివ్వలేదనో". . అలా ఆమె సాధింపుకు అంతులేదు. అడపా దడపా బాగున్న రెండో చేత్తో విశాలను మొట్టడం గూడా ప్రారంభించింది. ఒకవేళ పక్షవాతంలో చస్తే మళ్ళీ ఈ జన్మలో కోడలును కొట్టే అవకాశం రాదనో ఏమో...!" అసహ్యించుకునే పనులతో సహా అన్నీ చేస్తున్నాగూడా...అత్త గారికి తనమీదెందుకు పగ?" అని వగచేది విశాల ఇంకా ఆమె కన్నీళ్ళు ఆరేరోజు రాలేదు జీవితంలో. "అవలొస్తయ్యా?" అను కుంది బాబు నెత్తుకుని ఒంటరిగా కూర్చుని విలపిస్తూ.

భారంగానే గడుస్తోంది కాలం విశాలకు సంబంధించినంత వరకూ. రెండు నెలలు గడిచాయి. బాబు కొంచెం కొంచెం వళ్ళు చేస్తున్నాడు.

ఆరోజు ... నరసమ్మకు సమయమాసన్న మయినరోజు. దేవుడి పిలుపును పాటించక తప్పనిరోజు. గాలిలో దీపంలాంటి ప్రాణం రెపరెప కొట్టుకునే ఘడియలు.

తనను పెట్టిన బాధలన్నీ మరచిపోయి... చింతాక్రాంతురాలై నిలబడింది విశాల .. అత్తగారి మంచం దగ్గర. ఏడుపు ముఖంతో నిల్చున్నాడు సాంబమూర్తి.

జరిగినకథ: అల్లారుముద్దుగా పెంచుకున్న కూతురు విశాలను సాంబమూర్తికిచ్చి పెళ్ళిచేస్తారు సరస్వతమ్మ. వెంకటామయ్యలు. విశాల అత్తగారు నరసమ్మ. పులి లాంటి అత్తగారిముందు తనో మేక పిల్లని తెలుసుకుంటుంది విశాల. తల్లి చెప్పేడు మాటలు విని విశాలను హింస పెడ్తుంటాడు సాంబమూర్తి. మూడుసార్లు గర్భస్రావం జరిగినా నాలుగోసారి కొడుకుని కంటుంది విశాల.

"అబ్బాయ్! నా ప్రాణాలింకెంతంసేపో నిలవవు. ఈలోపుగా నీతో ఒక విషయం మాట్లాడాలి అంది నరసమ్మ, అవతలికి వెళ్ళమన్నట్లుగా కళ్ళతోనే సైగ చేశాడు సాంబమూర్తి విశాలకు. అలాగే చేసింది విశాల. స్త్రీ సహజమైన ఆతృత... ఆమెను నిలువ నీయలేదు. "ఏమిటా విషయం? ఏమిటా రహస్యం?" తను దగ్గరుండటానికి వీలులేనిది ... తను వినరానిది ఏమిటా రహస్యం ?

తప్పో... ఒప్పో... తలుపు దగ్గర పొంచియుండి... అసలు విషయం విన్న విశాలకు నవనాడులు కుంగిపోయాయి. జన్మజన్మలకు ఇలాంటి అత్తకు కోడలుగా పుట్టించకు భగవంతుడా ! అని మొక్కుకుంది.

ఇంతకూ సాంబమూర్తికి నరసమ్మ చెప్పిన హితవు ఇది– 'కోడలు...ఈ యింటికి దాపురించిన దయ్యం! దాన్ని తొక్కి నార తియ్యకపోయావో ... నిన్ను మింగేస్తుంది ! జాగ్రత్త !"

మరికొంచెంసేపటిలో నరసమ్మ ప్రాణ వాయువులు అనంత విశ్వంలో కలిసిపోయాయి అవి ఏలోకాల్లో ఏకోడళ్ళను సాధించడానికి పయన మయినాయో ?!

నరసమ్మ మరణవార్త విని వెంకటామయ్య సరస్వతులు హుటాహుటిన బయలుదేరి వచ్చారు. నాకూతుర్ని హింసలు పెట్టి పెట్టి ... తీసుకు తీసుకు చచ్చావ్! అని వారిద్దరూ అనుకున్నా తప్పులేదు నిజానికి ! కాని వారుగూడా ఆమె మరణానికి తమ గాఢ సంతాపాన్ని వ్యక్తపరచారు. జరగవలసిన తతంగమంతా దగ్గరుండి జరిపించారు వెంకటామయ్యగారు.

జీవితంలో అనుకున్నవన్నీ జరగవు ! అలా జరిగితే కష్టాలనే మాటకు విలువలేదేమో. సాంబమూర్తి వస్తుతః మంచివాడేగదా ! తల్లి బోధలవల్ల నేగదా మారిపోయి పశువులా ప్రవర్తించింది...ఇప్పుడు తల్లి మరణించింది గనుక మారతాడని...తమ కూతుర్ని పువ్వుల్లో పెట్టి చూసుకుంటాడని ఆశించారు విశాల తల్లి దండ్రులు. విశాలా అలాగే అనుకుంది. తన్ను లాలిస్తూ. బాబును ఆడిస్తూ తన జీవితాన్ని సుఖమయం చేస్తాడనుకుంది ! కాని

కనువిప్పు

అలాచేస్తే విశాల కన్నీళ్లు ఆరిపోవూ, పారిపోవూ. మరి విశాలలాంటి వాళ్లు కేవలం కష్టాలనుభవించటానికే పుట్టారేమోనన్నట్లుగా మరణిస్తూ చేసిన తల్లి బోధల్ని తుచ తప్పకుండా పాటించాడు సాంబమూర్తి. విశాలను ప్రతి విషయానికి దారుణంగా హింసించసాగాడు. "నువ్వు సరిగా పరిచర్యలు చెయ్యకపోవడంవల్లనే మా అమ్మ దాటిపోయిందని" నిందించాడు. అంలేకాదు నరసమ్మ మరణంతో లభించిన స్వేచ్ఛను పూర్తిగా దుర్వినియోగం చేసుకుని డబ్బు విచ్చలవిడిగా ఖర్చుపెట్టటం అలవాటు చేసుకున్నాడు. డబ్బు చేతిలోకి రాగానే ... బెల్లం చుట్టూ చేరే ఈగల్లాగ రకరకాల స్నేహితులతన్ని చుట్టు ముట్టారు! సకలవ్యసనాలు నేర్పారు! బస్తీకి తీసుకెళ్లి! ఇప్పుడతనికి విశాలలో అందం, స్త్రీత్వం కనుపించటంలేదు. బస్తీలో రోజుకో రకం ఆడది ఇచ్చే సుఖం ముందు విశాల తృణప్రాయంలా కనిపిస్తోంది! తాగుడు పేకాట ప్రాణస్నేహితుల్లా తయారయ్యాయి. ఇలాంటి విషయాలు ఎన్నాళ్ళు దాగుతాయి? ఆనోటా ఈనోటా విశాల చెవిన బడ్డప్పుడు ఆమె దిగులుతో కుంగిపోయింది. బతిమాలింది బాపురుమంది వ్యసనాలకు దాసుడవై పండంటి జీవితాన్ని పాడు చేసుకోవద్దని. అయినా సాంబమూర్తి ఆమె వేడికోలును లక్ష్యపెట్టనేలేదు. ఇంకా నాలుగు తన్ని "నాకు నువ్వు సలహా ఇచ్చేదానివా?" అంటూ ఛీత్కరిస్తూ వెళ్లిపోయాడు. ఓరోజు ఘోరమైన దుర్వార్త చెవినబడింది విశాలకు. ఆమె గుండెలు పగిలిపోయిన వార్త అది! పేకాటలో డబ్బు పంపకాలలో వచ్చిన తగదా ఫలితంగా నలుగురు స్నేహితులు కలిసి అతన్ని హత్యచేశారని. "ఉన్న మగదిక్కును వేరు చేశావా? భగవంతుడా!" అంటూ గుండె లవిసేలా విలపించింది విశాల. తల్లిదండ్రుల సాయంతో దినవారాలు ఘనంగానే జరిపించింది దుఃఖభారంతోనే. అప్పుడు బాబుకు అదే రఘుకు పదోనెల, అప్పుడే అడుగు పట్టుకొని నడవటం, మొదలుపెట్టాడు. అత్త... తాత...అనే పదాలు నోట్లో వల్లెవేస్తున్నాడు.

భర్తపోయిన తరువాత ఇరువైపుల ఆస్తికి అధికారిణి అయ్యింది విశాల. తల్లిదండ్రులనుగూడా తనదగ్గరకే రప్పించుకుని

వ్యవసాయపు పనులు...వ్యవహారాలు... తండ్రి వెంకట్రామయ్యగారికి కప్పగించింది. సమర్థుడు సహృదయుడైన వెంకట్రామయ్యగారి నిర్వహణలో ఆస్తి చిలువలు పలువలుగా పెరిగింది. విశాల జీవితంలోని పీడ ఎవరో తరుముకొచ్చినట్లు పారిపోయింది. దాని తాలూకు నీడగూడా సోకకుండా ఉంటానికి రఘుకు ఊహరాగానే విజయవాడ వచ్చి కాపురం పెట్టి...రఘును అల్లారు ముద్దుగా అష్టైశ్వర్యాలతో పెంచింది. వెంకట్రామయ్యగారు... అక్కడే పల్లెలో ఉండి పొలం వ్యవహారాలుచూస్తూ ఫలసాయాన్ని విశాలకందజేస్తుండేవారు. బి. ఎస్. సి. వరకూ రఘును విజయవాడలో చదివించి. విశాలల్లా ... విశాలాక్షమ్మ అయ్యింది. విశాలగా ఉన్నప్పుడు ఎంతోమంది తోడేళ్ళు... అవకాశం చిక్కితే తన డబ్బును ... వయస్సును ఉపయోగించుకుందామని చూశారు. వాళ్ల గుండెల్లో నిదురపోతూ నియమ బద్ధమైన జీవితం గడిపింది. రఘు ఎం. ఎస్. సి. చదువుకోసం విశాఖపట్టణం నివాసం మార్చినప్పుడు అమృతహృదయుడైన తండ్రి వెంకట్రామయ్యగారు మరణించారు. కంటికీ మింటికీ ఏకధారగా ఏడ్చింది విశాలాక్షమ్మ ఆ దుఃఖం భరించలేక...గుండెజబ్బుతో తండ్రి ననుసరించింది తల్లి. తండ్రిపోగానే పల్లెలోని ఆస్థంతా అమ్మి డబ్బు వేసుకుంది విశాలాక్షమ్మ. దానిలోకొంతభాగం పెట్టి విశాఖపట్టణంలో పెద్ద ఇల్లు కొంది. ఎంత గారాబంగా పెంచినా రఘు చదువులో ఫస్టు. ఎం. ఎస్.సి. పాసవగానే గుంటూరు కాలేజీలో లెక్చరర్ ఉద్యోగం వచ్చింది. అప్పటి నుంచీ ఇక్కడే... కొత్తగా కొన్న ఈ యింట్లోనే... (విశాఖపట్టణంలోని యిల్లు అద్దెకిచ్చేసింది)

* * *



విశాలాక్షమ్మ మనసు గతంలోంచి వర్తమానంలోకి దూకింది. ఇంట్లోని గోడగడియారం ఏడుగంటలు కొట్టింది. "ఏమిటమ్మా అంత దీర్ఘాలోచనలో ఉన్నావ్"

(38 వ పేజీ చూడండి)

"కవితా ....!"

సింహంలా గర్జిస్తున్న నారాయణరావుని నిర్లిప్తంగా చూసి ఒక అడుగు ముందుకు వేసింది.

"నిన్నే – విన్పించటంలా – !"

కళ్లల్లోంచి నిప్పులు వర్షించటమంటే – మొదటిసారిగా చూస్తున్నా కవిత చలించ లేదు.

కొనుక్కోలేనిది

డాక్టర్ కె.వి. కృష్ణకుమారి



"ఆఁ...!"

అహం దెబ్బతిన్నట్టు ఆపుకోలేని కోపంతో – మొదటిసారిగా చెయ్యి చేసుకున్నాడు నారాయణరావు.

కుంకుమపువ్వు అద్దినట్టు పొంగిపోయిన రెండు బుగ్గలూ చిదిమితే రక్తం చిమ్మేటట్లున్నాయి.

నిలువెత్తు మనిషి నారాయణరావు. వేటగాడి ముందు పావురంలా వొణికిపోయింది కవిత.

"చెప్పు... రాత్రంతా ఎక్కడ వున్నావ్!"

కర్కశంగా రెట్టిస్తున్న అతని కళ్ళవంక చూస్తూ నిర్భయాన్ని కొనితెచ్చుకుంది.

ఆ కళ్ళలో తెగింపు వచ్చింది. సర్వమ్మూ కోల్పోయిన భావమూ వుంది.

"ఎక్కడనుంచి రావటం ?"

తను ఊహించలేని కవితలా–క్రొత్తగా–నలిగిన పువ్వులా గుండెల్లో సరికొత్త మంట రేపుతున్న కవిత మౌనం నారాయణరావు కళ్లలో అనుమానాగ్నిని రగిలించింది.

"సంధ్యని ఎక్కడికో ... వెళ్లమని చెప్పావు కదూ...అక్కడనుంచి... !" నిర్లిప్తంగా చెప్పింది కవిత.

నారాయణరావు కళ్లముందు వెయ్యి పిడుగులు పడ్డాయి !

గుండెల్లో అగ్నిపర్వతం ఒక్కసారిగా బ్రద్దలైంది.

"క–వి–తా...–నువ్వు...నువ్వు చెప్పింది నిజమా...?"...నోనో ... ఐకాన్ట్ బిలీవిట్ ...ఐకాన్ట్...ఐకాన్ట్...!"

మంటల్లో చిక్కుకున్న శలభంలా కంపించిపోతున్న నారాయణరావునే రెప్పవాల్చకుండా చూస్తోంది కవిత.

కవిత నిష్ఫలత్వం నారాయణరావులో – అర్థంలేని ఆశను రేపింది.

'కవిత...అలాంటిది కాదు ... –ప్రాణం పోయినా..." ఇంక ఆలోచించలేక తను విన్న భయంకర నిజం–అబద్ధం కావాలన్న ఆశతో కావచ్చునన్న నమ్మకంతో కవితని దీనంగా చూశాడు.

కవిత నిలబడ్డ తీరు కొరకంచులా గుండెను కాల్చినట్లైంది. కన్నీటి పొరలోని దైన్యం–నారాయణరావు పేగు మెలిపెట్టినట్లైంది.

"ఛే...ఛీ!"

ఆవేదనతో ముందుకు రాబోయి ఆగి పోయాడు.

ఆ సంబోధనే యిష్టంలేనట్టు మొహం చిట్లించిన కవితని దెబ్బతిన్నట్టు చూశాడు.

"...నిన్నెలా పెంచాను...నీకు తెలుసు... నేను బ్రతికేదే నీ కోసమని ... నాకన్నా—నీకే ...బాగా తెలుసు...!"

నారాయణరావు కంఠం వణికింది.

చెయ్యి మండుతుంటే — బాధగా చూసుకున్నాడు.

"...ఇన్నేళ్లలో...ఎప్పుడూ చెయ్యి చేసుకోలేదు నన్ను అసహ్యించుకున్నా సహిస్తాను ...కానీ బేబీ...నువ్వు చెప్పింది అబద్ధమని ఒక్కమాట చెప్పమ్మా!"

రెప్ప వాల్చకుండా చూస్తున్న కవిత చటుక్కున తల దించుకుంది.

నీరింకి పోయిన కళ్లు తేమగా మెరిశాయి.

"అబద్ధమంటే...నువ్వు నమ్ముతావా ? నమ్మగలవా ?"

కవిత పెదాలపై కన్నీరు వింతగా మెరిసింది.

"తప్పకుండా బేబీ...!"

నమ్మకంగా అంటున్న నారాయణరావు వంక విచిత్రంగా చూసింది కవిత.

"ఐతే అందరు తండ్రులకి — కూతుళ్ల మీద అంత నమ్మకం...ఆ నమ్మకమే అబద్ధమైనప్పుడు..."

"బేబీ...!" అర్థం కానట్టు చూశాడు నారాయణరావు.

"నువ్వే ఇంత బాధపడుతున్నావే సంధ్య విషయంలోనే ఇలా జరిగివుంటే మాస్టారు ఆత్మహత్య చేసుకుని వుండేవారు కదూ !"

నువ్వే ఇంత బాధపడుతున్నావ్ ...—
నువ్వే ఇంత—!"

కవిత నొక్కిపలుకుతున్న ఆ వాక్యం — నారాయణరావు గుండెని పట్కారుతో నొక్కేసి నట్లయింది.

గొంతు తడారిపోయినట్టు నిలబడ్డ అతని వంక జుగుప్సతో చూసింది కవిత.

"సారీ...డాడీ అనాలంటే నోరు రావటం లేదు. ఏ కూతురికీ తండ్రి దగ్గర ఈ విధంగా నిలబడే దౌర్భాగ్యస్థితి వచ్చివుండదు. ఇది నాతోనే అంతం కావాలి!"

నారాయణరావు మొహం తెల్లగా పాలిపోయింది. తనని మించి కన్పిస్తున్నట్టున్న కవిత మసగ్గా కన్పిస్తుంది. తల్లిలేని కవితను తనే అయి పెంచాడు. తన రక్తాన్ని పంచుకున్నందుకు మమతలను పంచి అపురూపంగా పెంచుతున్నాడు. కవిత తల్లిని ఏనాడూ సుఖపెట్టలేకపోయినా సుఖాన్ని వెతుక్కుంటూ పోయిన ఆవిడ అవశేషాలను కృష్ణాపాలు చేస్తుంటే మొదటిసారిగా తనెరుగని మమతా మానవత్వం గుండెల్లో తలుక్కుమంది.

లంకంత ఇంట్లో తల్లిలేని నెత్తురుగుడ్డు ఆయా చేతుల్లో హృదయ విదారకంగా ఏడుస్తుంటే ఆతృతగా అందుకుని ఆవేదనతో గుండెలకి అదుముకున్నాడు. కవిత తన ప్రాణంగా పెంచుకున్నాడు.

భార్య పోయిన బాధ బాధగా కొన్నాళ్లు గుర్తుకు వచ్చేది. ఐనా తాను కోరుకునే జీవితానికి ఏ విధమయిన అవరోధాలూ లేనందుకు తేలిగ్గా ఊపిరి పీల్చుకున్నాడు. తనెరిగిన సమాజంలో తను నిర్వహించే బాధ్యతలకి ఎప్పుడూ అడ్డంకి అయే పెళ్లి అనవసరమన్న నిర్ధారణకి వచ్చాడు.

సమాజం తనకోసం తయారు చేసుకున్న మనిషి తను. తన కోసం సమాజంతోనే మలచబడ్డ వ్యక్తిత్వం తనది. అందరి అగస

ఎలుకబోను - మాయ



ధర్మపథం

బులుసు వేంకటరమణయ్య

ప్రపంచంలోని ఆహార పదార్థాలలో చాలా వరకూ మనకు దక్కకుండా ఎలుకలు తినివేస్తున్న సంగతి అందరికీ తెలుసు.

ఈ మూషికాలవల్ల సామాన్యులకు కలిగే నష్టంకంటె వ్యవసాయదారుడికి కలిగే నష్టం మరీ ఎక్కువ. ఎంతో శ్రమపడి పండించిన పంటలు గాదెలకెక్కినా వాటిని రక్షించుకోవడం అసాధ్యం. ఎలుక ఒక్కటి గాదెలో దూరిందంటే అచిరకాలంలో ఎన్నో ఎలకలు అందులో ప్రవేశించి దానిని కాళీ చేసివేస్తాయి. అందుకనే వ్యవసాయదార్లు గాదెల దగ్గర ఎలుకబోనులను ఉంచుతారు. అందులో ఎంతో రుచిగల కమ్మని భక్ష్యాలను ఉంచుతారు. ధాన్యపు కొట్టు దగ్గరకు వచ్చిన మూషికం ముక్కుకు దాని వాసనకంటె ఈ భక్ష్యాల వాసన ఎక్కువ కమ్మగా తగులుతుంది. వెంటనే అది దానికోసం బోనులో చిక్కుకుంటుంది. తర్వాత దానికి చావు తప్పదు. బోనులో రుచికరాలయిన పదార్థాలు లేకపోతే ఎలుక ఆ వైపునకే పోదు. ధాన్యం కొట్టు మీదనే పడుతుంది.

ఇది అందరికీ అనుభవంలో ఉన్నదే !

మానవుల జీవితానికీ, దీనికీ ఎంతో దగ్గరి పోలిక ఉన్నది.

లౌకికమైన ఆనందంకంటె పరమాత్మలో ఐక్యాన్ని పొందునప్పటి ఆనందం లోకోత్తరమైనది. లౌకికానందం క్షణికం. కాని ముక్తికి కలిగే ఆనందం శాశ్వతమైనది. ఆ ఆనందాన్ని-శాశ్వతానందాన్ని పొందవలెననే అభిలాష అందరికీ ఉండడం సహజం. అందుకోసం మానవుడు ఎన్నో శ్రమలుపడి ఆ పరమమైన ఆనందాన్ని పొందడానికి సిద్ధంగా ఉంటాడు. అయితేనేమి ? మాయ అనే ఎలుకలబోను దాని సమీపంలోనే ఉంటుంది. ఆ మాయ మనస్సును సులభంగా మార్చివేసి, క్షణికాలయిన లౌకికసుఖాలపైకి అది గంతులు వేసే స్థితికి తీసుకువస్తుంది. వాటికి ఆశపడిన వ్యక్తి ఆ బోనులో చిక్కుకుని మరి పయికి రాలేక అందులోనే చివికి జీర్ణమయి నశించిపోతాడు.

ఎలుకకు ఆహారధాన్యాలు దొరకనట్లే మనిషికి పరమానంద సుఖం లభించకుండా పోతుంది. అందువల్ల మాయ అనే బోనును చూచి, అందులో ఉన్న లౌకిక సుఖాలపయి దృష్టిని పోనీయకూడదు.

ఆత్మతత్వాన్ని తెలుసుకున్నవాళ్లు ఆ మాయకు లొంగకుండా దూరంగా ఉండేటందుకే ప్రయత్నిస్తారు.

రాలనూ డబ్బులుగా మార్చుకుని — అవసరమైన చోటల్లా చిల్లపెంకులుగా వెదజల్లి కేవలం డబ్బుతోనే మనుష్యుల్ని కొనుక్కున్నాడు. మధువుతో పదవుల రహస్యాలను చేజిక్కించుకున్నాడు, స్త్రీల సహకారంతో ఎందరితోనో... ఆంతరంగిక పరిచయాలను పెంచుకున్నాడు.

చివరికి పెద్దమనుష్యుల — ఆయువు పట్లను — అరచేతిలో బిగించుకున్నాడు.

ఎప్పటిలాగే ఇప్పుడూ — నారాయణరావు పెద్దమనిషి. ఎప్పుడూ లక్షలమీదే నడుస్తాడు. ఇంపాలా తప్ప మరొకటి ఎక్కడు. సవేరాలో తప్ప మరెక్కడా దిగడు. ఆంధ్రలో ఎవరికి ఏ అవసరం వచ్చినా —నారాయణరావు ఇంట్లో ఫోను అదేపనిగా మ్రోగుతుంది. ఆపద్బాంధవుడిలా వాళ్ళ అవసరాలకు ఆదుకుంటాడు. నిముషాలమీద పన్లు జరిగిపోతాయి. పరువుగల వాళ్లందరి ఉచ్చులూ నారాయణరావు చేతులో సరికొత్త ముళ్లలో బిగిసిపోతాయి.

ఈ విధి నిర్వహణలో — ఎన్నో కోళ్ల తలలు ఎగిరిపోతుంటాయి. రకరకాల విషసీసాల మూతలు—విచిత్రంగా గాలిలో నాట్యం చేస్తుంటాయి. అటువంటి సమయంలో వారికి మత్తుతోకూడిన మరో వెచ్చని వేడి తప్పనిసరిగా కావాల్సివస్తుంది. నారాయణరావు తట్టుకుంటే — అన్ని ఏర్పాట్లు క్షణాలమీద జరిగిపోతాయి.

ఎటువంటి వాడినైనా — తన గుప్పెట్లో ఇరికించుకోగల నేర్పుంది నారాయణరావుకి. ఎంతటి పనైనా— ని షాల మీద చెయ్య

కొనుక్కోలేనిది

గల హోదాని డబ్బు కొనిచ్చింది.

డబ్బుతో కొనుక్కున్నాడు.

అంతా వ్యాపారం. జీవితం వ్యాపారం. బతకటం వ్యాపారం. బ్రతికించటం వ్యాపారం. స్నేహం వ్యాపారం. బంధాలూ—అనుబంధాలూ అన్నీ వ్యాపార సరళిలోనే జరిగిపోతాయి.

స్నేహానికి నిర్వచనం నారాయణరావు దృష్టిలో నిండు సారాసీసా. అవసరం కలిగే దాకా కార్కు కదలదు. కార్కు కదిలిందంటే అవసరం సారాను త్రాగేస్తుంది. ఆ తరువాత సీసాను చూసే పని వుండదు.

ఐనా—నారాయణరావుజీవితం నిత్యకల్యాణం పచ్చతోరణంలా జరిగిపోతోంది. ఆయనతో పెద్దమనుష్యులకున్న సంబంధాలు అటువంటివి. ఆయన్ని పెద్దమనిషిని చేసినవారి అండదండలు— వొదులుకునే అమాయకుడు కాదు నారాయణరావు.

కానీ—

మత్తును వదలి — జీవితాన్ని గురించి ఆలోచించే కొద్ది క్షణాలు కవితని మమతలతో గుండెల్లో దాచుకుని—అత్యంతానందం అందుకుంటాడు. తనకు మిగిలిన ఒకే ఒక బంధం కోసం — ఆరాటపడతాడు. ఏది చేసినా డబ్బు కోసమే, డబ్బుతో కవిత భవిష్యత్‌నీ ఊహాతీతంగా మలచాలని కలలుగంటాడు. అందుకే తనలోకానికి దూరంగా — తనూహించనంతటి పవిత్రంగా — కవితను పెంచే ఏర్పాట్లు జరిగాయి.

లక్షాధికారి నారాయణరావుగారి కూతురి కోసం లక్షలు గుప్పించాడు. ఆమెను చక్కని శిక్షణలో తీర్చిదిద్దేందుకు తన పలుకుబడినంతా వినియోగించాడు. సుశిక్షణలో పెరిగిన కవితను గర్వంగా చూసుకునేవాడు. సాధ్యమైనంతవరకు కవిత శలవులు ఆమెతోనే గడిపేవాడు. ఎప్పుడో తన దగ్గరకు వచ్చినా అన్నివిధాలా ఎంతో జాగ్రత్తపడేవాడు.

ఇప్పుడు కవిత చదువు పూర్తిచేసుకొని వచ్చింది. ఇన్నాళ్ళూ తను పంచి యిచ్చిన అనురాగాన్నిపూర్తిగాఅందుకోటానికి వచ్చింది.

"బేబీ...!"

ఆవేదనలో రెండు చేతులూ జాపాడు నారాయణరావు.

మరొక రోజైతే పసిపిల్లలా తండ్రి గుండెల్లో వొదిగిపోయేదే...

తనకంటూ మిగిలిన డాడీ కౌగిట్లో కరిగిపోయేదే—

కానీ—

ఖరీదైన సెంటు వాసన ఫాసుగోలికి ఘాటుగా తగులుతుంటే జాపిన ఆ రెండు చేతులమధ్యా నలిగిపోయిన ఎన్నో హృదయాల ఆర్తనాదాలు హృదయవిదారకంగా విన్పిస్తున్నట్టుంటే—

జుగుప్సతో ముచ్చెమటలు పోశాయి.

ఏవగింపుతో ఛీత్కారం చేసింది.

సరికొత్తగా—

కాటేసే కాలనాగులా నిలువెత్తున బుసకొడుతున్నట్టు కన్పించాడు నారాయణరావు.

పగబట్టిన సమాజానికి ప్రతినిధిలా—


పరువంలోని పడతులపాలిటి శాపంలా—భయంకర పాపంలా కన్పిస్తున్నాడు కవిత కళ్లకి.

కవితలో మార్పులు విచిత్రంగా కన్పిస్తుంటె నారాయణరావు గుండెని అడకత్తెరలో నొక్కేస్తున్నట్టన్పించింది.

'అంతా అయిపోయింది...తెలియకూడదని తను పడిన జాగ్రత్త కవిత భవిష్యత్ కోసం తను అనుభవించిన ఆవేదన నిష్ప్రయోజనమైపోయింది. తెలిస్తే తెలిసింది పోనీ...కానీ... ఇలా జరగటానికి వీల్లేదు...తన కవితను ఒక ఇంటిదాన్ని చేస్తేకానీ తనకి మనశ్శాంతి వుండదు. ...అసలుండదు.

"బేబీ...!" దగ్గరౌతున్న సెంటు వాసనని ఏవగింపుతో చూసింది.

"నేను..., కవితను—!"



కొనుక్కోలేనిది

కఠినంగా అంటున్న కవితను తెల్లబోయి చూసాడు.

నిప్పును పట్టుకున్నట్లు కవిత చేతిని వదిలివేశాడు.

"...అమాయకంగా నా సహాయం కోరిన ...నా ఫ్రండ్స్ ఎంతో మందిని నీ దగ్గరకు పంపించాను...!"

కవిత కోపంతో బాధతో విపరీతంగా వొణికిపోయింది.

"వాళ్లందరికీ ఉద్యోగాలు ఇప్పించాను..!"

బింకంగా అంటున్న నారాయణరావు వంక అసహ్యంగా చూసింది.

"వాళ్లు పవిత్రంగా బ్రతికే మార్గం కోసం నిన్ను యాచించారు ... బ్రతకటానికి నీ దగ్గరకు వచ్చారు!"

"వాళ్లు బాగానే బ్రతుకుతున్నారు!"

నారాయణరావు మాట పూర్తవకుండానే బుస్సుమంది.

"లేదు ... చాలామంది జీవచ్ఛవాలుగా బ్రతుకుతున్నారు. కొంతమంది నీ దయవల్ల తన వాళ్లనే శాశ్వితంగా దూరం చేసుకున్నారు. మరికొంతమంది తన వాళ్లకోసం గత్యంతరంలేక నువ్వు పన్నిన వలలో చిక్కుకుని నికృష్టంగా బ్రతుకుతున్నారు. వాళ్లెవరూ ఇంతవరకూ నా మొహం చూడలేదు. నేను చూడాలని వెడితే ఒక బ్రోకర్ని చూసినట్టు అసహ్యంచుకున్నారు. ఒక నీచురాల్ని చూడటానికి ఇష్టంలేనట్టు మొహంమీదే తలుపులు వేసుకున్నారు!"

ఆవేశంతో వొణుకుతున్న కవితని చూసే ధైర్యంలేని నారాయణరావు తల దించుకున్నాడు.

"బేబీ...వాళ్లు...వాళ్లు...ఆడపిల్లలు — ఏ అండా లేని వాళ్లు సమాజంలో బ్రతకాలంటే...!"

"సమాజం ... సమాజమంటే — వేరే వుందా ...? అడుగడుగునా నీలాంటివాళ్లే వున్న ఈ సమాజంలో అమాయకులైన ఆడపిల్లలకి రక్షణలేదని — ఆలశ్యంగా తెల్సుకున్నాను... ఒక ఆడపిల్లకు కన్నతండ్రివి... చేతనైనంతవరకూ రక్షణ ఇవ్వవల్సినవాడివి... వాళ్ళ ఉసురు నాకు తగలదని ఎందుకనుకున్నావ్...? అన్నీ నన్ను శాపాల్లా వెంటాడతాయని .ఎందుకూహించలేక పోయావ్?"

నారాయణరావు తలమీద మంచు పర్వతం బ్రద్దలైంది. జరగకూడనిది జరిగినట్టు కంపించి పోయాడు.

"ఎన్నో ఏళ్ల తరువాత ... ఎంతోకాలం నీ దగ్గర గడుపుదామని ఎంతో ఆశతో వచ్చాను... అందరూ టూర్‌కి వెడుతున్నా... ఆ పదిహేనురోజులూ — నీ దగ్గరే వుండాలని నీకు సర్‌ప్రైజ్ విజిట్ ఇవ్వాలనీ ... అనుకోకుండా నన్ను చూసిన... నీ భావాలను వూహించుకుంటూ కొండంత ఆశతో వచ్చాను...

నువ్వు లేవు... అడ్రస్‌లేదు. పదిరోజుల దాకా రావని తెలిసింది... ఈ పది రోజులలోనే నాకన్నీ తెలిశాయి నాకన్నీ తెలిశాయి..."

పసిపిల్లలా ఏడుస్తున్న కవితని వోదార్చే అర్హతను పోగొట్టుకున్న నారాయణరావు రెండు చేతులమధ్యా తలను ఆన్చి... శిలలా కూర్చుండిపోయాడు.

నిండా మునిగిన భావంతో—చలించకుండా కూర్చున్న నారాయణరావుని ఒక మృగాన్ని చూసినట్టు చూసింది.

"... ఎటువంటి డబ్బుతో — నన్ను చదివించావో ఏ పాపిష్టి సంపాదనతో — నన్ను పెద్దదాన్ని చేశావో... ఎందరి ఆర్తనాదాలమధ్య నన్ను పచ్చగా చూడాలని కలలుగంటున్నావో... గుర్తుకువచ్చి గుండె పగిలేలా ఏడ్చాను...నాకంటూ మిగిలిన నిన్ను... నిన్ను చూడాలంటేనే...అసహ్యం... కాదు కంపరం. కాదు... కాదు...!"

కసిగా... తన అసహ్యానికి నిర్వచనంలేనట్టు మాటలు వెతుక్కుంటూన్న కవితలో... తన గుండెల్లో ఆడుకున్న చిన్నారి తల్లి..., తన బ్రతుక్కే అర్థాన్నిచ్చే చిన్నారి కవిత... పదే పదే కన్పిస్తుంటే — నారాయణరావు కళ్లు ఆవేదనతో నిండుతున్నాయి.

"అవినీతితో నువ్వు సమకూర్చుకున్న ఈ వస్తువుల్ని నావని అనుకోటానికే అసహ్యం వేసింది. అన్యాయార్జితమైన ఈ పడుపు కూటిని...!"

"బేబీ...!"

నారాయణరావువంక నిర్వేదంతో చూసింది.

"...నన్నెందుకు పెంచావ్? ఇంతదాన్ని ఎందుకు చేశావ్...? కళ్లు తెరవని పసిగుడ్డుని—అనాధాశ్రమంలో చేర్పించినా ఇంతకన్నా శాంతిగా పవిత్రంగా బ్రతికేదాన్ని.— అప్పుడే నన్ను చంపి అడ్డు తొలగించుకున్నా ఈ రోజు ఇటువంటి పరిస్థితి వచ్చి వుండేదే కాదు...!"

"బేబీ...నేనువున్నా... నువ్వు అనాధగా బ్రతకాలని కోరుకోవటం...నా దురదృష్టం నేను లేని టైములో...నువ్వేం చూశావో... ఏం తెల్సుకున్నావో...


యువతరం

షేక్ జాఫర్ మొహిద్దీన్‌కి నాటకాలు చూడటమే గాక అందులో వేషాలు వేయడం, సోషల్ సర్వీసు చేయటం హాబీలని



చెప్పాడు. జానపద పౌరాణిక చిత్రాలను కూడా ఎక్కువగా చూసే యీ శాతవాహన కళాశాల విజయవాడ విద్యార్థి యిటీవల తమ కాలేజీలో దెబ్బతిన్న క్రమశిక్షణ త్వరలో మామూలు దశకు రావాలన్న ఆవేదన వ్యక్తం చేశాడు.

"సినిమా తారల" ని చూడాలంటే సరదా. ఆ మధ్య వాళ్ల కాలేజీ విద్యార్థులు టికెట్ చెకింగ్ అనే స్వచ్ఛంద సేవా కార్యక్రమంలో రైల్వేస్టేషన్‌లో వుండగా కృష్ణ, విజయనిర్మల, జయప్రదలని చూశాడు. ఇంట్లో సోదరులతోను, ఫ్రెండ్సుతోను పేకాడుతాడట. "క్రీడలకు నాకూ ఆమడ దూరం. నాకు తెలిసిన నాకు వచ్చిన ఆటలను హైస్కూలులోనే మరిచిపోయాను" అన్నాడు. మంత్రులను చూడాలన్న ఉబలాటం వుంది. "నాకు త్రాగాలనిపించలేదింకా, దానికి కారణాలు వున్నా భయమేమో!" నంటున్నాడు యీ విద్యార్థి. రూపాయికి చిల్లర దొరక్కపోతే సిగరెట్‌కొని చిల్లర సంపాదిస్తాడు. బాగా చదువుకుని పైకి వెళ్లాలనే, అట్లా యింటి పరిస్థితులు అవకాశం యివ్వకపోతే ఏదైనా ఉద్యోగంచేసి కుటుంబాన్ని ఆదుకోవాలని మొహిద్దీన్ వుద్దేశం. శ్రీమతి ఇందిరాగాంధీ ఒక జీనియస్ అని యిటీవలే వోటు హక్కు సంపాదించిన యీ బి.ఏ. విద్యార్థి నమ్మకం.



ఎం.ఎస్.శ్రీరాము
సూర్య చిత్ర కంబైన్స్
మంచిరోజు
దర్శకుడు-సంగీత దర్శకుడు
ఎం.ఎస్.శ్రీరామ్
నిర్మాతలు
ఎం. సత్యవతీ దేవి
బి.రామకోటేశ్వరరావు
సహ నిర్మాతలు
కె.వెంకటరత్నం-కె.అరుణ
ఆంధ్రా
సువర్ణా ఫిలింస్

కొనుక్కోలేనిది

జరిగిందీ...చూసిందీ... మర్చిపోతల్లీ ... మిగిలిందల్లా నాకు నువ్వు...నీకు నేనూ... నువ్వుండగలిగినా...నువ్వు లేకుండా నేనుండలేను...ఇంతకన్నా నేను చెప్పలేను...!''

నారాయణరావు కళ్లు వర్షిస్తుంటే విచిత్రంగా చూసింది కవిత.

''ఎంత తేలిగ్గా చెప్పావు...! అంతా మర్చిపోనా...మర్చిపోయి నీ కూతురుగానే—ఇక్కడ వుండనా...వుండి...నీ చేతులమీదుగా పెళ్లి చేసుకుని... పవిత్రమైన గృహిణిగా వెళ్లిపోనా...?''

నిర్వేదంగా నవ్వుతున్న కవితని మతి లేనట్టు చూశాడు నారాయణరావు.

''అప్పుడు నీలో మార్పు వస్తుందా...? నా బాధ్యతను వదిలించుకున్న—నీ చేతిలో... ఎంతమంది పతితలుగా మారబోతారు...? ఎంతమంది పవిత్ర శీలాన్ని బలివ్వబోతారు..? ఎంతమంది కన్నీటితో నాకు కానుకలు పంపిస్తావు...? ఎంతమంది శాపనార్థాలలో నాకు సమాధులు కడతావు...?''

నిర్జీవంతో నిలచిపోయిన నారాయణరావుని తెగింపుతో చూసింది.

''అందుకే...నువ్వు వెళ్లమన్న సంధ్య—ఏడుస్తూ నా దగ్గరకు వస్తే... వెళ్లనవసరం లేదని నేనే తనని ఇంటికి పంపించాను...''

''బేబీ...!''

రక్తప్రసారం ఒక్కసారి ఆగినట్లైంది.

''అవును. శీలం విలువ నీకు తెలియక పోవచ్చు. తెల్సినా మాస్టారంత బాధపడతారని నీ వూహించలేదు. నే నుండి సంధ్యని ఒక కిరాతకుడికి నీ స్వలాభం కోసం అర్పించే దౌర్భాగ్యురాలిని కాను. మాస్టారికి డబ్బు లేక పోవచ్చు...అతి సామాన్యుడే కావచ్చు ... మీ దృష్టిలో పరిస్థితులవల్ల పిల్లలమీద ఆధార పడివున్నా ... శీలం — ఆత్మాభిమానం వాళ్ల కెప్పుడూ...ఏ లోటూ చెయ్యదు.

సంధ్యని ఆ కంట్రాక్టరికి లొంగిపొమ్మన్నావు ... లేదంటే ఉద్యోగం తీసేస్తానని బెదిరించావు...ఎంత కిరాతకుడివి నువ్వు ... సంధ్యలో నేను కనిపించలేదా ? నన్ను కన్న తండ్రిలా చూసిన మాస్టారు గుర్తుకు రాలేదా...?

తరువాత సంధ్యేమైపోతుందనుకున్నావ్? ఆమెమీద ఆధారపడి బ్రతుక్కుతున్న కుటుంబం ఏమైపోతుంది ?

నీలాగే తన కూతురి భవిష్యత్ మీద ఆశలు పెంచుకున్న మాస్టారు ఏమైపోతారు?

ఏమీ అవకూడదు. పవిత్రత పదికాలాలు బ్రతకాలి. మనిషిలో మంచితనం చావకూడదు. చనిపోయిన మంచిని తిరిగి బ్రతికించాలి,

అందుకే ...అందుకనే నువ్వు చేసిన పాపాలకు శిక్షగా...ప్రాయశ్చిత్తంగా...ఆ కంట్రాక్టర్ దగ్గరకి నేను...నేనే వెళ్లాను...!''

''అమ్మా... బేబీ—!'' ఏది వినకూడదనుకుంటున్నానో...అదే నిజమై...భయంకరంగా ...వికటాట్టహాసం చేస్తుంటే...

దాదాపు పిచ్చివాడైపోయాడు.

''ఏమిటి ??? నువ్వుకూడా— బాధపడుతున్నావా ? ఈ చేతుల మీదుగా ఎంతో మంది శీలాలను నాశనం చేసిన నువ్వు — నాశనమైపోయిన నీ కూతురు శీలం కోసం బాధపడుతున్నావా ?''

తను చేసిన పాపం తన కూతురు రూపంలో తనని ప్రశ్నిస్తోంది.

తన దారుణానికి బలైపోయిన ఎంతో మంది అమాయకుల ఆర్తనాదాలు — కవిత గొంతులో పోటీలు పడుతున్నాయి...

తన రాక్షసత్వం...తననేం చేసినా ఫరవాలేదు...అదే శాపమై అభం శుభం తెలియని తన కవితని... తన తల్లిని...'' తండ్రివంకే నిశితంగా చూస్తున్నకవితనిర్లిప్తంగానవ్వింది.

''నువ్వు బాధపడుతున్నా ... నాకెంతో సంతోషంగా వుంది. ఎందుకో తెలుసా ... నాకోసం నువ్వు పడుతున్న బాధ నా భవిష్యత్‌కోసం నువ్వు అనుభవిస్తున్న నరక యాతన. నీకోసం బలైపోయిన వాళ్లపరంగా ఆలోచించైనా నీలో మార్పు వస్తుందేమోనన్న ఆశతో ఇకముందైనా ఎటువంటి ఘోరాలు జరగవన్న తృప్తితో నాకు వాకెంతో సంతోషంగా వుంది...''

పిచ్చిదానిలా నవ్వుతున్న కవిత కన్నీళ్ళు... నారాయణరావు గుండెల్లో మండే దావానలంపై ఆజ్యంలా కురుస్తున్నాయి.

''తల్లీ...!''

కవితను సమీపించబోయి — అర్హత పోగొట్టుకున్నట్టు ఆగిపోయాడు.

(32వ పేజీ చూడండి)

కొలుపు

మంత్రి వెంకట రమణారావు

(గత సంచిక తరువాయి)

నూకరాజు, అర్థమయినట్టు తల తాటించేడు, చిన్నచేపని పెద్దచేప మింగడం, పులిపిల్లని పులే తినడం ఈనాటి సంగతి కాదు. యుగ యుగాల నించీ వస్తోందని అతడికి తెలుసు చిన్నవాడిని పెద్దవాడు ఏదో ఒక నెపంతో కాజేయటం జరుగుతోంది. వరాలన్న నెపంతో, కైక, రాముడ్ని అడవులకి తరిమింది కొడుక్కి రాజ్యం కట్టపెడదామని ధర్మ ప్రాణాపాయాన్ని కూడా లెక్కచెయ్యలేదు జూదం ఒన్న నెపంతో బోల్తా కొట్టించి అన్నలని అడవులకి పంపేడు రాజ్య కాంక్షతో రారాజు ధర్మప్రకారం నడుస్తానన్నవాడిని, ధర్మం అంటే భయం లేనివాడు బాధిస్తూనే ఉన్నాడు ధర్మపరులు ఎక్కువే అయినా, ధర్మానికి కట్టుబడి, చిన్న వర్గపువారి అత్యాచారాలకి తలొగ్గుతున్నారు ఈ లోపాన్ని సరిదిద్దే శక్తి తన ఒక్కడిదగ్గరా లేదు ఈ రాజయ్య భూమి రాజయ్య కిప్పించే శక్తి తన దగ్గర లేదు రాజయ్య భూమిని కాజేసే శక్తి, కరణం రికార్డుకీ, తిమ్మన్న సాక్ష్యానికీ ఉంది ఆ సాక్ష్యం అబద్ధం అనగలిగే ధైర్యం తనకుందా? ధైర్యమయితే ఉంది కాని కొన్ని నియమాలు, చట్టాలు, ఋజువుల వలలలో ఇరుక్కున్న నిజం, వాటి ఆధారంతోనే బైటకు రావాలి తప్ప తను అన్న మాటలవల్ల రాదు తను రాజయ్య పక్షం పలికినా తిమ్మరాజు కోర్టుకి వెళ్లకమానాడు అక్కడ సాక్షులూ, ఋజువులూ చూపుతాడు రాజయ్యేం చూపుతాడు? తప్పు చేదాం అనుకున్నవాడెప్పుడూ సాక్షుల్నీ, ఋజువులనీ పకడ్‌బందీగా ఉంచుకుంటాడు న్యాయంగా పోయే వాడు మనసునే నమ్ముకుంటాడు కోర్టుకి కావల్సింది మంచి మనస్సు కాదు మంచి సాక్ష్యం!

"సరే! రేపు అక్కడి కొచ్చినప్పుడు నీ సంగతి విచారిస్తాం తిమ్మరాజుతో మాట్లాడతాం!"

"ధర్మ పెబువులు! తమరే రచ్చించాలి!" రాజయ్య కళ్లు ఒత్తుకుని అక్కడనించి పోయేడు

ఈ దృశ్యాన్ని చూసిన సింహాద్రి మనసుని భయం ఆవహించింది ఆ వరండామీద కూర్చున్న పొట్టిమనిషిలో ఇదివరకు తను చూడని శక్తి ఏదో కనిపించసాగింది కత్తులూ, తుపాకులూ లేకుండా మనిషి కింత బలం ఉంటుందా అని ఆశ్చర్యం వేసింది తను చదువుకొని, పెద్ద అయ్యేక దొరలా గవ్వాలి అప్పుడు అయ్య, రాజయ్య ఎవరి కాళ్లమీదా పడక్కర్లేదు "నేను ఇసుకూల్లో సేరిపోతానయ్యా!" అన్నాడు సింహాద్రి

కొడుకు మాటలు విని ఆశ్చర్యపోయేడు రామన్న "యిపుడేలరా సదువు గేపకం ఒచ్చినాది?"

"నే సదువుకొని దొరనాగవుతాను అప్పుడు ఎవ్వుడూ నిన్నేటీ అన్లేడు!"

రామన్న ఉలికిపడ్డాడు యెంత పెద్దాలోచన పిడికి? తన కులంలో చదువుకుంటా నన్నవాడు లేడు స్కూల్లో చేరినా మూడు నాలుగు క్లాసుల్తో సరి పదేళ్లు రాగానే పొలం పనీ, కూలీ నాలీ, కుటుంబంలో అందరూ పని చెయ్యంది దినం గడవదు సింహాద్రిని స్కూల్లో ఎలా వెయ్యడం చిన్న బుగతేమో భూమి ఒదిలి పొమ్మంటున్నాడు "బుగతనీ, భూమినీ నమ్ముకోరా!" అని తాత అనేవాడు కాని బుగతే తన కడుపు కొడదామని చూస్తున్నాడు తాత కేం తెల్సు ప్రెపెంచం సంగతి "దొర కొడుకు దొర, డబ్బున్నోడి కొడుకు డబ్బున్నోడు అవగలడు ఆళ్లు సదువుకోగలరు నాలాటి సదువులేని, డబ్బు లేనోడి బొట్టెడు ఏటవగల్డు? తాతా, అయ్యా జేసినట్టే, బుగతల కింద కంబారిగిరీ సేద్దామన్నా అదీ కాకుండా ఉంది పండించిందాన్లో మూడొంతులు బుగతొట్టక పోతాడు ఇంక మిగిలిందేపాటి? అదమ్మితే ఏపాటొస్తాది? ఉంటే తినడం, నేపోతే పస్తుండడం" అనుకున్నాడు రామన్న

ఒక రోజు గుడిదగ్గర హరికథ అవుతూఉంటే రామన్న విన్నాడు దూరంగా నిల్చొని దగ్గరికి వెళ్లడానికి వీలులేదు తన గాలి తగుల్తే దొరలూ, బుగతలూ కూకలేస్తారు గుడిలో దేవుడెట్టా గుంటడో యెప్పుడూ వాడు చూడలేదు దేవుడు మనసులోనే ఉంటాడ్రా అని తాతనేవాడు "అందుకే నీ పేరు రామన్నని ఎట్టినాము!" హరిదాసు, మెడలో దండలతో దేవుడిలా అగుపడ్డాడు రామాయణం రాసిన వాల్మీకి గురించి చెప్పేడు వాల్మీకి తన కులంవోడేనంట. జంతువుల్ని సంపేవోడు అటువొంటోడు తపస్సు జేసి, మునయిపోయి, రామాయణం రాసినాడంట

పుట్టడం యే కులమైతేనేం, మనసుబట్టి కులం మారిపోతాదంట యిస్వామిత్రుడు తపస్సు జేసి బేమ్మడయిపోనాడంట "త్రేతాయుగంలో ఎప్పుడో చేసే పనులబట్టి కులం ఏర్పడింది చదువుకుని మంచి పనులు చేసినవాడు బ్రాహ్మడు చదువుకున్నా, బ్రాహ్మడై పుట్టినా, చెడ్డపనులు చేసినవాడు బ్రాహ్మడు కాడు." అంటూ హరిదాసు చెప్తే ఎంతో ధైర్యమొచ్చింది రామన్నకి

> **జరిగిన కథ 2:** తాత తండ్రుల కాలం నుంచి తన పొలం సాగుచేస్తున్న రామన్నను పొలం విడిచిపెట్టమంటాడు బుగత బుగత ఫిర్యాదుపై తాసిల్దారు నుంచి పిలుపు రాగా కొడుకు సింహాద్రితో వెళతాడు రామన్న తమ కులంవాళ్లని అందరూ ఎందుకిలా చిన్నచూపు చూస్తారో అర్థం చేసుకోలేకపోతుంది సింహాద్రి చిన్న వయసు అధికారం వున్నంతవరకే తనకీ, తన మాటకీ విలువనే నగ్నసత్యం గ్రహించిన తహసిల్దారు నూకరాజు ముందు తను ఆ తర్వాతే మిగిలినవారు అనే సూత్రం పాటిస్తుంటాడు

కాని కథ అయిపోయేక తనకే ఆశా కనిపించ లేదు తన కొడుకు చదువుకొని దొరయినా, కులం ముద్ర పోతదా? పెద్దకులంవోడు ఎన్ని తప్పులు జేసినా ఆడి కులం ఆడికి పోతదా? ఆడి మరియాద ఆడికుండనే ఉంటది బుగతల్లాటి దొరలు వొంద లేసి ఎకరాల భూములు కొనేసి, తాతల దగ్గర కాడ్నించి తన కులంవోళ్లసేత కంబారిగిరీ సేయించి మారాజుల్లా ఉంటే, "భూమి దొరలక్కాపోతే. నీ కుంటదా?" అని అందరూ పదం పాడతారు బుగతమ్మని, బుగత బాధలెట్టి సంపేసినా యెపుడూ ఏటీ అన్లేదు ఆ బాబు రెండో పెళ్లి జేసుకుంటే సూద్దాని కందరూ ఎళ్లి 'మాబాగా జేసినావ్' అని మెచ్చుకున్నారు సచ్చిపోయిన బుగతమ్మ గురించెవ డేడిసినాడు? సింహాద్రిగాడు సదువులు సదివి దొరైనా, అందరూ ఆడ్ని జూసి జడవొచ్చునుగాని, ఆడ్ని కులంలో తక్కువోడిలాగే జూత్తారు ఆడికే దొరా, ఆడి బొట్టెనిచ్చి పెళ్లి జరిపిస్తడా? ఆడి యింట్లోని దేవుడింట్లోకి రానిస్తడా? అంతెందుకు? బ్రాకోళ్లు తవ్వించిన నూతికాడ నీల్లు తన బారియని తోడుకోనివ్వరు కంపు సెరువు నీరే తనకి దిక్కు యిప్పుడు మాటలు సెప్పగానే కులం ఏరైపోతే, సదివీగానే కులం మారిపోతే, తన బతుకిట్టా ఉండేదా? పంతులు తన బొట్టెడ్ని ఆడి ఇస్కూలులో సేర్చుకోడేల? ఈ ప్రశ్నలన్నీ రామన్న మనస్సులో తల ఎత్తేవి మళ్లా అలలు దించుకొనేవి, జవాబులు దొరకక!

3

వరండామీదా, క్రిందా జనం తగ్గినట్టే తగ్గి మళ్లా ఎక్కువవుతూనే ఉన్నారు

రాత్రికి ఉండేదీ లేనిదీ నూకరాజు తేల్చి చెప్పలేదు అందరినీ అతను సస్పెన్సులో పెట్టేడు సస్పెన్సేపోతే అందరూ పుస్తకం మూసేస్తారు ఆఖరికి అతడి దృష్టి ఓబులయ్యమీద పడింది ఒక కాగితం తిరగవేస్తూ "ఇదుగో! ఇది మీ కాగితంలానే ఉందే? మీ వ్యవహారం కాస్త చెవిని వెయ్యండి!" క్రీగంట కాగితాన్ని చూసి, అదే చూపుని ఓబులయ్య మీదికి విసిరేరు

ఆ చూపుకి జవాబుగా ఓబులయ్య చిరునవ్వు నవ్వేడు దాని భావం నూకరాజుకి తెలుసు పెద్దల చిరునవ్వులకీ, నవ్వులకీ వేరు వేరు అర్థాలున్నాయి పకపకా నవ్వులే ఎన్నో అర్థాలున్నాయి సందర్భాను సారంగా ఆ నవ్వుల సద్దులో బాకు తీసిన కదలిక, పొడిచిన శబ్దం, పొడవబడినవాడి కేక వినిపించవు ఒకొక్కసారి పెద్దవాడి నవ్వుకి ప్రతిధ్వని మాత్రమే, అంత పెద్ద—కాని వాడి నవ్వు "చూడు నీకెలా కాకా పడుతున్నానో, ఇందుకు నువ్వు మరి ఏం ఇస్తావో?" చిరునవ్వు నవ్వుతూ కళ్లు ముడుస్తే ఒక అర్థం ముడవకపోతే మరొక అర్థం ఈ అర్థాలన్నీ దొరలయినవారి నిఘంటువులలో ఉన్నాయి వారికా అర్థాలు కొట్టిన పిండి అక్కడ కుర్చీలలో కూర్చున్నవారందరూ ఆ హావభావాలలో, అర్థగుంభిత హాసాలలో ఆరితేరిన నిపుణులు బతికున్నవాడిని పొడవకుండానే చంపగలనేర్పు, చచ్చినవాడ్ని బతికించే శక్తీ ఆ నవ్వులకుంది

నిఘంటువులో వెతికితే ఓబులయ్య ఈ సందర్భంలో నవ్విన చిరునవ్వుయొక్క అర్థం ఇది... "ఆఁ... మీకు తెలీని వ్యవహారమా నాది ? ఏదో సరదా కదుపుతున్నారు కాని ! నా కేసు క్షుణ్ణంగా పరిశీలించడం, మీ మనస్సులో నాకు అనుకూలంగా ఆర్డర్లు వెయ్యడం అయిపోయినట్టు నాకు తెలీదను కున్నారా? నన్ను సస్పెన్స్‌లో పెడదామని మీ ఊహ! తమకి అందవలసినవన్నీ ఇంకా అందలేదని రిమైండరా ఇది ? రాత్రికుంటే నూతన నటిని పరిచయం చేస్తాను. చాలా మంచి ఫిగరు !"

"మీనోటంట చెప్తే వినాలని ఉంది !" ఆ మాట అంటూ చింతచెట్టుక్రింద నిలబడ్డ రామన్న కేసీ, సింహాద్రికేసీ సాలోచనగా కళ్లలో సానుభూతి నింపి దొరగారు చూసేసరికి, ఓబులయ్య ఆ చూపుని వెంబడించి "ఔరా !" అనుకొని నోరు విప్పేడు "మీకు తెలీనిదేముంది ? నా అర్జీలో అంతా రాసేను. ఆర్. ఐ. గారి రికమండేషను కూడా ఉంది" అంటూ వజ్రపురాళ్ల ఉంగరాలు మెరిసేలా చెయ్యి గాలిలో ఊపేడు, ఆ మెరుపుచూసి తగ్గుతాడని

కాని తగ్గలేదు తాసిల్దారు. "ఆర్. ఐ. రాసిన దాన్నిబట్టి ఈ రామన్నా, వాడి తండ్రీ, వాడి తాతా అందరూ మీ భూముల్ని సాగుచేసుకుంటూ వచ్చేరని తేలుతోంది." ఆర్ ఐ రాసినదాన్ని మెలికలు తిప్పేడు నూకరాజు

ఓబులయ్య ఉలికిపడ్డాడు. హా మ్మ య్య ! ఇదేమిటీ సరసం? ప్రమాదించేలా ఉందే వ్యవహారం? ఇలా జరగొచ్చనీ, పొట్టి ముండాకొడుకుని నమ్మ లేమనీ, తన దగ్గరి బంధువైన అహోబలరావుచేత చెప్పనూ చెప్పించేడే ? 'అహ ! ఎంత బలం !' అని ముక్కుమీద వేలువేసుకుంటారు లోకులు కాకులలా కూస్తూ అతడి గుణగణాలు. క్రిమినల్ లాలో అతడి పేరు ముందు చెప్పేకే తక్కినవాళ్ల వస్తారు జిల్లా జడ్జి పోస్టు ఇస్తామండీ అంటే "నో ! థాంక్స్!" అనగలిగిన బలసాలి కలక్టర్ మొదలు, చిన్న తరహా బ్లాకాఫీసరు వరకు అతడి చెలిమి లేనిదీ మనజాలరు తెల్లదొరల కాలంలో వారితో స్కాచ్ సేవించేడు నల్లదొరల కాలంలో వీరితో ఏబ్రేండన్నా కాదనడు వారితో బాల్‌రూమ్ డాన్సులు చేసేరోజులు పోతే వీరితో దేశవాళీ రాక్ ఎండ్ రోల్ చెయ్యడం నేర్చు కున్నాడు దొరల కాలంలో విశాఖలో ఉండేవాడు ఇప్పుడు 'చికకూల్'లో ఒక భవనంకూడా కట్టి అప్ప డప్పుడూ వచ్చిపోతూ ఉంటాడు "సింహం జూలు పట్టుకొని ఈ పందుజాత్తు వెధవ ఆటలాడుదామని చూస్తున్నాడే ?"

విలాసంగా నవ్వేడు ఓబులయ్య "ఆర్ ఐ రాసినదాన్లో అబద్ధం ఏమీలేదు." అని ఊరుకున్నాడు ముందే బలమంతా ప్రదర్శించకూడదు ఎదుటివాడ్ని పడతొయ్యాలంటే కొన్నిపాయింట్లు ఒప్పేసుకొని, వాడు గెలిచేస్తాం మరి బాధలేదు అని ధీమాగా ఉండి ఒక్కకునుకు తీస్తున్నప్పుడు, కాళ్లుపట్టుక లాగిపారెయ్యాలి వెనకనే ఉన్న గోతిలోకి

"మీ భూమినుంచి సదరు రామన్నని ఎవిక్టు చేయించదలచుకున్నారా ?"

"ఔను ."

"చేయించండి. .నాకెందుకు అర్జీ పెట్టేరు?"

కొలువు

చిరునవ్వు నవ్వుతూ నూకరాజు ఓబులయ్యని చూసేడు. సెలవు మంజూరు అవడంకోసం రోగం లేకపోయినా, ఉందని డాక్టర్ సర్టిఫికేట్ ఇస్తే సెలవు మంజూరవుతుంది. "వాడు మంచివాడని నాకు తెలుసు" అని ఒక అధికారి రాసి ఇస్తే ఎటువంటివాడన్నా మంచివాడే ఔతున్నాడు కాగితం మ్మీద. అలాగే "వీడు దొంగ వీడు హంతకుడు," అంటే చెల్లదు దానికి కోర్టువారి తీర్పు ఉండాలి. ఎలకకి తొండ, తొండకి ఊసరవిల్లీ, సాక్ష్యం ఉంటే కాని ఏదీ నిరూపించబడదు. ఈ ఓబులయ్య ఎలకా, తొండలని సాక్ష్యం తేవడమే కాకుండా అవి చెప్పినవి నిజం అని తనచేత రాయించి, అతడు చెయ్యబోయే పనులకి న్యాయం, ధర్మం అనే బురఖాలు తొడుగు దామని చూస్తున్నాడు.

"తాత ముత్తాతల కాలంనించీ సాగుచేస్తున్న భూమిమీద వాడికి హక్కులేదు ఫుట్‌బాల్‌లా ఒక్క తాపు తన్ని గెంటేవచ్చు" అని ఓబులయ్య ధర్మశాస్త్రం వల్లిస్తే తను, "ఓబులయ్య అన్నదే నిజం . బంతికి కన్నం పెట్టి గాలికూడా వదిలీ వచ్చు" అంటూ కాగితంమీద సంతకం చేస్తే, సంకలు గుద్దుకుంటూ పరుగెడతాడు ఓబులయ్య "నేనేం చెయ్యలేదు అంతా ఆ తాసిల్దారుగాడి పనే" అంటూ దున్ని పండిస్తున్నవాడిని గెంటు తాడు ఈ సంగతులేవీ నూకరాజుకి కొత్తవి కావు

ఇష్టం ఉన్నా లేకపోయినా, ఇటువంటి వ్యవహారా లలో ఉద్యోగరీత్యా తను ఏదో ఒక పాత్ర నిర్వహించ వల్సి వస్తోంది. ఒకప్పుడు హీరో, ఒకప్పుడు విలన్. ఒకప్పుడు జోకర్ పాత్రలు ! తను కానప్పుడు మరొకడు ఈ ఉద్యోగం నిర్వహించి జరిగిన న్యాయానికి కాని అన్యాయానికి కాని ఒక దీప వెలిగిస్తూనే ఉంటాడు.

"వాడు భూమిని వదలడంలేదు. "

"ఎందువల్లట?" ఓబులయ్య తెచ్చిన సిగరెట్ టిన్‌లోంచి ఒక సిగరెట్ తీసి వెలిగించేడు నూకరాజు. ఒక టిన్ను తెచ్చి తన ముందుంచేడు ఇతగాడు. మతాబాలలా పైవాడి సిగరెట్లు కాల్చడం అవినీతేం కాదు... ఈ సిగరెట్లు మరొకడు కాల్చి రోగాలు తెచ్చుకోకుండా సాయపడుతున్నాడు తను


"మామూళ్లు పాటే . వాడి తాతల కాలం నించీ.. " నిర్లక్ష్యంగా అన్నాడు ఓబులయ్య.

"భూమిమీద వాడికి హక్కు ఉందని అంటు న్నాడా ?"

"ఎలా అంటాడు ?" కోపంగా అడిగేడు ఓబులయ్య

"ఏం ? ఎందుకనలేడుట ?"

"వాడు కౌలుకు తీసుకున్న రైతు కాదు. మా కింద వెట్టిచాకిరీ చేసే మనిషి. వాడి తాతలు కూడా వెట్టి మనుష్యులే కంబారులు. నేను వెళ్లి భూమిని దున్ననుకదా ? కూలివాళ్లని పెట్టు కున్నట్టు వీళ్లని పెట్టుకున్నాను !"



"మీ రెందుకు దున్నరుట భూమిని ?"

"మీ కారు నడపడానికి డ్రయివరుని పెట్టుకుంటే వాడికి కారుమీద హక్కులు సంక్రమిస్తాయా ?"

"నడిపే హక్కులు సంక్రమిస్తాయి!" మరో చిరునవ్వు, నూకరాజు పెదవులనుండి.

"అంటే మీరన్నదేమిటి ?"

"మీరు నడపనంతకాలం వాడు డ్రయివర్‌గా ఉండొచ్చు"

"నా కిష్టం లేనప్పుడు వాడిని తీసేలేనా ?"

"వాడు చట్టవిరుద్ధంగా ప్రవర్తిస్తే తప్ప ఎలా తీసేస్తారు ? మీ కారుని బాగా నడిపి, 'మెయింటేన్' చేస్తున్నంత కాలం వాడికి నడిపే హక్కు ఉంటుంది.."

"అద్దెకున్నవాడు ఇల్లు తనదే అన్నట్టుంది !" ఓబులయ్య అన్నాడు

"భూమిని రామన్నకి అద్దెకిచ్చేరా ? అలా అయితే వాడికి మరీ ఎక్కువ హక్కులుంటాయి!" నూకరాజన్నాడు.

"నా భూమిమీది కూలీని నేను మాన్పించలేనా?" కోపంగా అరిచినతనవి చేసేడు తాసీల్దారు ధోరణి అంతుపట్టలేదు రాత్రికి షో ఏర్పాటు చేస్తున్నట్టు హింటిచ్చేడు తను ఇతగాడి పెళ్లాం ఇతడి అధికారి దగ్గరకు రానివ్వదు. అందుకే పొట్టివాడికి చిరుతిళ్లే గతి నీలవేణి ఇంట్లో దొరకని సౌఖ్యమేం ఉంది ?

"ఇప్పుడు రామన్నని తప్పించవల్సిన జరూరేమిటి ?" నూకరాజు ఓపిగ్గా అడిగేడు

ఈ ఐదెకరాల భూమినీ తోటగా మార్చుకుంటాను తనకమ్మమని కుమ్మూరు పెద్దకాపు, బసవరాజు అడిగేడు బసవరాజు మామిడితోటకి ఈ భూమి ఆనుకొని ఉంది ఎకరానికి, ఉన్న రేటుకన్న వెయ్యి ఎక్కువిస్తానంటున్నాడు కాని ఒక షరతు. దానిని కాళీ చేయించి, దానిమీద దున్నుకొనే హక్కులు ఎవరికీ లేవని తాసిల్దారు సంతకంతో ఒక కాగితం తనకిమ్మన్నాడు రామన్న కులం, వాడికి కొన్ని రక్షణ లిచ్చింది రేపు వాడు ఏదో ఒక పార్టీ మద్దతుతో లిటిగేషన్ పెడితే ఆ భూమి తోటగా మారదని పెద్దకాపు భయం రామన్నకి నయానా, భయానా చెప్పి చూసేడు కాని వాడు ఏడవడం తప్ప కాళీ చేస్తానని అనలేదు "భూమి అమ్మోరి"

క్షణం ఆలోచించి, - "వెంకన్నా! రామన్నని కేకవెయ్యి." అని చెప్పేడు నూకరాజు

వెంకన్న కేకపెట్టేడు. "రా వన్నా!" "రా...వ. న్నా!"

కళ్లూ చెవులూ ఒకటే చేసుక గమనిస్తున్న రామన్న, సింహాద్రిని తోడ్కుకొని ముందుకు పరుగు తీసేడు వరండా దగ్గరకు చేరుకోగానే రెండు చేతులూ మీదికెత్తి నమస్కరిస్తూ ! "మా పెబో! యీ బీదోడ్ని తమరే కాపాడాల! పిల్లలోడ్ని మాపెబో! బూమే నా అయ్యా, అమ్మా! . యీ కరువు రోజుల్లో బూమినొగ్గి యాడకిపోతాను మాపెబో!" ఆ మాటలంటూ, బలబలా ఏడుస్తూ, నేలమీద సాష్టాంగపడ్డాడు.

క్రిందనిపడ్డ రామన్నని చూసి భయపడ్డాడు సింహాద్రి. అయ్యేమిటిలా చిన్నపిల్లాడిలా ఏడుస్తున్నాడు ? అంత ఎత్తున్న, ఏనుగంత బలమున్న తండ్రి, మరొక మనిషి కాళ్లమీద పడి ఏడవడం సిగ్గనిపించింది వాడికి, సింహాద్రి తండ్రిని అనుకరించలేదు. నిరారుగా నిల్చున్నాడు తన తండ్రి గౌరవాన్ని నిలబెట్టదలచుకొని

నూకరాజుకి రామన్న ఏడుపు ఆశ్చర్యం కలిగించలేదు రామన్న లాటివాళ్ల ఏడుపులు విని విని చెవులు దిమ్మలుకట్టేయి ఏడవగానే సమస్యలు తీరిపోతే ఈ ప్రపంచం స్వర్గమే ఔను. మనిషి ఏడుస్తూనే పుట్టి, ఆ ఏడుపు అలా కంటిన్యూ చేసుకుంటూ వెళ్లి ఏడుస్తూనే చస్తాడు. ఏడుపు తప్ప మనిషికేముంది ?

తన కెన్నెన్నో ఏడుపులుండేవి .. ఇప్పుడూ ఉన్నాయి తన మీంచిదాట్లువేసి ఎందరో జూనియర్లు మీద మెట్లమీదికి వెళ్లిపోయేరు తను ఎందరిదగ్గర ఏడ్చినా ఎవడు విన్నాడు? ఈ రామన్న కనీసం పెడబొబ్బలు పెట్టి ప్రేక్షకుల సానుభూతిని సంపాదిస్తున్నాడు తను కాగితంమీదే ఏడవవల్సివచ్చింది కాగితంమీది ఏడుపుకి కన్నీళ్లుండవు, గొంతు ఉండదు అది ఆఫీసు గొడవ ఇంక భార్యతో గొడవ ?

పన్నగమణికీ తనకీ ఎప్పుడూ పడలేదు గుమాస్తాగా ఉన్నప్పుడు ఆమె తనని పెళ్లిచేసుకుంది అది ఆమె దౌర్భాగ్యం అనుకుంది ఆమె తండ్రి తనమీది ఆఫీసరు మరొక 'ఆఫీసరు అల్లుడి'కోసం వెతికివేసారి నిరాశ పొందేడు. ఆ రోజులలో ఆఫీసరు పోస్టులేవీ ? రిటైరవడానికి అతడికింకా ఏడాదే కాలం వుండేది. అప్పుడతడి కరుణాదృష్టి తన క్రింద నున్న గుమాస్తా నూకరాజుమీద పడింది కుర్రాడు పొట్టిగా వుంటేనేంగాక, గుమాస్తా అయితేనేం గాక, తొండముదిరి ఊసరవెల్లి అయినట్టు, యీ పొట్టివాడే టెస్టులు పేసై ఆఫీసరవొచ్చు వటు డింతింతై, అంతంతయి ఆకాశాన్ని అంటుకోవచ్చు

తండ్రి బలవంతమ్మీదే తనని చేసుకుంది పన్నగమణి ఆ పన్నగమ్మీదిమణి తనకెపుడూ దొరకలేదు. పన్నగం కస్సుబుస్సు మనేది. బూరా ఎంత ఊదినా అది నాట్యం చెయ్యలేదు. ఆమె ఆమె యొక్క జీవితం నాశనమైనట్టే అనుకుంది. ఆమె కోరికలని తీర్చే డబ్బు తనదగ్గర వుండేది కాదు తనని గుమాస్తాగానే చూస్తూవచ్చింది ఆ రోజులలో . పెళ్లయి ఒక ఏడాది గడిచింది అపుడు పుట్టింటికి రాకపోకలు ఆరంభమయేయి తండ్రి రిటైరయి హైదరాబాద్‌లో స్థిరపడ్డాడు అక్కడికిపోయి నెలల తరబడి వుండేది ఆమె నడవడి గురించి ఎన్నో ఆకాశరామన్న ఉత్తరాలు వచ్చేయి తనకి. వాటిని చూపించి అడుగుతే హేళనగా నవ్వేది అబద్ధం అని ఖండించేదికాదు.

ఇంక యీ పరిస్థితి భరించడం కష్టమయింది నూకరాజుకి. ఒకసారి పన్నగమణి పుట్టింటికి వెళ్లి నాలుగు నెలలయినా రాకపోయేసరికి ఆమెమీద 'స్పయింగ్' చెయ్యాలని బుద్ధిపుట్టి హైదరాబాద్ వెళ్లేడు నూకరాజు. మామగారి యింటి వీధిలోనే వున్న ఒక హోటల్‌లో బస చేసేడు ఆ హోటల్ బాల్కనీలో నిల్చుంటే, మామగారి యింటి వరండా కనిపిస్తుంది నిఘా వేసిన సాయంత్రమే పన్నగమణి సంగతి తెలిసిపోయింది కారులో ఒక యువకుడు వచ్చేడు మనిషి జబరుగా వున్నాడు రాజు కూతురులా ముస్తాబయి వాడితో వెళ్లిపోయింది రాత్రి ఏ పదింటికో తిరిగివచ్చింది ఆ మర్నాడూ అదే జరిగింది మూడోరోజు నూకరాజు ఒక టాక్సీని మాట్లాడుకొని ఆ సమయానికి తయారుగా వున్నాడు యధాప్రకారం ఆ కారు రావడం, ఆమె అందులో ఎక్కడం జరిగింది కారు వెనక టాక్సీని పోనిమ్మన్నాడు కారు ఒక సినిమాహాల్ ముందు ఆగింది వాళ్లు దిగేరు. బాల్కనీకి టికెట్ తీసుకొని వెళ్లేరు లోనికి.

నూకరాజూ బాల్కనీకి టిక్కెట్ కొని, సినిమా ఆరంభమయేక వెళ్లి, హాలు చాలా కాళీగా వుండడంవల్ల, వారి వెనకనే కూర్చున్నాడు. వారి సరస సంభాషణ, రాసుకోడాలూ, పూసుకోడాలూ గమనించేడు. చీకట్లో, అతడికేసి తిరిగి చూసి గుర్తుపట్టలేకపోయింది విరామ సమయంలో లేచి, "పన్నగమణిగారూ నమస్కారం!" అన్నాడు చిరునవ్వుతో నూకరాజు ఆమె వెలవెలబోయింది

"మీరా! ఎలా ఒచ్చేరిక్కడికి ?" నీరసంగా అడిగింది

"దివినుండి దిగివచ్చేను నిన్ను చూడాలని బుద్ధిపుట్టి !"

"ఎవడు మణీ యీ పొట్టివాడు ?" కోపంగా అడిగేడు యువకుడు అసూయతో

"నా మొగుడు !" తేరుకున్న పన్నగం బుసలు కొట్టింది.

అతడు వెంటనే ప్లేటు మార్చి "ఓహో! మీరా! గ్లాడ్ టు మీట్ యూ! నన్ను శ్రీధర్ అంటారు నేను మీ మావగారి వేలువిడిచిన మేనల్లుడిని"

"నా భార్య నా వేలువిడిచి, మీ వేలు పట్టుకున్న ప్రియురా లవుతుందా ?" అని అడగబోయి, తమాయించుకొని, "నేను లేనిలోటు కనిపించకుండా చేసేరు నా భార్యకి! కీప్ ఇట్ అప్! ఆవిడింక ఇక్కడే వుంటుంది! గుడ్‌బై !" అని చెప్పి విసురుగా వెళ్లిపోయేడు నూకరాజు. ఆ రాత్రే రైలెక్కి తన వూరు వెళ్లిపోయేడు.

ఆ మర్నాడే పన్నగమణి ఏమీ జరగనట్టు వచ్చేసింది వస్తూనే పడగవిప్పి పాడవసాగింది విషమంతాకక్కి ఆఖరికంది "నామీద సి. ఐ. డీ పనిచేసే అవసరం మీకేమొచ్చె ? అంతటితో ఊరుకున్నారా? ఒక తగు మనిషిని అందరిముందూ అవమానించేరు మీలాటివాళ్లని పాతికమంది కొనగలడు నాబావ"

"అయితే వాడినే పెళ్లాడలేకపోయేవ్ ?"

"గుమాస్తా పెళ్లాం అవమని నానొసట రాసుంటే మరోలా ఎలా అవుతుంది ?"

"మించిపోయిందిలేదు తిరిగివెళ్లు! మరి యీ ఇంటి గడప తొక్కకు !"

[ఇంకా వుంది]

కళ్యాణ విఘ్నుడియి

సత్యవతీమూర్తి



అద్దంముందు నిలబడి అటూ ఇటూ తిరుగుతూ తనని తాను చూసుకుంది శాంత. చెవులకి పెట్టుకున్న దుద్దులు 'డ్రస్'తో మ్యాచ్ కాలేదనిపించి వాటిని మార్చేసింది. మళ్లా అద్దంలో చూసుకుని సంతృప్తిగా నవ్వుకుని కూనిరాగాలు తీస్తూ బయలుదేరింది.

ఈమధ్య అలంకరణపట్ల తను చూపుతున్న శ్రద్ధ అందరూ గమనిస్తున్నారు. చదువుకునే రోజుల్లో తన అందాన్ని అంతా తెగ పొగిడేవారు. నిజానికి అప్పట్లో తను కావాలని ఏ అలంకరణా చేసుకునేదికాదు. ఇప్పుడు మాత్రం ! ఉద్యోగంలో ప్రవేశించి కాస్త వయసు పెరిగిందన్న మాటేకాని, తన అందం ఏం తగ్గిందని ?

“అమ్మా! నేనలా వెళ్లొస్తా.” వీధి గదిలోంచి కేకేసింది. ప్రక్కింటావిడతో మాట్లాడుతున్న శాంత తల్లి సరస్వతమ్మగారు యిటు తిరిగి, “వెడుతున్నావామ్మా! పెళ్లి అవగానే వచ్చేసెయ్! భోజనాల వరకూ వుంటే చాల ఆలస్యం అవుతుంది” అంది.

హాల్లో పడక్కుర్చీలో పడుకుని పేపరు చదువుతున్న వెంకట్రామయ్యగారు మాత్రం “ఎందు

కమ్మా! శలవు రోజనయినా హాయిగా కూర్చోక ఆ పెళ్ళిళ్ళకీ వాటకీ. ." అటుండగానే,

"ఆఁ! చాల్లెండి! మీరు కూర్చున్నారుగా, హాయిగా!" అని సాగదీస్తూ, "నువ్వెళ్లిరామ్మా! ఆయనెప్పుడూ అంతే!" అంటూ కూతుర్ని పంపించి తను కబుర్లలో పడిందావిడ

శాంత నవ్వుకుంటూ బయటకొచ్చింది.

ఎదురింటి ముందు రిక్షాలోంచి యెవరో దిగుతున్నారు. "అరె! శశిరేఖ వచ్చిందే! ఎంత పెద్దదయింది?" అనుకుంది శాంత

శశిరేఖ తనని చూస్తూనే గబగబా అటు వచ్చేసింది, "బాగున్నారా, శాంతగారూ!" అని పలకరిస్తూ

కుశలప్రశ్న లయ్యాక, "మీరెక్కడికో వెడుతున్నట్లుంది వెళ్లిరండి శలవులంతా యిక్కడే వుంటానుగదా! కావలసినంతసేపు మాట్లాడుకోవచ్చు" అంటూ తనను పిలుస్తున్న బామ్మగారి కేసి చెయ్యి ఊపుతూ వెనక్కి వెళ్లింది

శశిరేఖని చూస్తుంటే శాంతకి చాల సంతోషంగా వుంది "తనంటే ఎంతో ఆపేక్ష ఆ పిల్లకి" అనుకుంది మనసులో. వాళ్ల నాన్నగార్కి హైదరాబాద్‌లో ఉద్యోగం ఇక్కడున్న తన బామ్మగారిని చూట్టానికి తరచూ శశిరేఖ వస్తూంటుంది.

ఆలోచనలన్నీ అటువైపు మళ్లడంతో, ఆరేళ్ల క్రిందటి సంగతులు జ్ఞాపకానికి రాసాగాయి శాంతకి.

ఆ ఏడు వేసవి శలవల్లో శశిరేఖ, వాళ్ళ అన్న రవి వచ్చారు వాళ్ల బామ్మగారింటికి. మాటల్లో, రవి బియ్యేస్సీ ఆఖరి సంవత్సరం చదువుతున్నాడని చెప్పింది శశి శాంత ఆ ఏడే బియ్యే మొదటి సంవత్సరం చదివింది శశిరేఖ వాళ్ళ అన్నకంటే అయిదారు సంవత్సరాలు చిన్నది

ఒకరోజు శాంత తన స్నేహితురాలింటికి వెళ్లి వస్తుంటే రోడ్డుమీద ఆ అబ్బాయి కనిపించాడు. 'ఇతనిక్క డెందుకున్నాడా' అని మనసులో అనుకుని, తన మానాన తను నడుస్తోంది.

కొద్దిసేపటికి వెనకనుండి, "ఏమండీ!" అని పిలుపు వినిపించి తిరిగి చూసింది అతను తన వెనకనే వస్తున్నాడు ఇద్దరూ ఆగిపోయారు

"నా పేరు రవి శశిరేఖ నా చెల్లెలు"

"అవును తెలుసు. ఏం?" అడిగింది శాంత

కొన్ని సెకన్లపాటు అతనేమీ మాట్లాడలేక పోయాడు ఎందుకో ముఖంనిండా చెమటలు పడుతున్నాయి చెయ్యి, గొంతు వణుకుతుండగా, జేబులోంచి మడతపెట్టిన కాగితం ఒకటి తీసి తన చేతిలోపెట్టి "చదవండి" అంటూ వెళ్లిపోయాడు

అప్పుడు తనకీ ఒణుకు పట్టుకుంది అంతకుముందెప్పుడయినా అల్లరి కుర్రాళ్లు తమ వెంటపడి యేవో వెకిలిచేష్టలు చేయడం శాంతకీ, ఆమె స్నేహితురాళ్లకీ పరిపాటే అయితే ఎవరూ యిలా ఉత్తరం వ్రాసియివ్వడం జరగలేదు ఆ ఉత్తరం యేమిటో ఆమెకి కొంతవరకు తెలుస్తూనేవుంది ఏం చేయాలో తోచక, కొద్దిదూరం నడిచివెళ్లి ఒకచోట ఆగి అది చదవసాగింది.

శాంతా!

నాకంటే చిన్నదానవని యేకవచనంలో సంబోధిస్తున్నాను ఇలా ఉత్తరం వ్రాయడం తగదని నా వివేకం హెచ్చరిస్తున్నా, మనసును కలవరపెడుతున్న ఆశ నాచేత యిలా రాయిస్తోంది ఒక్క మాటలో చెవుతున్నాను – నేను నిన్ను ప్రేమిస్తున్నాను. నీలాంటి యువతి ప్రేమ 'వరం' లాంటిదనీ, ఇంతటి అందం, తెలివిగల యువతిని ఆశించడం నా అర్హతకి మించినదనీ భయపడుతూనే, నా అదృష్టాన్ని పరీక్షకు పెడుతున్నాను ఏ దేవత అయినా కరుణించి, నీ ప్రేమను పొందే అదృష్టం నాకు కలిగిస్తే బహుశా నా అంత అదృష్టవంతుడు మరొకడుండడేమో!

నా ఆశ దురాశ కాదని నువ్వు అనుకుంటే, యీ ఉత్తరం నాకు తిరిగి అందజేయటమే అందుకు గుర్తుగా భావిస్తాను.

నీవాడి ననుకోగోరే,

రవి."

అప్పటికి శాంతకి ప్రేమలు, పెళ్లిళ్లు అంటే ఏ అభిప్రాయమూ లేదు. ఇటువంటి సంఘటనలు కథల్లో చదివేది. భర్త అంటే ఆమె మనసులో ఒక పెద్దమనిషి రూపం గోచరించేది ఆమెకీ ఉత్తరం అందించటం కుర్రతనపు చేష్టగా తోచింది దాన్ని తల్లిదండ్రులకి చూపించాలని మొదట్లో అనుకొంది కాని అందువల్ల ఏం జరుగుతుంది? వాళ్ల పెద్దవాళ్లకు చెప్పి బహుశా 'రవి'ని మందలిస్తారు. తనపట్ల అంతటి 'ఆరాధనా' భావాన్ని కలిగివున్న వ్యక్తిని అలా అవమానించడం అన్యాయంగా తోచిందామెకి. అలాగని అతడు కోరినట్లు ఆ ఉత్తరం అతనికి అందజేయడం అంతకన్నా యిష్టంలేదు. అంతవరకూ ఏ అభిప్రాయమూ లేని వ్యక్తిమీద ఎక్కణ్ణుంచి పుట్టుకొస్తుంది ప్రేమ?

రెండురోజుల తరవాత రవి ఒక్కడే వాళ్ల ఊరు వెళ్లిపోయాడని శశిరేఖ చెప్పింది శాంత మనస్సులో లీలగా కొంచెం బాధ కలిగింది "పాపం ఎంత నిరాశపడ్డాడో!" అనుకొంది అయినా తనేం చేయగలదు? తరవాత ఆ సంగతే మర్చిపోయింది.

"ఇప్పుడేం చేస్తున్నాడో అతను?" అనుకుంది శాంత.

* * *

స్నేహితురాలి పెళ్లినుండి ఇంటి కొచ్చేసరికి మధ్యాహ్నం రెండయింది. "ఏమిటే తల్లీ! ఇంతాలస్యం అయింది?" అంటున్న తల్లి మాటలు వినిపించుకోకుండా మేడమీద కెళ్లిపోయింది శాంత కూతురి మొహం ఎందుకంత చిరాగ్గా వుందో తెలీక తల్లికూడా ఆమె వెనకనే మేడమీద కెళ్లింది

"ఏమ్మా! భోజనం చేశావా? అలా వున్నావేం?" అడిగింది.

"ఏం లేదు" అంటూ ముభావంగా బట్టలు మార్చుకోసాగింది శాంత.

తల్లి మరీ మరీ బుజ్జగించి అడగ్గా

"అసలీ అమ్మలక్కలకి బుద్ధు లెందుకుండవో? ఊళ్ళో అందరి పెళ్లిళ్ల విషయాలూ వాళ్ళకే కావాలి" అంది. ఆ మాటలు ఎవరినో ఉద్దేశించి అన్నా, ఆవిడ ముఖం కొంచెం మ్లానమైంది

నవ్వు తెప్పుకుంటూ, "ఏమ్మా! ఎవరేమన్నారు?" అడిగింది

"ఒకళ్లేమిటి? ప్రతివాళ్లకీ అదే గొడవ. అక్కడికి యేదో పెళ్లికాక మానేసినట్లు . జాలి చూపించడం ఒకటి"

కాస్సేపటికి శాంత చిరాకు తగ్గించుకుని, "అయితే, అమ్మా! ఆ రాజమండ్రివాళ్లతో నాకు ఇరవై రెండేళ్లని చెప్పారా?" అని అడిగింది.

"అవును ఏం?"

"ఎందుకమ్మా అంత అబద్ధాలు చెప్పుకోవలసిన ఖర్మ! శారద మేనత్త రాజమండ్రి నుండి వచ్చింది దాని పెళ్లికి ఆ పెళ్లి వాళ్ళిళ్లు వీళ్ళింటికి దగ్గరేట. నా ఆరాలన్నీ అడిగి, ఆ పెళ్లికొడుక్కి 'వరహీన' మని నన్ను చేసుకోలేదని అందర్లోనూ చెప్పింది అంతేకాదు. నాకు కనీసం ఇరవై ఆరో, ఇరవై యెనిమిదో ఏళ్లుంటాయనీ, ఇరవై రెండని అబద్ధాలు చెప్పారని అందరితోనూ అన్నారట." ఆ మాట లంటుంటే శాంత కళ్లల్లో నీళ్లు చిందాయి

శాంత తల్లి మండిపడుతూ, "వాళ్ళ బ్రతుక్కి వాళ్ళు నిన్ను కాదనడమా? వాడికి ముప్ఫయ్యేళ్ళకి ఎక్కువే వుంటాయి ఎన్నేళ్ళ పిల్ల కావాలట!" అంటూ, తన అక్కస్సు తీర్చుకోసాగింది.

చాల అవమానం జరిగినట్లు బాధపడింది శాంత ఆ పెళ్లికొడుకంటే అభిమానంవల్ల గానీ, ఆ సంబంధం తప్పిపోయినందుకుగానీ కాదు నిజానికి తనకు తగ్గవాడు కాదతను. అయినా తననే వాళ్ళు నిరాకరించే పరిస్థితి ఎందుకేర్పడింది? ఆడపిల్లకీ అనర్హత ఎందుకు?

* * *

ఇంటికొచ్చిన ప్రతివాళ్ళూ తన పెళ్లి గురించి అడిగే ప్రశ్నలు వింటుంటే శాంతకు మునపటిలా వేళాకోళంగా వుండటంలేదీ మధ్య పైగా తెలీని చిరాకూ కోపమూకూడా వస్తున్నాయి

అయిదారేళ్ళ క్రిందటయితే "అసలు నేను పెళ్లే చేసుకో" నని, "నా పెళ్లికి మీకందరికీ తొందరెందు"కని గర్వంగా జవాబులు చెప్పేది తల్లి కూడా తన ధోరణికి మురిసిపోతుండేది

"అదింకా చిన్నపిల్ల పైగా వద్దు మొర్రో అంటుంటే బలవంతంగా ముడేస్తామా ఏమిటి? చేయదలచుకుంటే కావలసినన్ని సంబంధాలు వస్తున్నాయి." అనేది ఆవిడ.


అయితే ఆవిడ అత్తగారు, అంటే శాంత బామ్మగారు మాత్రం బుగ్గలు నొక్కుకుంటూ,

"దానికేం తెలుసు, చిన్నపిల్ల అయినా ఆడపిల్ల పెళ్లి వద్దనక కావాలని అడుగుతుందేమిటి? ఏ వయసుకి తగ్గ ముచ్చట ఆ వయసులో మనం చెయ్యాలిగానీ" అంటూ సణుగుతూండేది

"ఇప్పుడు మీ చిన్నప్పటిలా పెళ్లిళ్లు చేయటల్లేదులెండి అత్తగారూ! అయినా మీ అబ్బాయిగారి నడగండి ఆయనకేమీ పట్టనట్లు కూర్చుంటే నేనేం చేసేది?" అంటూ తప్పంతా 'ఆయన' మీదకి నెట్టేది

సరస్వతమ్మగారూ, వెంకట్రామయ్యగారూ

(30వ పేజీ చూడండి)





[ఏప్రిల్ 28న హైదరాబాద్ ఫిలిమ్ సర్కిల్‌వారు శ్రీమతి సుశీల సినీ జీవిత [illegible]త్సవాన్ని [illegible] భవన్‌లో చేసినప్పుడు రాష్ట్ర గవర్నర్ సుఖాడియా, ముఖ్యమ [illegible]త గాయకుడు రామకృష్ణ, ఎల్లారీశ్వరిగార్లను చివర, శ్రీయుతులు చూడవచ్చును. రెండో బొమ్మలో జయప్రద, జయసుధ, జమున గారలను;

దురాశ దుఃఖముచేటు !

ఎవేవో దురాశలు పెంచుకుని ఎందరో అసురులు తపస్సు చేసి, భగవంతుని దర్శించి, తమ అభీష్టముల విన్నవించి, అనన్య సామాన్యములైన వరములను సంపాదించారు. దూరదృష్టి లేని వారి దురాశ నిష్ప్రయోజనమన్న నిజం వారికి తెలియ లేదు. వరములను సంపాదించారన్న అహంతో విలయతాండవ చేయసాగారు.

ఇలా అర్థంలేని అహంతో అంధుడై, తన వరప్రభావంవల్ల తన ఆత్మీయులనే తనకు దూరం చేసుకున్న ఒక అసురుని కథే వెంకటలక్ష్మీ పిక్చర్స్ వారి "మోహినీ విజయం" చిత్రం.

నేటి అగ్రనటి వాణిశ్రీ అందచందాలు, రాజశ్రీ నాట్య విన్యాసం, కన్నడ సినీ సామ్రాట్ రాజ్‌కుమార్ రసవత్తర నటన సమ్మిళితమైన ఈ చిత్రానికి కోన జగ్గరావు సమర్పకులు. తిరుమలశెట్టి జగ్గరావు నిర్మాత. పి. జె. రామారావు ఎగ్జిక్యూటివ్ నిర్మాత.

రాజశ్రీ మాటలు, పాటలు వ్రాసిన ఈ చిత్రానికి ఎస్. ఎస్. వర్మ దర్శకత్వమును, చలపతి రావు, చాంద్ సంగీత నిర్దేశకత్వమును, నిర్వహిస్తున్నారు.



'మోహినీ విజయం'లో వాణిశ్రీ

పొరుగింటి పుల్లకూర

హరిప్రసాద్ కంబైన్స్ నిర్మించిన చిత్రం యిది. భిన్న మనస్తత్వాలు గొన్న అక్కాచెల్లెళ్ల కథ యిది. దూరపు కొండలు నునుపు అనుకుని, పండంటి కాపురాలను చేతులారా చెడగొట్టుకుని, పరితపించిన యిద్దరమ్మాయిల జీవిత కథే "పొరుగింటి పుల్లకూర."

ఈ చిత్రాన్ని జనరంజకంగా, ఆద్యంతం ఆసక్తిని కలిగించేవిధంగా విక్టరీ. మధుసూదనరావు రూపొందించారు. మాటలను బొల్లిముంత రాశారు. చిత్రంలో వున్నవి నాలుగు పాటలే. మూడు పాటలు పాపులర్ అయ్యేవిధంగా చక్రవర్తి సంగీతాన్ని సమకూర్చారు.

ప్రధాన పాత్రలను రామకృష్ణ, మురళీ మోహన్, జయచిత్ర, కాంచన, రాజబాబు, మాడా, మమత పోషించారు.

ఈ చిత్రానికి అట్లూరి హనుమంతరావు నిర్మాత. అన్నపూర్ణ విడుదల.

రామకృష్ణ సినీ స్టుడియోస్ !

"నటరత్న" రామారావుగారు భాగ్యనగరంలో నిర్మించిన రామకృష్ణ సినీ స్టుడియోస్ జూన్ 4న ప్రారంభం అవుతుందన్న వార్తను, ఆయనే చెప్పారు

అదే రోజున నాగేశ్వరరావుగారు రామారావు గారు కలిసి నటిస్తున్న "చాణక్య... చంద్రగుప్త" వర్ణ చిత్రం షూటింగు ప్రారంభమవుతుంది.

"చాణక్య... చంద్రగుప్త" చిత్రానికి పింగళి (స్వర్గీయులు) రచన్ను, పెండ్యాల సంగీతాన్ని, కన్నప్ప ఛాయను, ఎ. కె. శేఖర్ కళను నిర్వహిస్తున్నారు.

ఈ చరిత్రాత్మక చిత్రంలోని పాత్రలను మంజుల, జయప్రద, ఎస్వరలక్ష్మి, సత్యనారాయణ, రావు గోపాలరావు, ప్రభాకరరెడ్డి, పద్మనాభం, రాజబాబు పోషిస్తున్నారు.

సూపర్ స్టార్ ఎవరూ ?

తెలుగు చిత్ర రంగానికి సూపర్ స్టార్ ఎవరు? నిస్సందేహంగా రామారావుగారే. "నటరత్న" నటించిన "ఎదురులేని మనిషి, ఆరాధన, మనుషులంతా ఒక్కటే, మగాడు" చిత్రాలు అద్వితీయ విజయాన్ని చవిచూశాయి.

సెకండ్ రన్ చిత్రాలు నిర్మాతలకు అత్యధిక లాభాలను ఆర్జించిపెడుతున్నాయి. ప్రేక్షకులను ఆనందపరుస్తూ, నిర్మాతలకు లాభాలను ఆర్జించి పెడుతున్న రామారావుగారిని "సూపర్ స్టార్" అనడం సమంజసం.

ఎన్టీఆర్ ధాటికి పోటీగా నిలబడే హీరో ఎవరు? ఎవరూ లేరు. ఆయన చిత్రాలకు, ఆయన చిత్రాలే పోటీ. మూడు పదుల సంవత్సరాల కీర్తి చిత్ర చిత్ర ప్రవర్ధమాన మవుతున్నదంటె, ఎంత కృషి, పరిశ్రమ ఆయనలో ఉండివుండాలి !

రాబోయే చిత్రాలు ఎలా వుంటాయి ?

"నటరత్న" నటించిన చిత్రాలు ఎలా వుంటాయో చెప్పమంటారా? అన్నీ అందరినీ ఆకర్షించేవిగా వుంటాయి వెరైటీ వేషాలు

జీవిత రజతోత్సవాల దృశ్యాలు





జలగం వెంగళరావు, మంత్రి బసిరెడ్డిగారలు పాల్గొన్నారు. మొదటి చిత్రంలో శ్రీమతి ఆశాభాంస్లే, శ్రీమతి సుశీలతోపాటు పై ప్రముఖులను నేవి, ఎన్. టి. ఆర్., సత్యనారాయణగార్లను చూడవచ్చును.

ఫొటోలు : శ్రీధర్]

'నేరం నాదికాదు ఆకలిది'లో మంజుల, రామారావు



వున్నందువల్ల, అన్నిటికీ జయము తథ్యము.

త్రివేణి పేరరాజుగారి "బంగారు మనిషి" వర్ణ చిత్రంలో బాధ్యత నెరిగిన ఆఫీసరుగా, మమత నిండిన మానవుడుగా 'నటరత్న' నటించారు. ఈ చిత్రానికి ఏ. భీంసింగ్ దర్శకుడు. లక్ష్మి... గుమ్మడి ముఖ్య పాత్రధారులు.

"నేరం నాదికాదు... ఆకలిది" !

"నిప్పులాంటి మనిషి" చిత్రాన్ని నిర్మించిన రవిచిత్ర అధినేత వై. వి. రావుగారు యాతూరి రోటీ ఆధారంగా "నేరం నాదికాదు... ఆకలిది" వర్ణ చిత్రాన్ని నిర్మించారు.

ఈ చిత్రంలో ఎన్టీఆర్ నటన అద్భుతంగా వుందని పరిశ్రమలో అందరూ అంటున్నారు.

నిండు చందమామ !

"నేరం నాదికాదు ఆకలిది" వర్ణ చిత్రంలో ఎన్టీఆర్ "నిండు చందమామ" వలె వున్నారని, యిరవై అయిదేండ్ల ప్రాయం ఆయనలో అగుపించిందని చెపుతున్నారు. ప్రేక్షకులు ఆశించే నవరస భరితమైన పాత్రను "నేరం నాదికాదు ఆకలిది" చిత్రంలో రామారావు పోషించారు.

ఈ చిత్రానికి ఎస్.డి. లాల్ దర్శకుడు. మంజుల, ప్రభ, గుమ్మడి, ప్రభాకరరెడ్డి ముఖ్య పాత్రధారులు.

నవంబరు నుంచి సత్యచిత్ర

సత్యచిత్రకు నవంబరు నుంచి పని చెయ్యడానికి ఎన్టీఆర్ కాల్‌షీట్లు కేటాయించారు. ఫారెస్ట్ బ్యాక్ గ్రౌండ్ సత్యచిత్రవారి కథకు అవసరం గాబట్టి, వరుసగా రెండు మాసాలు కాల్‌షీట్లు యివ్వడానికి "నటరత్న" అంగీకరించారు. ఈ చిత్రానికి సత్యనారాయణ, సూర్యనారాయణ నిర్మాతలు. రాఘవేంద్రరావు దర్శకుడు.

సినిమా



'పొరుగింటి పుల్లకూర'లో
మురళీమోహన్, జయచిత్ర

జయచిత్ర ఆధిపత్యం

"ముద్దబంతి పువ్వు" చిత్రాన్ని మరపురాని ప్రేమకథగా రూపొందించారు, స్టార్ రైటర్ దాసరి చిత్రం ఆద్యంతం బిగువయిన సన్నివేశాలతో, రిలీఫ్ నిచ్చేందుకు వధ్య మధ్యన హాస్య ఘట్టాలతో, సన్నివేశానుగుణమైన పాటలతో "ముద్దబంతి పువ్వు" అంతటా దర్శకుడు నారాయణరావు కనిపిస్తారు

చిత్ర నాయికగా జయ జయించింది ప్రేమించినవాడు తన భర్త కుమారుడు అని తెలిసినప్పుడు, జయ నిండుగా, గంభీరంగా నటించింది వలచిన వానితో ప్రేమ ముచ్చట్లు చెయ్యడంలో జయ యాక్టివ్‌గా నటించింది చిత్రంలో జయచిత్ర ఆధిపత్యం అగుపిస్తుంది

జయతో సమానంగా సత్యనారాయణ, మురళీ మోహన్ నటించారు భగ్న ప్రేమికుడుగా మురళీ మోహన్ మోతాదు మించని నటనతో మెప్పించాడు.

తప్పు చేసినందుకు, ప్రతి క్షణం అగ్నిపర్వతాన్ని యదలో దాచుకోనూలేక, చెప్పనూలేక కృంగిపోయే తండ్రిగా సత్యనారాయణ సుపర్బ్‌గా నటించారు హాస్యాన్ని అల్లు రామలింగయ్య, మాడా జల్లారు

విజయ దర్శకుడు దాసరికి మరో కిరీటాన్ని తెచ్చిపెట్టగలదు "ముద్దబంతి పువ్వు" చిత్రం రమేష్‌నాయుడు ప్రతిభను ప్రేక్షకులు ప్రశంసించ గలరు నిర్మాతలు పోతిన శ్రీరాములు, సుబ్బారావు, జగన్మోహనరావులకు జనామోదం తథ్యము

జయ చెప్పిన నిజం

"నేను ముగ్గురికి ఋణపడివుంటాను. (వున్నాను) తీర్చలేని ఋణం అది", అంది జయాన్ని చవిచూస్తున్న చిత్ర.

"సోగ్గాడు" వర్ణ చిత్రంలో నాయిక పాత్ర నిచ్చిన రామానాయుడుగారికి, "యవ్వనం కాటేసింది" చిత్రంలో బరువైన పాత్ర నిచ్చిన నారాయణరావుగారికి, తన రెండు చిత్రాలను ఆదరించిన ఆంధ్ర ప్రేక్షకులకు.

చిత్ర ద్విపాత్రాభినయం

జయచిత్రకు "ముద్దబంతి పువ్వు" తెలుగులో మూడవ చిత్రం తనకు చక్కటి పాత్రల నిచ్చి, మంచి భవిష్యత్తుకు దారి కల్పిస్తున్న దాసరి నారాయణరావుగారికి, పత్రికా ముఖంగా కృతజ్ఞతలు తెలుపుకుంటూ, మరొక ముఖ్య వార్తను వెల్లడించింది

శ్రీ లలితా మూవీస్ అధినేత జగదీష్ చంద్ర ప్రసాద్ నిర్మిస్తున్న ఇదెక్కడి న్యాయం ? చిత్రంలో తను ద్విపాత్రాభినయం చేస్తున్న నిజాన్ని చిత్ర తెలిపింది

ఆ చిత్రానికి దాసరి నారాయణరావుగారు దర్శకుడు కావడం, నిర్మాతకు ఎంత ఆనంద దాయకమో, నాయిక పాత్రధారిణికి కూడా అంతే అనుభూతిని కలిగిస్తుంది

ఇదెక్కడి న్యాయం ? చిత్రంలో మురళీ మోహన్ . ఈశ్వరరావు తండ్రీ కొడుకులుగ నటించడం మరొక విశేషం

ఉదయలక్ష్మి ఆర్ట్ పిక్చర్స్ !

ఈ సంస్థ ఒక మంచి కథను ఎంపిక చేసింది "ప్రేమ... అనురాగం . బంధం .. అనుబంధం" వంటి విశిష్టమైన అంశాలపై అల్లబడిన కథ

కేరళ భాషలో విజయవంతమైన ఒక చిత్రాన్ని మూలంగా తీసుకుని, అనేకమైన మార్పు లను చేసినట్టు, దర్శకుడు బాపయ్య చెప్పారు ఈ చిత్రానికి మోదుకూరి జాన్సన్ రచన్ను, మహదేవన్ సంగీతాన్ని, భాస్కరరావు ఛాయను నిర్వహిస్తున్నారు

కృష్ణ . శారద !

మే యిరవై మూడున ఉదయలక్ష్మి ఆర్ట్ పిక్చర్స్‌వారి వర్ణ చిత్రం ప్రారంభమవుతుంది ఈ చిత్రంలో కృష్ణ, శారద ప్రధాన పాత్రలను పోషిస్తున్నారు సహాయ భూమికలను గుమ్మడి, రాజబాబు, శ్రీధర్, కె వి చలం, గిరిబాబు, జయమాలిని, కాకరాల, కల్పన ధరించగలరని అసోసియేట్ దర్శకుడు మస్తాన్‌రావు చెప్పారు. ఈ చిత్రానికి నవ్వపనేని సుధాకర్, సుబ్బనాయుడు నిర్మాతలు

ఇదేమి శృంగారం !

జయసుధకు వేట అంటె బలే సరదా లేడీ గదా లేళ్లను వేటాడాలని తుపాకీనీ తూటాలతో లోడ్‌చేసి గురిపెట్టింది ఆమెను ఒక ఎలుగుబంటు ఎదుర్కొంది సుధకు చెమటలు పోశాయి నోటి మాట వినిపించెనేమో, మరి, సడన్‌గా వూడి పడ్డాడు ఆ ప్రాంతపు రాజు

ఊడల సాయంతో చెట్లను దాటుకుంటూ, చిక్కుల్లో యిరుక్కున్న చినదానిని వలవేసి పైకి లాగాడు

గమ్మత్తయిన డ్రెస్‌లో వున్న జయను చూచి, ఒక తమాషా చేద్దామనిపించింది, రాజావారికి

ప్రమాదం తప్పినందుకు, ప్రమోదంగా వున్న ఆమెను ఒక ఆట ఆడిద్దామనుకుని, తన కియి వరసను చూపించాడు

ఆమెను ఉడికిస్తూ, వెర్రెత్తించాడు, రాజు ఏమనో తెలుసా ?

"పటపట పటపటలాడించింది
పెటపెటలాడే చిన్నది
కడకొక్క పిట్టయినా పడలేదు
నువ్వు వలలోన పడకుండ తప్పలేదు "
"అద్దాల మేడలో అపరంజిబొమ్మ
అడవంటె ఏంటో తెలిసెనా అమ్మ
ఎలుగుబంటి సంగతి ఎరగవల్లే వున్నది
కన్నెపిల్ల కంటబడితే కౌగిలించుకుంటుంది "


అంటూ ఊరిస్తూ వుడికిస్తూ కంగారుపెట్టాడు


ఆత్రేయ వ్రాసిన యీ పాటను కె వి మహదేవన్ స్వరసారథ్యంలో బాలు పాడగా, శోభన్‌బాబు అభినయం చేసారు

శ్రీ లక్ష్మీ ప్రొడక్షన్స్ వారి "రాజా వెడలె" వర్ణ చిత్రంలోని రసవత్తర ఘట్టాలలో పై సన్నివేశాలలో ఒకటి. ఎ. పూర్ణచంద్రరావు నిర్మించిన యీ చిత్రానికి తాతినేని రామారావు దర్శకుడు ఈ చిత్రం లక్ష్మీ ద్వారా జూన్ మొదటి వారంలో విడుదలౌతుంది

'రాజా వెడలె'లో పాట దృశ్యం




బయట ప్రపంచానికి
గంభీరంగా కనిపించే
మనిషి హృదయం
అట్టడుగు అగాధం
పరిశోధిస్తే విషాద
స్వరాలు ఆలాపిస్తాయి
అట్లాంటి ఓ హృదయం
ఆరాటమే
శ్రీ అన్నపూర్ణ
సినీ ఎంటర్‌ప్రైసెస్
జ్యోతి
నిర్మాత:
క్రాంతికుమార్
దర్శకత్వం:
కె.రాఘవేంద్రరావు



'పెద్దన్నయ్య'లో సంగీత, జగ్గయ్య, ప్రభ

సినిమా

పాటకు లక్ష ఖర్చు

రాజేశ్వరీ చిత్రా వారి ''మహాత్ముడు'' వర్ణ చిత్రం షూటింగు అన్నపూర్ణా స్టుడియోస్‌లో ఉగాదినాటి నుంచి నిర్విఘ్నంగా జరుగుతూవుంది.

''మహాత్ముడు'' చిత్రంలో అక్కినేని అనితర సాధ్యమయిన త్యాగాలను చేస్తారు. ప్రేమించిన ''ఊర్వశి''ని అన్నయ్యకు యివ్వడం ఎంత గొప్ప త్యాగమో, ధనాగారంలోని డబ్బును దొంగలకు యివ్వడానికి పూనుకోవడం అంత గొప్ప త్యాగమే అవుతుంది. మరొకరి కన్నబిడ్డకు మచ్చ రాకూడదని తండ్రిగా అంగీకరించడం మహాత్ముడు చేసిన మరొక త్యాగమవుతుంది.

ఈ చిత్రంలో శారద, ప్రభ, సత్యనారాయణ, కాంతారావు, అల్లురామలింగయ్య, గిరిబాబు, జి వరలక్ష్మి ముఖ్య పాత్రలను పోషిస్తున్నారు

హైదాబాదుకు 40 మైళ్ల దూరాన వున్న ''ఇషాన్‌పూర్''లో ఒక పాట చిత్రీకరణకు మాత్రం లక్ష ఖర్చెట్టారు, నిర్మాత దర్శకుడు గోపీ

అయిదువందలమంది

''మనిషి మనిషిగా పెరగాలంటే మంచిని పెంచాలి'' అనెడి పాటలో నాగేశ్వరరావుగారితో బాటు అయిదువందలమంది పాల్గొన్నారు అక్కడే (ఇషాన్‌పూర్‌లో) అందరికీ గృహ, భోజన వసతులు ఏర్పాటు చెయ్యడంవల్ల, పాట రెండురోజుల్లో పూర్తయింది

అక్కినేనితో ఏకలవ్య

తీస్తే ఎలా వుంటుంది ? అని రవి శంకర్ పిక్చర్స్ అధినేత సునీల్‌చవుదరి 'మ్యా విలేఖరిని ప్రశ్నించారు


''ఆయనతో ఏ చిత్రం తీసినా బాగానే వుంటుంది శృంగార నాయకుడుగా అద్వితీయుడు అని ప్రేక్షకులు అనే మాటలను నిజం చెయ్యగల ఏ పాత్ర అయినా అక్కినేని అద్భుతంగా వుంటారు'', అన్నాను

అగ్ర దర్శకుడు దాసరికి అక్కినేని 'ఏకలవ్య'గా చాలా బాగుంటారన్న అభిప్రాయం వున్నట్టు, సునీల్ చెప్పారు


రాబోయే సంవత్సరారంభంలో రవి శంకర్ పిక్చర్స్‌కు ''నటసమ్రాట్'' కాల్‌షీట్లు ఇవ్వగలరని తెలుస్తోంది

మంచి చిత్రాల నిర్మాత (మేనకోడలు బలిపీఠం) సునీల్‌కు వుత్తమ చిత్రాల నాయకుడు అక్కినేని సహవాసం లభించడం ముదావహం

పెరిగే ప్రతి దశలోనూ శరీరానికి కావాలి
కాల్షియం-శాండోజ్®





కాల్షియం, గర్భంలోని శిశువు ప్రథమ దశలోనే పాప పళ్ళలోనూ, ఎముకలలోనూ చేరు కోవటం మొదలెడుతుంది. పుట్టబోయే శిశువుకు శీఘ్రగతిలో ఎక్కువగా కాల్షియం కావాలి. అందుకే, మీకు మామూలు కన్న రెండు రెట్లు కాల్షియం కావాలి. మీరు తొందర గానే కాల్షియం-శాండోజ్ తీసు కోవటం మొదలెట్టండి.



పాప ఎముకలు, పళ్ళూ పటిష్టత కోసం కాల్షియం లభించేది పాలిచ్చి పెంచే తల్లి ద్వారానే. ఆమెకు మామూలుకన్న మూడు రెట్లు కాల్షియం అవసరం.

పెరిగే పాపకు పటిష్టమైన ఎముకలూ, గట్టి పళ్ళ కోసం కాల్షియం ముఖ్యావసరం. అందుకే, పెద్ద వాళ్ళ కన్న, పాపకు కాల్షియం ఎక్కువగా కావాలి!





కాల్షియం ప్రతి దశలోనూ, ప్రతి వయసులోనూ, శరీరానికి కీలకమైన అవసరం. మరి కాల్షియం-శాండోజ్‌లో, కాల్షియం ఉత్తమోత్తమైన రూపంలో ఉంది. రోజుకు రెండు సార్లు, రెండు లేదా మూడు రుచిగల, రాస్ప్ చెరీ-వాసన గల కాల్షియం-శాండోజ్ బిళ్ళలు, మీకు అవసరమైన కాల్షియం యిస్తాయి. దానితో బాటే విటమిన్ సి, డి మరియు బి$_{12}$.

శాండోజ్‌ను విశ్వసించండి-ప్రపంచమంతటిలో కాల్షియం తయారీలో అగ్రగాములు.

"మహాత్ముడు" చిత్రానికి ఆచార్య ఆత్రేయ మాటలను, చలపతిరావు సంగీతాన్ని, సెల్వరాజ్ ఛాయను, జి. వి. సుబ్బారావు కళను నిర్వహిస్తున్నారు.

జులైలో "అక్కినేని ... శారద" పాల్గొనే పాటల చిత్రీకరణ పూర్తయితె, "మహాత్ముడు" చిత్రాన్ని ఆగస్టు 15 కు అందించాలని, నిర్మాత గోపీనాథ్ అభిప్రాయపడుతున్నారు.

హిందీలో జేబుదొంగ

తెలుగులో అసాధారణ విజయాన్ని చవిచూచిన "జేబుదొంగ" చిత్రాన్ని, హిందీ భాషలోకి అనువ

సినిమా

దించారు, నిర్మాత చటర్జీ. ఈ చిత్రంలోని పాటలను ఆశాభోన్స్లే పాడారు.

జూదగాడు

సమత ఆర్ట్స్ నిర్మించనున్న వర్ణ చిత్రానికి "జూదగాడు" అని పేరిడినట్టు, జూన్‌నుంచి షూటింగు ప్రారంభమవుతున్నట్టు పాఠకులకు తెలిపాను.

ఈమధ్య చటర్జీని, వారి ఆఫీసులో కలిసినప్పుడు, "జేబుదొంగ" డబ్బింగ్ కార్యక్రమంలో పూర్తిగా నిమగ్నమై వున్నందువల్ల, "జూదగాడు" షూటింగును ఆగస్టుకు వాయిదా వేసినట్టు చెప్పారు.

ఈతరం ప్రేక్షకులకు నచ్చే అన్ని అంశాలు వున్న "జూదగాడు" చిత్రానికి ఆత్రేయ, వెంకటరత్నం, చక్రవర్తి ముఖ్య సాంకేతిక సారథులు.

'హీ-మాన్'కు "జూదగాడు" పాత్ర పెద్ద వెరైటీ. మాస్‌ను ఆకర్షించే పాత్ర శోభన్‌బాబుది.

— ***శ్రీనివాస్***

కల్యాణ ఘడియ

(23వ పేజీ తరువాయి)

దూకిందట. ఎలాగో గండంగడిచి బైటపడిందనుకో" అంటూ తల్లి చెప్పే ఉదాహరణలు విన్నప్పుడు స్త్రీకి యేమాత్రం రక్షణలేని యీ సమాజపు స్థితి తలచుకుని బాధపడేది శాంత.

"అన్ని బాధలు పడుతూ ఆ మొగుణ్ణిపట్టుకు వేలాడేబదులు హాయిగా వాణ్ణి ఒదిలేసి తన బ్రతుకు తను బ్రతకకూడదటే?" అని అడిగేది తల్లిని.

"ఎలా వదిలేస్తారమ్మా! ఆ మూడుముళ్ళూ పడ్డాక మంచో, చెడో వాడితోపడి వుండవలసిందే. విడిపోతే మరింత పరువుతక్కువ." ఇలా సాగేవి సంభాషణలు.

రెండేళ్ళక్రితం ఒకసారి శాంత చిన్నాన్న వచ్చాడు వాళ్ళింటికి. ఆయన ఢిల్లీలో పెద్ద ఉద్యోగంచేసి అక్కడే స్థిరపడ్డాడు. ఆయనంటే చాల గౌరవం శాంతకి. ఆయనకి కూడా ఆ పిల్లంటే మొదట్నుంచీ చాల ఆపేక్ష.

ఆయన అక్కడున్న రెండు రోజుల్లోనూ శాంత పెళ్ళి విషయం ప్రస్తావనకొచ్చింది. అన్నగారికి సలహా యిస్తున్నట్టుగా అన్నారాయన, "పిల్ల పెద్దదయినకొద్దీ అంతకంటే పెద్దవాడయిన పెళ్ళికొడుకు దొరకాలిగా అన్నయ్యా! అన్ని అర్హతలు వున్న పెళ్ళికొడుకులు అంతకాలం ఎందుకాగుతారు? మనకు అన్నివిధాలా నచ్చిన సంబంధం దొరకాలంటే ఆలస్యం చెయ్యడం మంచిదికాదు."

దానికాయన, "నిజమేరా! కాని అమ్మాయీ, మీ వదినాకూడా ఇంకా..." అంటూండగా, మధ్యలో కలిగించుకుని, సరస్వతమ్మ,

"తప్పంతా నామీద వేస్తున్నారు నాయనా! నేను మాత్రం మంచి సమ్మంధం తెచ్చి చేయ వద్దన్నానా?" అంటూనే పెళ్ళిళ్ళ చేసుకున్నవాళ్ళ బాధలూ, యీ సంబంధాలపట్ల తన అభిప్రాయాలూ వెల్లడించసాగింది, రుక్మిణి కూతురూ వగైరాల ఉదాహరణలతో.

వదినగారి తత్వం తెలిసినవాడే గనుక ఆయన, "అదేమిటి వదినా! ఎవరో బాధలు పడుతున్నారుగదా అని పిల్ల పెళ్ళి మానుకుంటామా ఏమిటి?" అని, శాంతవైపు తిరిగి,

"ఏమ్మా! పెళ్ళెందుకు వద్దంటున్నావు తల్లీ?" అనడిగాడు. ఆమెకేమీ సమాధానం దొరకలేదు వెంటనే. కొంచెం ఆగి, తల వంచుకుని,

"నేనుకూడ వెళ్ళిపోతే మా అమ్మ, నాన్న ఉత్తర దక్షిణ ధృవాలు. ఏ విషయంలోనూ ఒకరితో మరొకరు ఏకీభవించకపోవడం వాళ్ళ దాంపత్య చరిత్ర దృష్ట్యా వాళ్ళిద్దరికీ ఆనందప్రదమయ్యే వుండాలి. శాంత పెళ్ళి వెంటనే చేయాలని వాళ్ళలో ఎవరికైనా తోస్తే రెండోవాళ్ళు "అంత మించిపోయిందేమిటె? అన్నివిధాలా మనకి నచ్చిన సంబంధం దొరికినప్పుడే చేయవచ్చు" ననేవారు. ఆఖరి కూతురు — దాన్ని కూడా పంపించివేయాలని అంతర్గతంగా వున్న దిగులువల్లో, యేమో, యీ విషయంలోమాత్రం ఆ వాదనే నెగ్గేది.

వెంకట్రామయ్యగారు పెద్ద ఉద్యోగంచేసి రిటైరయ్యారు. పెద్దలిచ్చినదీ, తను సంపాదించినదీ, కావలసినంత ఆస్థి వుంది. బోలెడు కట్నాలు యిచ్చి తెచ్చుకున్న అల్లుళ్ళవల్ల తమ కూతుళ్ళూ, బోలెడు కట్నాలతో వచ్చిన కోడళ్ళ వల్ల తమ కొడుకులూ అంతగా సుఖపడ్డంలేదని వాళ్ళ అభిప్రాయం. ఎదిగిన పిల్లలందరూ తల్లి తండ్రుల పట్ల తమ అనాదరపు ప్రవర్తన కప్పిపుచ్చుకోవడానికి అటువంటి అభిప్రాయాలు కలిగిస్తారేమో!

ఏది యేమైనా, అతి గారాబంగా పెరిగిన ఆఖరి కూతురు శాంతకి మాత్రం అన్నిరకాలుగా తమకు నచ్చిన అల్లుణ్ణి తీసుకురావాలన్న కోరికతో, ఒకమాదిరి పెళ్ళికొడుకులు అసలు ఆ తల్లి తండ్రులకి కనబడలేదు. తల్లితండ్రుల ప్రేమలో, స్వేచ్ఛగా పెరిగిన శాంతకికూడా ఆడపిల్లకి పెళ్ళి అత్యవసరం అనిపించే సందర్భ మేదీ రాలేదు. అంతే కాకుండా తల్లి ద్వారా తన అక్కలు బావలతో పడే బాధలూ, మరో సుబ్బమ్మ కూతురు వెంకమ్మని మొగుడు పెట్టే బాధలూ, విని, విని, అసలీ పెళ్ళి అనే విషవలయంలో చిక్కుకుని ఆడవాళ్ళు అన్ని బాధలు పడుతున్నారనీ, అదే ఆడదాని బాధలకి మూలమనీ ఒక అభిప్రాయం ఏర్పరుచుకుంది.

అందుకే, బి. ఏ. పాసయ్యాక ఆ ఊళ్ళోనే ఒక కాన్వెంటులో టీచరుగా చేరింది. ఇంట్లో తన పెళ్ళి ప్రస్తావన వచ్చినపుడు ఆడపిల్లకి సహజమైన సిగ్గువల్ల కొంతా, పెళ్ళిపట్ల తను ఏర్పరుచుకున్న అభిప్రాయాలవల్ల కొంతా, "ఎందుకు బాబూ! పెళ్ళి?" అంటూండేది.

"ఆ మాట నిజమేనే తల్లీ! చేసుకున్న వాళ్ళంతా ఏం సుఖపడి యేడుస్తున్నారు కనుక? రుక్మిణత్త కూతురు సంగతి విన్నావుకాదూ! దాని మొగుడు పెట్టే బాధలు పడలేక నూతిలో

ఒంటరిగా ఎలా వుంటారు బాబాయ్! ఆఖరికి ఏ చిన్న పనికయినా నాన్న యీ వయసులో కష్టపడవలసి నస్తోంది." అంది. తల్లి ఆమెకేసి ప్రేమగా చూసింది.

ఆయన నవ్వుతూ, "పిచ్చిపిల్లా! వాళ్ళమీద నీకున్న ప్రేమ మంచిదేగాని ఎన్నాళ్ళని వుండిపోతావమ్మా వాళ్ళకోసం! అటువంటి ఆలోచనలు పెట్టుకోకు. తల్లితండ్రులకోసం ఆడపిల్ల పెళ్ళి మానుకోవడం అసహజం. ఇంతకీ, వాళ్ళకేం లోటొస్తుందని? ఏ కొడుకు దగ్గరున్నా, ఏ కూతురు దగ్గరున్నా, నెత్తిమీద పెట్టుకుంటారు." అన్నాడు. ఆ మాటలు శాంతతో అన్నప్పటికీ, అవి తమ నుద్దేశించి అన్నట్లే అనిపించింది వాళ్ళకి. ఆయన వెళ్ళిపోతూ,

"వదినా! మీకోసం శాంత పెళ్ళి మానరని నాకు తెలుసు. అయినా, ఆడపిల్లకి పెళ్ళి గురించి భయంకరమైన అభిప్రాయాలు కలిగించడం, మగాళ్ళందరూ దుష్టులన్న భావం కలిగించడం మంచిదికాదు. జీవితాన్ని గురించి ఆలోచించుకునే అవకాశం వాళ్ళకే యివ్వాలి." అని చెప్పి మరీ వెళ్ళిపోయాడు.

ఆమాత్రం చనువూ, అర్హతా వున్నవాడే కనుక ఆయన మాటలకి వాళ్ళేం కష్టపెట్టుకోలేదు. అయితే తప్పంతా ఎవరిదన్న విషయంమీద మాత్రం భార్యాభర్తలిద్దరూ వాదించుకున్నారు.

చిన్నాన్న మాటలు విన్న తరువాత శాంత ఆలోచనల్లో చాల మార్పు వచ్చింది. తెలిసో, తెలియకో తల్లితండ్రులూ, తనకితానూ కూడా అన్యాయం చేసుకుంటున్న భావం ఆమెకి కలగసాగింది. వివాహంయొక్క అవసరాన్ని గుర్తించే పరిణామం ఆమె మనసూ, వయస్సూ, పొందడం కూడా అందుకు దోహదం చేసింది.

తల్లిదండ్రులు ఆ తరువాత తన పెళ్ళికోసం చేసే ఏ ప్రయత్నాన్నీ ఆమె కాదనలేదు. పెళ్ళి వద్దనడంకూడా మానివేసింది.

అయితే యీ రెండేళ్ళుగా తన పెళ్ళికోసం జరిగిన ప్రయత్నాలేవీ సంతృప్తి కలిగించలేదు. అయిదారుగురు పెళ్ళికొడుకులు వచ్చి తనను చూసి వెళ్ళారు. వాళ్ళలో అన్నివిధాలా తనకుగాని, తల్లి తండ్రులకు గానీ ఒక్కరూ నచ్చలేదు. అయితే విచిత్ర మేమిటంటే వాళ్ళలో ముగ్గురు తామిచ్చే కట్నం చాలదనీ, మిగిలినవాళ్ళు వేరే ఏవో కారణాల వల్లా తన సంబంధానికి సుముఖత చూపలేదు.

[ఇంకా వుంది]

కొనుక్కో లేనిది

(18వ పేజి తరువాయి)

"... అందుకని... అందుకని...నువ్వు!" మాటలు రానట్టు కన్నీటితో తడబడుతున్న తండ్రిని చూసి సిగ్గుపడలేదు కవిత.

"ఎంతో మందికోసం ... నేను బలై పోయినా నాకు బాధగా లేదు నీకోసం నీ బేబీ కోసం నువ్వు మనసు మార్చుకుంటే నేను చేసిన తప్పు... తప్పుకాదన్న ఆత్మతృప్తి నాకు మిగులుతుంది... ఇకముందు ప్రతి అమ్మాయిలోనూ నీ కవిత కన్పించి తీరుతుందన్న నమ్మకం నాకీ తెగింపునిచ్చింది.

నేను లేకపోయినా నువ్వు మిగులుతావు... నీలో మిగిలిన నేను ఎందరిలోనో నిలిచి నీ కళ్ళముందే ప్రతిక్షణం నిలుస్తాను.

ఈ తృప్తి చాలు... నాకీ తృప్తి చాలు."

రెండు చేతులతో మొహాన్ని కప్పుకొని ఏడుస్తున్న కవిత మోకాళ్లమీద తల ఆన్చి భోరున ఏడ్చాడు నారాయణరావు.

గుండె పగిలేలా నిష్కృతి లేనట్టు ... కుళ్ళి కుళ్ళి ఏడుస్తున్న తండ్రివంకే నిర్లిప్తంగా చూస్తున్న కవితకళ్ళు — అడ్డూ ఆపు లేకుండా వర్షిస్తూనే వున్నాయి.

ఎంతోసేపటికి తలపైకెత్తిన నారాయణరావు కళ్లలో సరిక్రొత్త భావం దైన్యంగా పవిత్రంగా... క్రొత్తగా... వింతగా కన్పించింది.

కవిత చిన్నారి చేతుల్ని అపురూపంగా కళ్ళ కద్దుకున్నాడు.

దేన్నీ వారించ లేనట్టు కూర్చుంది కవిత.

అతి ప్రయత్నంమీద. బాధతో...నారాయణరావు పెదాలు వణికాయి.

"...బేబీ...నువ్వు పతనమవలేదమ్మా... నిజానికి పతనమైంది నేను...నేను తల్లీ... ఇంకెప్పుడూ...నీమ్మాట కాదనను...నీకోసం.. నీకోసమే...బ్రతుకుతాను...అబద్ధంకాదు... నీతోడు...నీతోడు..."

నారాయణరావు కన్నీళ్ళు పశ్చాత్తాపంతో.. కవిత మోకాళ్లకు వేడిగా తగులుతున్నాయి.

శోకమూర్తిలా కూర్చున్న కవితను చూసి చలించిపోయాడు. పసిపాపలా కవిత పొదివి పట్టుకున్న నారాయణరావులో అట్టడుగున దాక్కున్న వాత్సల్యం...ఒక్కసారిగా పెల్లుబికింది...—

ఏదో నిశ్చయానికొచ్చినట్లు లేచి నిలబడ్డాడు.

ఆ కళ్లలో ఏదో తృప్తి మెరుస్తోంది.

ఎంతో నమ్మకం కన్పిస్తోంది.

"బేబీ...అతను-అతను...—ఆ కంట్రాక్టర్...పరాయివాడు కాడు...నీకు...నీకు... తగనివాడూ కాడు...ఎంత డబ్బైనాసరే... అతన్ని వొప్పిస్తానమ్మా ... నువ్వు నాకు కావాలి బేబీ...నువ్వు నాకు కావాలి..."

అమూల్య వస్తువు చెయ్యి జారిపోతుందేమోనన్నంత ఆతృతగా...ఆందోళనతో వెడుతున్న తండ్రిని నిర్లిప్తంగా చూస్తూ వుండిపోయింది.

* * *

డాడీ,

నువ్వెంత పిచ్చివాడివి...డబ్బుతో మనిషిని కొనగలనని వెళ్లావ్...అతని నుంచి ఎటువంటి సమాధానాన్ని తీసుకువస్తావో నాకు తెలుసు...అతనితో ఒక రాత్రి గడిపిన నేను... అతని దృష్టిలోనే కాదు...నా దృష్టిలోనూ పతితనే...

డబ్బుతో మనసును కట్టివేసి మనిషిని కొనగలిగినా... ఎన్ని లక్షలు వెచ్చించినా కొనలేనిదీ...తిరిగి రానిదీ...అది లేనిదే విలువ లేనిదీ...శీలం డాడీ...—

ఈ నిజం నువ్వు గుర్తించావు కదూ...

కదు డాడీ—!"

"బేబీ...!"

నిర్జీవంగా పడివున్న కవితమీద మొదలు నరికిన చెట్టులా కూలిపోయిన నారాయణరావుని లేపగలిగే శక్తిలేని కవిత శాశ్వతంగా నిద్రపోతోంది.

తను వ్రాసుకున్న ఉత్తరంలో...కవిత కన్నీళ్లు ఆవేదనలో మెరిశాయి...

వారఫలం

మహేష్

28-5-1976 శుక్రవారం మొదలు
3-6-1976 గురువారం వరకు

మేషం :— రావలసిన డబ్బు అందుతుంది. విద్యా వైజ్ఞానిక రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. రాజకీయ వ్యవహారాలు బాగుంటాయి. మిత్రులకు సహాయం చేస్తారు. వారం ఆఖరులో మీ మంచితనమే మీకు ఇబ్బందిని కలిగిస్తుంది. స్త్రీలకు- ఆరోగ్యం బాగుంటుంది. శుభ కార్యాల విషయంలో అనుకూలత లభిస్తుంది.

వృషభం :— వృత్తి వ్యాపారాలు బాగుంటాయి. సాంఘికకార్యక్రమాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. మీ ఆలోచనలు ఫలిస్తాయి. ప్రయోజనం గల పరిచయాలు యేర్పడతాయి. నూతన వ్యవహారాలు బాగుంటాయి. సజ్జన సాంగత్యం లభిస్తుంది. స్త్రీలకు- కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

మిధునం :— చేజిక్కిన అవకాశాలు కూడా జారిపోవచ్చును. ప్రయాణాల్లో శ్రమ కలుగుతుంది. వారం మధ్యలో మీ కార్యక్రమాలు బాగుంటాయి ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. వ్యాపారంలో ముఖ్యమైన వ్యక్తులను కల్సుకొంటారు. స్త్రీలకు- ఆరోగ్యం బాగుండదు. సాహిత్య కళారంగాల్లో మీ కృషి రాణిస్తుంది

కర్కాటకం :— వ్యాపారంలో ఆదాయం పెరుగుతుంది. సాహసిక వ్యవహారాలు లాభిస్తాయి. వారం మధ్యలో మీ తాలూకు వస్తువులు పోవచ్చును. వ్యతిరేకమైన వార్తలను వింటారు. వారం ఆఖరులో అనుకూలమైన పరిస్థితి యేర్పడుతుంది. స్త్రీలకు- కుటుంబ వ్యవహారాల్లో శ్రమ కలుగుతుంది. నూతన విషయాలను తెల్సుకొంటారు.

సింహం :— స్థిరాస్థి వ్యవహారాలు బాగుంటాయి. ప్రయోజనం గల సంభాషణలు జరుపగలరు. సాహసిక వ్యవహారాలు బాగుంటాయి. మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. వారం ఆఖరులో లాభం రావలసిన వ్యవహారాల్లోనే నష్టం రావచ్చును. స్త్రీలకు- ఆరోగ్యం బాగుంటుంది. ప్రయాణాలు వాయిదా పడతాయి.

కన్య :— అనుకూలమైన వార్తలను వింటారు. వృత్తిలో ఆదాయం పెరుగుతుంది. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. అధికారులవలన జరగవలసిన వ్యవహారాలు బాగుంటాయి. ప్రయాణాలుఫలిస్తాయి మిత్రుల సహాయం లభిస్తుంది. స్త్రీలకు- వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు. దైవ కార్యాలు నెరవేరతాయి.

తుల :— సాహసిక వ్యవహారాల్లో నష్టం రాగలదు వ్యాపారంలో ప్రయాస కలుగుతుంది. వారం మధ్యలో ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. సాహిత్య కళారంగాల్లో మీ కృషి రాణిస్తుంది. అన్ని వ్యవహారాల్లోను గౌరవం బాగుంటుంది. స్త్రీలకు- ఆరోగ్యం బాగుండదు. బంధువులకు సహాయం చేస్తారు.

వృశ్చికం :— మీ ఆలోచనలు ఫలిస్తాయి. వృత్తిలో ముఖ్యమైన వ్యక్తులను కల్సుకొంటారు వారం మధ్యలో శ్రమకు గురి కాగలరు. మీ ప్రయత్నాలకు ఆటంకాలు వస్తాయి. వారం ఆఖరులో మీ కార్యక్రమాలు అనుకూలంగా ఉంటాయి స్త్రీలకు- కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి అనవసరమైన వ్యయం జరుగుతుంది.

ధనుస్సు :— వృత్తిలో శ్రమ మీద అనుకూలత లభిస్తుంది. సాటివారితో వాదప్రతివాదాలుతగవు. ఉద్యోగంలో గౌరవం బాగుంటుంది. రావలసిన డబ్బు అందుతుంది. వారం ఆఖరులో కొంతమంది వ్యక్తులు మిమ్మల్ని మోసం చేయడానికిప్రయత్నిస్తారు. స్త్రీలకు- ఆరోగ్యం బాగుంటుంది. దైవ కార్యాలు నెరవేరతాయి.

మకరం :— సాహసిక వ్యవహారాలు బాగుంటాయి మిత్రుల సహాయం లభిస్తుంది. రాజకీయ వ్యవహారాల్లో శ్రమ కలుగుతుంది. వ్యాపారంలో సాటివారి పోటీ తగ్గుతుంది. నూతన వ్యవహారాలు లాభిస్తాయి. మీ ఆలోచనలు ఫలిస్తాయి. స్త్రీలకు- కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. విలాస వస్తువులు కొంటారు.

కుంభం :— మీ కార్యక్రమాలు హడావుడిగా వుంటాయి. సాటివారిలో గౌరవం బాగుంటుంది. వ్యాపారంలో ఆదాయం బాగుంటుంది. నూతన విషయాలను తెల్సుకొంటారు. వారం ఆఖరులో మీరు అనుకొనేదిఒకటి జరిగేది మరొకటికావచ్చును స్త్రీలకు- ఆరోగ్యం బాగుంటుంది. ప్రయాణాలు వాయిదా పడతాయి.

మీనం :— వ్యాపార విస్తరణ ప్రయత్నాలు బాగుంటాయి. సజ్జన సాంగత్యం లభిస్తుంది. ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలు తగవు. స్థిరాస్థి వ్యవహారాలు బాగుంటాయి. నూతన వ్యవహారాలు లాభిస్తాయి. నూతనవిషయాలను తెల్సుకొంటారు. స్త్రీలకు- పుణ్యకార్యాలు చేస్తారు. సంతోషకరమైన వార్తలను వింటారు.

రాలిన ముత్యాలు

........శ్రీ సోమసుందర్........

ముదుసళ్ల నొసళ్లు
వెక్కిరించే మొసళ్లు
చక చకలాడే యువకుల కాళ్లు
చెంగున దుముకే లేళ్లు !

హైదరాబాద్ నోట్ బుక్

ఆచార్య శ్రీ సాళ్వ కృష్ణమూర్తి

"సాహిత్యం తపస్సని నా నిశ్చయమైన విశ్వాసం అన్నారు మిత్రులు ఆచార్య శ్రీ సాళ్వ కృష్ణమూర్తి ఇటీవల ఇక్కడికి వచ్చినప్పుడు, నాతో. కృష్ణమూర్తి మద్రాసు ప్రెసిడెన్సి కళాశాలలో తెలుగుశాఖ అధ్యక్షులు. నిరంతర్వ ఆలోచిస్తున్న లోచనాలు, ఏది చెప్పినా, పటు కత్తిరించినట్టు నిష్కృష్టంగా చెప్పేతీరు, పట్టుమని పది నిమిషాలు మాట్లాడినా, మరవ సారడానికి సిద్ధంగా ఉన్న కంభం చెరువు సుమా ఇది-! అని తలపించే వాద వైదగ్ధ్యం ఇవి కృష్ణమూర్తిలో ప్రత్యేకతలు. నలుగురూ నడిచే దారిలో నడుస్తూ, చివరలలో చెమకులుచేసి తత్కాలానికి వహవ్వాలు బడిలో వేసుకొని, మనసైనా తీరా తేరిపార జూచినప్పుడు కొత్తగాఏమి చెప్పాడు- అని అనిపించుకొనే తత్త్వంకాదు కృష్ణమూర్తిది. దేనికీ తొందరపాటులేదు, వేగిరింప వదియు విషమువుసు, పచ్చికాయతీసి పడవేయ పండునే ! అనే వేమనసూక్తి పూర్తిగా జీర్ణించుకొన్నవారు. కనుకనే, ఏది వ్రాసినా, ఏది చెప్పినా రాతిపై గీతలాగ నిలిచి పోవలసిందే. "పెద్దన వైష్ణవం పుచ్చుకో లేదు. శాక్తేయ సంప్రదాయానికి పుట్టినిల్లయిన నందవరీక శాఖవాడు గనుక శ్రీ విద్యోపాసకుడు శ్రీవిద్యా సంప్రదాయంలో విష్ణు తత్త్వం పంచమావరణం గనుక, రాజీవాక్ష పంకజాక్ష అని విష్ణువును సంబోధించినంత మాత్రాన అతని శ్రీవిద్యోపాసనకు విరోధ మేమీకాదు. పూతమెరుంగు అనే ఉత్పల మాలికలో తంత్ర రాజతంత్రంలో చెప్పిన పంచదశనిత్యల ఫలాలు ఉన్నాయి. మను చరిత్ర ద్వితీయాశ్వాసం మనోరంజకం కావడానికి మూల కారణం తంత్రరాజ తంత్రంలో తెలిపిన జప తపస్సాధనలను అనుసరించడమే. శ్రీవిద్యాపరంగా కూర్చడంవల్లనే అతని కవితకు నిత్యత్వం కలిగింది. కాశ్మీరులైన ఆలంకారికు లందరూ శాక్తులే. కుంతకుని సిద్ధాంతాలను కవితానుష్ఠానంతో తంత్ర వాదానికి, సాహజిక వాదానికి మధ్యగా పెద్దన సమన్వయ పరచడమేకాక భరతుడు చెప్పిన 36 లక్షణాలను తన కవితలో పొందుపరచాడు. శ్రీవిద్యను ఇంతగా కవితాంకితం చేసినవారు మరొకరు లేరు అంటారు శ్రీకృష్ణమూర్తి ధూర్జటి

చక్కని అభిరుచిగలవారికి నిజమైన పొదుపు

రికరి
ఇన్‌స్టెంట్



టీ-స్పూన్‌లో సగంపొడి మాత్రమే వాడండి

(అభిరుచిని అనుసరించి
ఎక్కువ తక్కువ చేసుకోండి)



50 గ్రాముల సీసాకు
37 కప్పుల కాఫీ

మరే యితర 50 గ్రాముల సీసా ఇచ్చేదానికన్నా
7 కప్పుల కాఫీని ఎక్కువ ఇస్తుంది రికరి.
కారణం—రికరి చిక్కదనం. అంతేకాదు;
పొదుపు చేసేమార్గం కూడా.



ఇప్పుడు మీ రికరీ ధర చాలా
తక్కువ!

50 గ్రాముల సీసా ధర 50 పైసలు
తగ్గించబడింది—నిజం.

మరింత చిక్కదనం,
మరింత పరిమళం



ఎక్కువ రుచి, ఘుమాఘింపు ఉండే
టట్టుగా తయారీ. కనుక మంచి చిక్కని,
రుచికరమైన కాఫీ ఒక కప్పు కావా
లంటే, తక్కువ రికొరీ వాడితే చాలు.

రికరి ఇన్‌స్టెంట్ దాదాపు డికాక్షన్ కాఫీ ధరకు డికాక్షన్ కాఫీ రుచినిస్తుంది

అస్తమించని అర్కుడు

సామాన్యుని సణుగుడు

వసంతంలో ఎండల కాలపు "గాలికొసను" కూర్చున్న అగ్ని కీల దూరుతోంది ముక్కుల్లోంచి గుండెలో కి—ఉఊరి నడి నెత్తి మీద తిష్టవేసుకున్న అగ్నిగోళం కురుస్తున్నాది నిప్పుల రవ్వల 'జడివానలు'— మళ్లీ పగ టెండా రాత్రి యెండా ఎడా పెడా వాయించేస్తున్నాయి. ప్రాణాలను కడబట్టేస్తున్నాయి!

ఐతే, కట్టుకో వట్టివేళ్ల తడికలు. పీల్చుకో అయిసు గడ్డలకి గడ్డలు అనకండి మహా ప్రభూ! సామాన్యులం! కాలిపోయే కొంప లార్పడానికే నీళ్ల టాంకుల్లో నీళ్లు లేకుండా అగ్నిమాపక దళాలు వచ్చే కాలమిది! పరశురామ ప్రీతి నుంచి యిళ్లూ వాళ్లూ కాపాడు కోటానికే లేవు నీళ్లు, తడికల మొహాల మీదికి ఎలా వస్తాయి నీళ్లు? ఎండాకాలం అంటేనే నీళ్లు రానికాలం నీళ్లు వచ్చే ఎండాకాలా లెక్కడైనా వుంటాయా? అంటారు.. కాని కాలవలున్న వూళ్లున్నాయి రిజర్వాయర్లలో దాచి ఆ నీళ్లు కాల్వలలోకి వదిలేత్తే రావా? బెజవాడ లాంటి అగ్నినిలయాలకు కాసిన్ని నీళ్లు ?

సపోటాలు, మల్సెలు, తాటిముంజెలు, పెద్ద పెద్ద పుచ్చకాయలు, మాంచి రసాలు ఆపైన బంగినపల్లి రకాలు ఇవన్నీ దొరుకుతాయంటున్నారా ? స్వామీ ! మర్చిపోయారేం కొబ్బరి బోండాలు, ఎండు ఖర్జూరంకాయలు, గ్లూకోజు డబ్బాలు ఎటు సెట్రాని - ఇవన్నీ కొనుక్కోడానికి పైసలెవడిస్తాడు బాబూ ? "సమ్మర్ అలవెన్స్" లాంటిదేమీ లేదుకదా ! అంచేత తాగలేం హార్లిక్సులు, లిమ్కా, గోల్డ్‌స్పాట్, బట్టర్‌మిల్కులు మేము — అవ్వ దొరికితేచాలు ఏదైనా ఏ. సీ. హాల్లో స్టంట్ బైస్కోప్ కెళ్లిపోతాం ! ఆ పైన రాత్రిపూట నడివీధుల్లో మంచం వేసుకుంటాం, అటూ యిటూ దొర్లుతూ నిన్న సాయంకాలం అస్తమించకుండా యివాళ వుదయం చండ ప్రచండంగా బెదరించే సూర్యుణ్ని తిట్టుకుంటూ లేచి "బండి లాగించేస్తాం..." /వీ రా జీ/

హైదరాబాద్ నోట్‌బుక్

మతం నేరైనా రాయలకు సన్నిహితుడు కావడానికి కారణం శ్రీ విద్యేనంటారు ఆయన. "రాయలు విజయ అనే నిత్యను ఉపాసించేవాడనే నా నమ్మకం. పెద్దన కులసుందరీ అనే నిత్యను ఉపాసించినవాడు వీరికి తోడు సౌందర్య లహరీ వ్యాఖ్యాత లొల్ల లక్ష్మీధరుడు కటక విజయానంతరం రాయలవెంట విజయనగరానికి వచ్చాడు. రాయలు విజయోపాసకుడనడానికి ఆముక్తమాల్యదలోని విజయపరంపర కథలే తార్కాణం. పెద్దన శ్రీవిద్యా ప్రవర్తకమైన మార్కండేయ పురాణంనుంచి స్వారోచిషమను చరిత్రను గ్రహించడమూ అతని శాక్త సంప్రదాయాను సరణకు దృష్టాంతం అంటారు ఆయన "మరి శఠగోపయతి శిష్యుణ్ని చెప్పుకొన్నాడు గదా ? ఆశఠగోపయతి అహోబల మఠాధిపతికదా ? అని ప్రశ్నించాను. కాదు, ఈ శఠగోపయతి కోకట గ్రామంలో ఉండే నందవరీక వైష్ణవ శఠగోపయతి, పెద్దనకు ఆంధ్ర కవితా మహ బిరుదంరాయలు ఇవ్వలేదు. ఈ శఠగోపయతి ఇచ్చాడు. అదిన్నీ సర్వతోముఖాంధ్ర కవితా పితామహ బిరుదు. రాయలకు కటక విజయానంతరం పుత్రోదయమంది. ఈ ఉత్సవ సమయంలో రాయలు పెద్దనకు గండపెండేరం తొడిగి వుంటాడు అన్నారు ఆయన. ఇవి ఇదివరకు చెప్పని కవితా చరిత్ర సిద్ధాంతాలు. తోసివేయడం కష్టమే. ఈ విషయం మీదే ఆయన ఎం. లిట్ పట్టం పుచ్చుకొన్నారు. పెద్దన కవితాతత్త్వం మీద డాక్టరేటూ చేస్తున్నారు. శ్రీ కృష్ణమూర్తికి తంత్ర, మంత్ర, జ్యోతిష, ఆయుర్వేదాది శాస్త్రాలలో పరిచయానికి కారణం అలాటి వైదిక కుటుంబంలో జన్మించడమే. తండ్రి వెంకట సుబ్బయ్యగారు పై శాస్త్రాలలో అభినివేశం కలవారు. స్వస్థలం కర్నూలు జిల్లా కోయిలకుంట్ల తాలూకా నొసంశ్రోత్రియం గ్రామం. శ్రీ కృష్ణమూర్తి విద్యాభ్యాసంనొసం, జమ్మలమడుగు, ప్రొద్దుటూరు, అనంతపురం, మద్రాసు ప్రెసిడెన్సీ కళాశాలలలో జరిగింది. బి. ఎ. లో (1950) లెక్కలు ప్రధాన విషయం. విశ్వవిద్యాలయ ప్రథములుగా బొబ్బిలి పతకం సంపాదించారు. ఎం. ఎ. లో విశ్వవిద్యాలయ ప్రథములయ్యారు. (1952) విడుబ్రోలు పి. బి. ఎస్. కళాశాలలో కొన్నినెలలు, మద్రాసు ప్రాచ్య లిఖిత పుస్తక భాండాగారంలో మెకంజీమాన్యుస్క్రిప్ట్స్ క్యాటలాగరుగా కొన్నినెల్లు గడిపి, 1953 లో మద్రాసులో గవర్నమెంటు ఆర్ట్స్ కాలేజీలో తెనుగు లెక్చరరుగా చేరారు, 1966 నుంచి ప్రెసిడెన్సీ కాలేజీలో తెలుగు శాఖాధ్యక్షులుగా ఆచార్యులుగా విద్యార్థుల హృదయాలను సాహిత్య మాధుర్యాభిముఖంగా, పరిశోధన పరాయణంగా తీర్చి దిద్దుతున్నారు. సాహిత్యం, లలితకళలు, సాహిత్య విమర్శ మొదలైన వివిధ విషయాలపైన భారతీ, త్రివేణి మొదలైన పత్రికలకు గంభీరమైన, భావప్రేరకమైన వ్యాసాలు వ్రాశారు. ఇక రేడియో ప్రసంగాలు ఎన్నో ఉన్నాయి. పెక్కు కవితా సంకలనాలలో కవితా ఖండికలు చోటు చేసుకొన్నాయి. ఉన్నత పాఠశాలలో తమకు సాహిత్యాభిరుచి కలిగించిన డాక్టర్ గడియారం వేంకటశేషశాస్త్రిగారిని, డాక్టర్ పుట్టపర్తి నారాయణాచార్యులవారిని, కళాశాలల్లో సాహిత్య సిద్ధాంతాలకు తమ హృదయ క్షేత్రంలో నారులుపోసిన సంప్రదాయవాచార్యులను ఆయన సగౌరవంగా స్మరిస్తారు. కీట్స్, ఇలియట్స్ కు ఈయన ఏకలవ్య శిష్యులు. సాహిత్య తపస్సుకు మూలాంగాలైన శ్రవణ మనన ధ్యాన నిదిధ్యాసనాల నిరంతర ఆక్రమణకు లక్ష్యమైన శ్రీ కృష్ణమూర్తి సాహిత్య తపస్సును కొనసాగించి, తపఃఫలాలను ఆంధ్రావళికి అందిస్తారనే విశ్వాసం నాకు పూర్తిగా ఉంది.

కమ్యూనిస్టుల పాదయాత్ర

ఇది పాదయాత్రల దశాబ్దమనిపిస్తున్నది కమ్యూనిస్టు నాయకులు గూడ పాదయాత్ర ప్రారంభించారు. ఈ పాదయాత్ర నగరంలోని మెట్టుగూడనుంచి ఏప్రిల్ 25 న ప్రారంభమయింది. శ్రీ అమ్‌లోక్‌రామ్ నాయకత్వం వహించారు. ఈ సందర్భంలో డాక్టర్ రాజ బహదూర్ గౌడ్ ప్రసంగిస్తూ, ప్రధాని ఇరవై సూత్రాల ప్రణాళికను దేవుణ్నిచేసి వూరేగిస్తున్నారుగాని, దాని అమలుకు అంతగా ప్రయత్నించడం లేదన్నారు.

ఉపశ్రుతి:

"ఇదేమిటి సార్, జిల్లా స్థాయిలో తెలుగును అధికార భాషగా చేశామన్నారు మంత్రి. ప్రతి సభలోను ఇంగ్లీషు ప్రసంగాలే వినబడుతున్నాయే?" అనడిగాడు ఒక పెద్దమనిషి ఒక బహిరంగ సభలో మంత్రివరేణ్యుల ప్రసంగం విని. "వెర్రివాడా, పాత సామెత వినలేదా, పురాణం చెప్పడానికుంది, ఉల్లిపాయ 'తినడానికుంది'" అన్నాడు అనుభవజ్ఞుడొకడు అపవారించి.

— తిరుమల రామచంద్ర

డాక్టర్లు చెబుతున్నారు, 3 నెలలు దాటినప్పటినుంచి పాలు మాత్రమే చాలవు. ఆరోగ్యకరమైన రక్తానికి తగినంత ఐరన్ కలిగిన ఘన ఆహారం మీ బిడ్డకు అవసరం.



మీ పెరిగే బిడ్డకు ఫారెక్స్
ఏమి సమకూర్చుతుందో చూడండి :


- ఆరోగ్యకరమైన రక్తము మరియు సత్తువకు తగినంత ఐరన్
- బలమైన పళ్ళ మరియు ఎముకలకు కాల్షియమ్ మరియు విటమిన్ డి$_2$
- త్వరితమైన పెరుగుదలకు తోడ్పడే తేలికగా —జీర్ణము కాగలిగిన ప్రొటీన్.
- అతని వయస్సు మరియు మారుతూ ఉండే అవసరాలకు అనుగుణ్యంగా తగినంత శక్తి.

మీ బిడ్డ పెరుగుదలకు అనుగుణ్యంగా ఫారెక్స్ అవసరం

మీ బిడ్డ వయస్సు	ఫారెక్స్ ఎంత కావాలి
3—6 మాసాలు	1—2 టి చెంచాలు రోజుకు రెండు సార్లు
6—9 మాసాలు	3—4 టి చెంచాలు రోజుకు మూడు సార్లు
9 మాసాలు— 3 సంవత్సరాలు	4—6 టి చెంచాలు రోజుకు నాలుగు సార్లు

ఫారెక్స్

3 నెలలు దాటినప్పటినుంచి సంపూర్ణమైన పెరుగుదలకు మీ బిడ్డయొక్క మొట్టమొదటి ఘన ఆహారం.



ఉచితం: ఫారెక్స్ పుస్తకం. దయచేసి మీ పేరు మరియు అడ్రసు [illegible] ఏపి [illegible] AP-[illegible] 400 [illegible]

గ్లాక్సో

CMGF 47-234-TL

డాక్టరు సలహాలు

డాక్టర్ కె. వెంకటేశ్వరరావు

ఎస్. వి. ఎస్. — సికింద్రాబాద్

నా వయస్సు 19 సం.లు. నేను ఒక బిడ్డ తల్లి నయినాను. పాలుపడలేదు. డాక్టరుకు చూపిస్తే పాలువచ్చే గ్రంధులు కొన్ని మూసివున్నాయి. పాలు రావని చెప్పినారు. దీనికి ఏమైనా మార్గమున్నదా?

ప్రసవానంతరం, ప్రకృతి సిద్ధంగా తల్లులందరూ తమ శిశువులకి పాలివ్వగలగడం సహజమే అయినా, కొందరిలో మాత్రం పాల ఉత్పత్తికి కారణమైన "మామరీ గ్రంధులు" (పాలిండ్లు) పూర్తిగా పరిపక్వం చెందక పోవటమో లేక అసలు వృద్ధి చెందక పోవటంవల్లనో పాలు సరిగా ఉత్పత్తి కాక పోవటం జరుగుతుంది. దీనికి కారణాలు చాలా ఉన్నాయి. ముఖ్యంగా స్త్రీ సహజమైన హార్మోనుల లోపం, పిట్యూటరీ గ్రంధి దెబ్బతినటం వల్ల ఈ పాలిండ్లను తదితర స్త్రీ సహజ హార్మోనులను అభివృద్ధి చేసే కొన్ని హార్మోనుల లోపం వల్ల యిలా జరుగుతుంది. దీనికి లేడీడాక్టర్ల సలహా పడగడం మంచిది.

ఎ. ఆర్. ఆర్. — కంచి

నా పళ్ల చిగుళ్ల నుండి అప్పుడప్పుడూ రక్తం వస్తుంది. దాదాపు ఒక సం. నుండి నా పళ్ల చిగుళ్ల వెనక్కుపోయి ఎర్రగా ఉంటున్నది

చిగుళ్ల నుంచి రక్తం రావటం అది కూడా అప్పుడప్పుడూ రావటం అనేది ఆహారంలో "విటమిన్" అనేది లోపించి ఉండటం వలననే.

ప్రస్తుతానికి రోజుకి 500 మి. గ్రాల విలువ గల 'విటమిన్' 'సి' మాత్రలు తీసుకుంటే తగ్గిపోతాయని తెలియ జేసినా, ఇలా నిరంతరంగా మందులు మాత్రమే వాడి, ఆహారం లోపాన్ని సరిదిద్దే ప్రయత్నాలు చేసి క్రమేపి ఆహారం ద్వారానే ఈ విటమిన్ శరీరానికి లభ్యమయ్యేలా చూసుకోవటం మంచిది ఈ విషయం గురించి ఇంకా విపులంగా తెలుసుకోవాలంటే 1—3—76 తేదీనుంచి ప్రతి సోమవారం వెలువడే ఆంధ్రపత్రిక దినపత్రికలో "డాక్టర్ కబుర్లు" శీర్షిక క్రమంగా చదవండి.

ఎస్. వి. ఆర్. — పాలకొల్లు

నా వయస్సు 45 సం.లు 4 సం.ల క్రితం నాకు టి. బి. వచ్చింది. 3 సం.లు ట్రీటుమెంటు తీసుకున్నాను. మందులు వాడనక్కరలేదంటే 1 సం. క్రితం మానివేసాను. అన్నిబాధలూ తగ్గినవి. కాని ప్రతి ఉదయం లేవగానే ఒకటిన్నర గం. వరకు దగు, ఆయాసంగా ఉంటున్నది. తర్వాత రోజంతా ఏ బాధలూలేవు. యివి తగ్గటానికి తిరిగి ఆ మందులే వాడవలసి వుంటుందా ? లేక మరేవైనా వాడాలా ?

క్షయ రోగానికి మామూలుగా ఒక సం. పాటు క్రమంగా, నిర్ణీత విధిలో మందులు వాడటం అత్యావసరం అని, కొందరికి రోగలక్షణాలు మొ. వి. అంతగా తగ్గకపోతే అవి తగ్గేవరకు అంటే, రెండవ సం.ల వరకు ఈ మందులు వాడవలసి ఉంటుందని శాస్త్రీయంగా అమలులో ఉన్న విధానం. కాని 3 సం.లు చికిత్స కొనసాగించటం మీలో అశ్రద్ధనిగాని, వైద్య విధానంలో ఏదో పొరపాటునిగాని సూచిస్తుంది. ప్రస్తుత దగ్గు ఆయాసం మీ ఊపిరితిత్తులలో, క్షయవల్ల ఏర్పడిన రోగ లక్షణాల చిహ్నాల ప్రభావమే !

దీనికి ప్రత్యేక వైద్యం అనవసరం. బాగా గాలి పీల్చి వదులుతూ ఛాతీ మీది కండరాలు కదిలేలా రోజూ 1 గం. సేపు చేస్తూ వస్తే ఏ మందులూ లేకుండానే 4 నెలలో మీకు ఉన్న లక్షణాలు పూర్తిగా రూపుమాసి పోతాయి.

కనువిప్పు

(11 వ పేజి తరువాయి)

నవ్వుతూ పలకరించాడు అప్పుడే వచ్చిన రఘు—బూట్లు విప్పుకుంటూ.

"నేను నీతో మాట్లాడను !" కుర్చీలో సర్దుకున్నార్చునీ తెచ్చిపెట్టుకున్న కోపాన్ని ప్రదర్శించింది విశాలాక్షమ్మ.

"బాగుందమ్మా నీజోక్. మాట్లాడనంటూనే మాట్లాడేస్తున్నావ్ ! అదిసరే! మా అమ్మగారు చాలా మంచివారట. వాళ్ల బ్బాయితో ఎందుకు మాట్లాడరో ... ఎందుకాగ్రహించారో... వెంటనే చెప్పేస్తారుట !"

"ఒరేయ్! నేనేం చిన్నపిల్లను కాదురా బెల్లిస్తే చేతిలోఉన్న తాయిలం కాస్తా పెట్టేయ్యటానికి. నా మాట వింటానంటానో ... రోజూ యిలా అడ్డమైన స్నేహితులతో ఊకదంపుడు కబుర్లతో కాలక్షేపంచేసి... ఆలస్యంగా ఇంటికొస్తానంటావో తేల్చి చెప్పు" ముఖంలో గాంభీర్యాన్నింకా సడలించ లేదు — విశాలాక్షమ్మ. నీ మనసు కష్టపెట్టే పనులు నేనేమి చెయ్యనమ్మా! నువ్వు చెప్పబోయేది నాకు తెలుసు. పిల్లను చూడ్డానికి వెళ్ళడమేగా! అంత గట్టిగా నువ్వు పట్టుబడితే నేను కాదనుకో దలచుకోలేదీసారి."

"అబ్బ! ఎన్నాళ్లక్కలిగిందిరా ఈ ముసలి తల్లి కోర్కె మన్నించాలనే బుద్ధి! ఇంకా నేను ఏ కాశీయో, రామేశ్వరమో వెళ్లిపోతానని బెదిరించాలనుకుంటున్నాను. ఈ రోజెంత సుదినం. ఏ దేవతలు కరుణించారోగానీ..." తృప్తిగా గాలిపీల్చింది విశాలక్షమ్మ. ఆమె గుండెలమీదనుంచి ఎంతో బరువు దిగిపోయినట్లుంది. ఏ వయసు ముచ్చట ఆ వయసులో జరగాలి ఆడదానికైనా మగవాడికైనాగానీ.

అప్పుడే వచ్చిన రాజమ్మ అందుకుంది. "అబ్బాయిగోరూ మీకు ఏడినీళ్లు తోడి ఆమాట చెప్పటానికి వస్తూ అంతా విన్నాను. శానా సంతోషం! ఇకనుంచీ అమ్మగోరికీ నాకు బోలెడంత కాలక్షేపం! మీరుగూడా రోజూ ఈయేలకి రావటానికి ఈలుండదండోయ్?! ఆయమ్మ మిమ్మల్ని ముక్కుపిండి... ఇంటో కూసోబెట్టాది! తెలసా?" రాజమ్మ పరమానందంతో పొంగిపోయింది

"త్వరగా స్నానం కానీ రఘూ! భోంచేద్దాం! ఈ శుభసందర్భంలో మిగతావాటితో పాటు నీకు బాగా యిష్టమయిన కాకరకాయ ఉల్లి వేపుడుతో భోజనం తయారు చేసింది రాజమ్మ. ఆఁ రాజమ్మా! త్వరగా భోజనాల ఏర్పాట్లుకానీ... అన్నట్లు ఎల్లుండి మంచి రోజు! రేపు పొద్దున్నే ఆదెయ్య రాగానే పెళ్లిళ్ల శాస్త్రుర్లుగారిని వెంటనే పిలుచుకు రమ్మన్నానని చెప్పు! ఎల్లుండి పిల్లను చూసుకుంటానికి వస్తున్నామని టెలిగ్రాం యిప్పించాలి హైదరాబాద్‌వారికి. మరి ఎల్లుండే ప్రయాణం! నువ్వూ ఆదెయ్యా కలసి ప్రయాణపు ఏర్పాట్లన్నీ చెయ్యండి జాగ్రత్తగా! ఆఁ!...ఇంకా!"

"చూశారా అబ్బాయిగోరూ! మీ యమ్మగారెంత సంబరపడిపోతున్నారో కోడలుగా రొత్తన్నారంటే ... ఎంతయినా తల్లి హృదయం బాబూ! తల్లి హృదయం!" మెచ్చుకోలుగా విశాలక్షమ్మవైపు చూస్తూ... భోజనాలు డైనింగ్ టేబులుమీద ఏర్పాటు చేయటానికి లోపలకు వెళ్ళింది రాజమ్మ.

భోజనాల సమయంలో సంతోషమంతా విశాలాక్షమ్మదే! కొడుకుచేత కొసరి కొసరి తినిపించింది రాజమ్మ. చేసిన పదార్థాలను తనుకూడా రెండుముద్దలు ఎక్కువే పట్టించానునుకుంది.

మర్నాడు దయం శాస్త్రుర్లుగారిచేత టెలిగ్రాం ఇప్పించటం ఆ తరువాత రోజు రఘుచేత కాలేజీకి రెండురోజులు శెలవు పెట్టించటం పంతులుగారితో సహా హైదరాబాదు తరలిరావటం వరుస క్రమంగా జరిగి


మీ పొలాలకు
సాటిలేని పోషణ
ఇవ్వండి.
గ్రోమోర్
28-28-0
వాడండి.
అది మీకు సాటిలేని
దిగుబడులు
ఇవ్వడం చూడండి.
GROMOR
UREA AMMONIUM PHOSPHATE
28-28-0
గ్రోమోర్ 28-28-0
coromandel
gromor
కోరమాండల్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్
చేనుకు చేవ, రైతుకు రొక్కం- గ్రోమోర్
FDSH-CFL-762D

పోయాయి (రాజమ్మ...ఆదెయ్యలకు ఇల్లు జాగ్రత్తగా చూడమని చెప్పటం జరిగింది).

పిల్ల తరుపు వారిని గురించి కొంత చెప్పాలి ఇక్కడ. పెళ్ళికూతురి తండ్రి పద్మనాభయ్యగారు హైదరాబాదులో ఎ. జి. ఆఫీసులో సూపరింటెండెంట్‌గా చేస్తూ ఈ మధ్యనే రిటైరయ్యారు. జి. పి. ఎఫ్ ... గ్రాట్యుటీ వగైరాలు కలిపి ఓ పాతిక వేల దాకా వచ్చాయి అవి నిల్వచేసి పెన్షన్ డబ్బులు ... మనసొక్క కొడుకు పన్నులు ఇల్లు సాగుచేసే రెండెకరాల స్వంత పొలం తాలూకు ఫలసాయంతో కాలాన్ని వెళ్ళబుచ్చుతున్నారు ప్రస్తుతం. సుగుణ వారి ప్రథమ సంతానం. బి ఏ పాసయింది. పాలరాతి విగ్రహానికి ప్రాణం పోసినంతందంగా ఉంటుంది. మాట తీరు చాలా బాగుంటుంది పద్మనాభయ్య దంపతులకు సుగుణ కాక ఓ మగపిల్లవాడు గూడా ఉన్నాడు. అతను ప్రస్తుతం సెవన్త్ క్లాసు చదువుతున్నాడు జూనియర్ కాలేజీలో. అయితే ఈ మధ్యతరగతి ఆడపిల్ల సంబంధం ... విశాలాక్షమ్మ లాంటి సంపన్నులకెందుకు చెప్పాడు పెళ్ళిళ్ల పేరయ్య? అనే సందేహం కలగటం చాలా సహజం! కాని — దానికి కారణం లేకపోలేదు సుగుణ పేరుకుతగ్గ సుగుణాల రాశి కాకుండా.. అపురూప సౌందర్యవతి. సాధారణంగా పెళ్ళి సంబంధాల నిర్ణయం పెళ్ళికొడుకు తరపు పెద్దలమీద ఆధారపడి ఉంటుంది కాని సుగుణ తల్లి దండ్రుల విషయంలో అలాకాదు. పెళ్ళికొడుకు తమకు నచ్చి అమ్మాయికి సరితూగుతాడనుకుంటేనే

కను విప్పు


మా అమ్మాయినిచ్చి పెళ్ళి చేస్తాను. లేకపోతే చెయ్యను అంటూ భీష్మించుక్కూర్చున్నారు పద్మనాభయ్యగారు. ఇప్పటికి కొన్ని సంబంధాలు పద్మనాభయ్యగారి తిరగ్గొట్టేరు పెళ్ళికొడుకు ఆశించిన స్థాయికి లేనికారణంగా. ఈ విషయమంతా పూసగుచ్చినట్లు చెప్పాడు విశాలక్షమ్మతో పెళ్ళిళ్ళ శాస్త్రుల్లుగారు.అంతే! విశాలాక్షమ్మకు పట్టుదల ఎక్కువయింది, చదువరి అందగాడు ఆకర్షణీయంగా ఉండే తన రఘు ఆ పిల్లకి నచ్చక పోవటమా! అసంభవం! "ఏమైనాసరే! ఈ సంబంధాన్నే ముందు చూడాలి!" అంది దృఢనిశ్చయంతో. దాని ఫలితంగానే ఇలా హైదరాబాదు రావటం!

పెలిగ్రాం ముందుగానే అందుకున్న పద్మనాభయ్య దంపతులు... పరమానందంతో ఎదురేగి స్వాగతమిచ్చారు... టాక్సీలో దిగి తమ యింటికి విచ్చేస్తున్న పెళ్ళికొడుకు బృందానికి. పద్మనాభయ్యగారు మాత్రం రఘును చూస్తూనే... నిర్ఘాంతపోయాడు. చిత్తుచిత్తుగా ఓడిపోయాడు గూడాను. తను ఆశించినదానికన్నా ఎన్నో రెట్లు అందగాడు రఘు! అతన్ని గురించి వివరాలు ముందే పెళ్ళిళ్ల శాస్త్రుల్లుగారిద్వారా తెలుసు. అయితే ఇప్పుడాయనకు మరో జిజ్ఞాస పట్టుకుంది. విశాలాక్షమ్మ లాంటి సంపన్నురాలు కొడుకు...తనివ్వబోయే పదిహేనువేలకట్నంతో తనింటికి అల్లుడుగా వస్తాడా! అని. కాఫీ, ఫలహారాలు పూర్తయిన తర్వాత...విశాలక్షమ్మ రఘులు పిల్లను చూడగానే... పద్మనాభయ్యగారి రొట్టె విరిగి నేతిలో పడ్డది. ఇధావరులు ఒకరికొకరు నచ్చారు కట్నం విషయం ప్రస్తావన కొచ్చినపుడు... "దాన్ని గురించి మా కంతగా పట్టింపులేదన్నయ్యగారూ! మా పిల్లవాడు మీ పిల్లకు మీకు నచ్చాడు. అంతే చాలు" అన్నది విశాలక్షమ్మ వియ్యంకుడితో హాస్యోక్తిగా.

"అమ్మమ్మ! ఎంతమాట వదినా! మీ అబ్బాయికి మీకు మా అమ్మాయి నచ్చటం గూడా మా అదృష్టం సుమీ!" వియ్యపురాల్నిప్పుడే మంచి చేసుకోసాగింది పద్మనాభయ్యగారిభార్య. ఇరుపక్షాలనుండీ తనకు లభించబోయే ఘనమైన బహుమతుల గురించి ఆనందంగా ఊహించుకుంటూ "శుభస్య శీఘ్రం!" అంటూ ముహూర్తంగూడా పెట్టేశారు పంతులుగారు.

నెలరోజుల్లోగా సుగుణ వివాహం దాని వెంటనే శోభనం జరిగిపోయి... విశాలక్షమ్మ ఇంటి కోడలుగా గుంటూరులో అడుగుపెట్టింది సుగుణ. పద్మనాభయ్యగారు గూడా ఉన్నంతలో దేనికీ లోపం రానీయకుండా వైభవంగానే జరిపించారు వివాహాది క్రతువులన్నీ.

సుగుణ రాకతో తమ యింటికే ఏదో కొత్తకళ వచ్చినట్లు భావించింది విశాలాక్షమ్మ. ఇతరుల దృష్టి తగిలేటంత అసమాన సౌందర్యంతో...ఉల్లాసంగా ఉత్సాహంగా కోడలు యింట్లో నడయాడుతుంటే ఏదో నవచైతన్యం ఇంట్లో గంతులు వేస్తున్నట్లుంది. మళ్ళీ మళ్ళీ వినాలనిపించేటంత తియ్యటి మాటల గలగలతో అందరికీ నచ్చేలా సుగుణ ప్రవర్తించటం విశేషించి విశాలక్షమ్మనాకర్షించింది. "అత్తయ్యా! అత్తయ్యా! మీరలా హాయిగా సోఫాలో కూర్చోండి! మీకేం కావాలన్నా స్వయంగా నేను సమకూరుస్తాను. కోడలు వచ్చినతర్వాత అత్తగారు సుఖపడాలిగానీ కష్టపడకూడదు! తెలిసిందా?" అన్న మాటలు వీనుల విందులా వినిపించాయి విశాలాక్షమ్మకు. "దొరగారిదివరకు ఏడింటికిగానీ లేంచేసేవారుకారట! ఇక అలాంటివన్నీ బంద్ చేయాలని...ఒక్క కాలేజీ టైము మినహా... మిగతా టైమంతా మీ జీవిత భాగస్వామినితోనే గడపాలని అభ్యర్థన! ఏమంటారు అయ్యగారు?" వచ్చిన మొదటి రోజునే గదిలో ... తనకొడుకును వలపు బాసలతో



కల్పేసుకుంటున్న కోడలు సమర్థతకు మనసులో నె ప్రశంస లర్పించుకుంది విశాలాక్షమ్మ

"ఏమంటాను ఈ అమ్మాయి గారి మాటను జవదాటనంటాను సాయంత్రం రాగానే సినిమాకు వెడదాం రెడీగా ఉండు!" తన సుపుత్రుడు చెపుతున్న జవాబు తన కెంతో నచ్చింది ఇక రాజమ్మ ఆదెయ్యలు సరేసరి! ఈ ఇంటికి కోడలు రావటం వాళ్లను తనలాగా ప్రేమగా చూడటం వాళ్లకు పండగలాగే ఉంది ఇలాంటి కోడళ్ళు తనలాంటి అత్తలు ఉంటే అసలు విభేదాలు ... విద్వేషాలు ఎందుకు తలఎత్తు తాయనుకుంది విశాలాక్షమ్మ తన కొడుకు కోడలు సుఖసంతోషాల కోసం తనేమైనా

ఏదైనా చెయ్యాలని నిర్ణయించుకుంది. తమ సంసారమిలాగే కలకాలం ఆనంద నిలయంలా ఉండాలని ఆకాంక్షించింది. ఇదివరకటిలా ఇప్పుడు ఎదురింటి స్కూటరు దంపతులను సాయంత్రాలు ప్రత్యేకంగా గమనించటంలేదు

కనువిప్పు

ఇప్పుడా అవసరమెంతమాత్రమూ లేదామెకు. అయితే ఒక్క విషయం ఛటుక్కున గుర్తొచ్చిందామెకు.

ఆసాయంత్రం కొడుకూ కోడలు షికారు వెళ్లటానికి తన అనుమతి తీసుకోబోయే సమయంలో భ్రుకుటి ముడివేసి గంభీరంగా అంది.

"మీ ఇద్దరి వరసా నాకేం బాగులేదు!"

"ఏమిటమ్మా!" కళవళ పడిపోయాడు రఘు. ఆమె మనస్సు నొచ్చుకోవటం అతనికి భరించరాని విషయం. రోజూ సాయంత్రాలు తామిలా తిరుగుతూ సొమ్ము వృథా పుచ్చటం తల్లికి నచ్చలేదేమో? ఇది అతని మనసులోని శంక.

"అత్తయ్యా! మీరనేది ఏవిషయంలో?" కంగారుపడింది సుగుణ. తనొచ్చి ఈ తిరుగుళ్ళు నేర్పి రఘును పాడుచేస్తున్నానని అత్తయ్య భావించటంలేదు గదా?!

"మన మేమన్నా గతిమాలిన వాళ్లమా ఏమిటి? ఎదురింటి దంపతులు హాయిగా స్కూటర్ మీద వెడుతుంటె మీరు నడిచి వెడుతూ ఎందుకు బాధపడాలి?" విశాలాక్షమ్మ నవ్వుతూ అంది.

"అమ్మయ్య!" ఆ దంపతులిద్దరూ తేలిగ్గా గాలి పీల్చుకున్నారు. "ఒరే రఘూ! నువ్వేమన్నా చేసుకో! ఎంత డబ్బు కావాలన్నా నన్నడిగి తీసుకో రేపీపాటికి మాలీసు చేసిన గుర్రంలా స్కూటరు మన వాకిట్లో మెరుస్తుండాలి! దానిమీద మీ ఇద్దరు ఎక్కి ఎదురింటి జంటకు పోటీగా సినిమాలకు షికార్లకు ... బజారుకు వెళ్ళాలి!" ఆజ్ఞాపించినట్లుగా అన్నది విశాలాక్షమ్మ.

మామూలుగా అయితే రాయంచలా ఉండే 'వెస్పా' స్కూటరు వెంటనే దొరకదు. కొన్ని సంవత్సరాలు దానికోసం పడిగాపులు పడాలి డిపాజిట్ కట్టి. కాని వెదకబోయిన తీగే ఎదురయ్యింది రఘుకు. సడన్‌గా తల ఎత్తిన కొన్ని ఆర్థిక ఇబ్బందుల దృష్ట్యా సరికొత్త స్కూటర్‌ను కొంచెం ఎక్కువ లాభానికి అమ్మేస్తున్న స్నేహితుడొకడు తారసపడ్డాడు రఘుకి. ఆ అవకాశాన్ని సంపూర్ణంగా వినియోగించుకొని అమ్మ మాట నిలబెట్టగలిగాడు రఘు. విశాలాక్షమ్మ సంతోషానికవధుల్లేవు.

ఉదయం సాయంత్రం రఘుకు సుగుణ తోటిదే లోకమయితే ఈ మధ్య కాలంలో విశాలాక్షమ్మ కోడలును వదిలిపెట్టటంలేదు ఇరుగుపొరుగు వారందరకూ కోడలు షు


రుచికరమైన, పుష్టికరమైన
బ్రిటానియా గ్లాక్సో బిస్కట్లు
BRITANNIA
BRITANNIA
Glaxo
BISCUITS
పెరిగే పాపాయిలకు
రుచివంతమైన తోడు
బ్రిటానియా గ్లాక్సో బిస్కట్లు మరీ అంత ప్రత్యేకమైన రుచి గలిగి ఉండటానికి ఏమిటి కారణం? వాటిలో గల సమృద్ధినిచ్చే, సంపూర్ణమైన పుష్టినిచ్చే లక్షణాలే పిల్లలకు యివి యిష్టం, పెరుగుతారు ఎంతో బాగా వాటితో బ్రిటానియా గ్లాక్సో బిస్కట్లు ఎదిగే మీ పిల్లలకు ఎంతో మంచివి.
బ్రిటానియా
బిస్కట్లు అత్యుత్తమమైనవి
లింటాస్


ఘనంగా పరిచయం చేసింది. వారందరూ సుగుణ అందాన్ని అలాంటి కోడలును పొందిన విశాలాక్షమ్మ అదృష్టాన్ని వేనోళ్ల కొనియాడారు. తను స్వయంగా షాపింగుకు తీసుకెళ్లి ఎన్నో ఖరీదయిన చీరెలు కొనిపెట్టింది. ఇంటికొచ్చిన కోడలు వాటిని కట్టుకొని కొత్త అందాలతో మెరిసిపోతుంటే తనెంతో సంతోషంతో మురిసిపోయింది. రాజమ్మ చేత రకరకాల పిండివంటలు చేయించి కొసరి కొసరి తినిపించింది. పేరంటాలకు ఫంక్షన్లకు స్వయంగా తీసుకెళ్లి సంఘంలో సాటి ఆడవాళ్లలో ప్రత్యేకస్థానం ప్రసాదించింది కోడలుకు. అంతెందుకు ఒక్క మాటలో చెప్పాలంటే కోడలును స్నేహితురాలిగా చూసుకుంటూ అత్తాకోడళ్ల సామరస్యంవిషయంలో కొత్త ఆదర్శాన్ని నెలకొల్పింది విశాలాక్షమ్మ.

కొడుకు కోడలు పడకగది పక్కనే తన గది అవటంవల్ల రాత్రిపూట తనకింకా నిద్ర పట్టని సమయాల్లో ... వారి కిలకిలలతో బాటు కొన్ని మధుర బాసలు కూడా విశాలాక్షమ్మ చెవుల్లో పడుతూనే ఉంటాయి.

"అబ్బ! ఉండమంటే ఏవిటా ఆగడం? అవతల అత్తయ్యావింటే ఏమనుకుంటారు?" గిలిగింతలకు నవ్వే కోడలు గొంతది.

"ఏమనుకుంటుంది! నూతన దంపతుల ప్రణయ చేష్టలనుకుంటుంది వివాహమయిన తర్వాత ఇలా సుఖపడటం అసహజం ఏం కాదుగదా!" గుస గుస లాడుతోంది అబ్బాయి గొంతు. ఒక్కసారి హఠాత్తుగా గతాన్ని జ్ఞప్తికి తెచ్చుకుని పీడకల మళ్ళీ వచ్చినట్టుగా బాధపడింది. అందం ఉంది. బోలెడంత ఆస్తి పట్టుకొచ్చి.. అందగాడైన భర్త లభించి... ఏం సుఖపడింది తను జీవితంలో? భర్త బ్రతికుండగా అకారణంగా...నిర్దాక్షిణ్యంగా అత్త అవమానించితే...అమానుషంగా హింసించాడు భర్త!

మరి తన కోడలు విషయం అలా కాదే... పువ్వుల్లో పెట్టి గుండెల్లో దాచుకునే భర్త! స్నేహితురాలుగాచూసే అత్త! నోటమ్మట మాట వస్తే చాలు... ఆజ్ఞగా భావించి విధులు నిర్వర్తించే నౌకర్లు! రోజూ భర్తతో సరదాలు...సినిమాలు... షికార్లు... తనతో బజార్లు షాపింగులు...సకల భోగ భాగ్యాలు! అన్ని ఉండి తననుభవించని సుఖం...ఒక



బొంబే డయింగ్
దుస్తుల్లోని అందగాడు
కళ్ళముందర కొస్తాడు
తియ్యటి తలపుల్ని
రేపుతూ
బొంబే డయింగ్

మాదిరి సంసారంలోనుంచి వచ్చి... కోడలు అనుభవించటమా...? పుష్కలంగా పరిపూర్ణంగా...! ఆమె ఎందుకలా అనుభవించాలి? ఆ అవకాశం తనెందుకు చేతులారా ఇవ్వాలి?

తన ఆలోచనలకు...సంస్కార విహీనమైన ఆలోచనలకు...అకారణంగా కోడలు

కనువిప్పు

మీద తెచ్చుకుంటున్న ఈర్ష్యకు తనే సిగ్గుపడింది విశాలక్షమ్మ! ఆలోచనల బరువుతో మనసు విశ్రాంతిని కోరగా... నిద్రాదేవత పరిష్వంగంలో సోలిపోయింది.

(ఇంకా వుంది)

అవీ - ఇవీ - అన్నీ


సరసం

ప్రథమ వార్షికోత్సవ సావనీర్ 1976

విజయవాడ సమైక్య రచయితల సంఘం వార్షిక సంస్థ ప్రథమవార్షికోత్సవసందర్భంగా వెలువరించిన ప్రత్యేక సంచిక ఇందులో వైవిధ్యంగల రచనలు, శీర్షికలుఅనేకం ఉన్నాయి. వివరాలకు: సమైక్య రచయితల సంఘం (రిజిష్టర్డ్), ఆంధ్రప్రదేశ్, సత్యనారాయణపురం, విజయవాడ 520011

Printed and Published by S. NageswaraRao at the Andhra Patrika press, MallikarjunaRao Street, Gandhinagar, Vijayawada-3 Editor. S. Radhakrishna


అభిమానులెందరో మీ ముఖానికి,
శత్రువులెందరో మీ చర్మానికి.
పాండ్స్ వానిషింగ్ క్రీమును
దగ్గఱుంచుకోండి.
పాండ్స్ వానిషింగ్ క్రీమ గాలి, ధూళి, శీతోష్ణాల నుండి మీ చర్మాన్ని కాపాడుతుంది. చర్మంలోని తడి ఆరిపోకుండాచేసే హ్యూమెక్టెంట్ అనే విశేషపదార్థం అందులో వుండడంచేత చర్మానికి తళతళలాడే సౌందర్యం కలుగుతుంది.
అది జిగటు లేక నున్నగా మిలమిలలాడే అందాన్ని అందిస్తుంది. దానిని నిండైన పౌడర్ బేస్‌గా ఉపయోగించండి. అది మీ అలంకరణను గంటలతరబడి తాజాగా, అందంగా ఉండేట్టు చేస్తుంది. లేకపోతే పరిపూర్ణ అలంకరణ సాధనంగానూ ఉపయోగించండి.
గుర్తుంచుకోండి—మీ లాగే మీ చర్మానికి అనురాగం అవసరం.
POND'S
VANISHING CREAM
GREASELESS FOUNDATION
MADE IN INDIA
చీస్‌బ్రో-పాండ్స్ ఇన్‌కార్పొరేటెడ్ (పరిమిత బాధ్యతలతో యు.ఎస్.ఎ.లో సంస్థాపితమైనది.)
CP-1178
Pond's


యువతి లాగే ఉండాలని
అభిలాషపడే యువతికి
యువతి లాగేఉండాలనిఅభిలాష
పడేయువతికి.
చీరలు
DCM
TEXTILES
రుబియా మరియు ఫుల్ వాయిల్ చీరలు